Vol. II

Book No. (6)

24th March, 1982

(Wednesday)

3 Chaitra, 1904 S. E.

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral answers to questions. ...	1
2	Short notice questions. and answers. ...	26
3.	Matters under rule 329. ...	55
	(1) Improper despatch of hall tickets to the students appearing for 10th class Examination.	
	(2) Lock out of Chirala Cooperative spinning Mills throwing 800 workers out of employment.	
	(3) Strike by the students of I.T.Is.	
4.	Announcement re: resignation of Sri Bhasker Rao M.L A. from Congress (I) party. ...	60
5.	Calling attention matters. ...	61
	(1) Landing of 12 fishermen from Burma at the sea coast of Repalli Guntur.	
	(2) Non-payment of rebate to Weavers' Cooperatives.	
	(3) Attack of Mosquito bite (Domakatu) for paddy crop in Bhongir, Nalgonda.	
6.	Papers laid on the Table. ...	74
7.	Presentation of Reports of Committee on Public Accounts. ...	76
8.	Presentation of the Supplementary Estimates of Expenditure for 1981-82. ...	"
9.	Government Resolutions re: Election of represens tatives of the State Legislature to serve on Railway Users Consultative Committees. ...	"
10.	Business of the House. ...	77
11.	Budgest for 1982-83 (Vote on account) (Discussion) ...	78

inted and Published by the Director of Printing Government of Andhra Pradesh at Mamatha Printers, Hyderabad.

1987

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Sixth Day of the ELEVENTH Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 24th March, 1982

The House met at Half-past Eight of the Clock

(Mr. Deputy Speaker in The Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Mr. Deputy Speaker :—L. A. Q. No. 51 (*7921) is postponed at the request of the Member.

Govt. Aid to Women Colleges in the State

52—

*9056 Q. — Sri K. Govinda Rao (Anakapalli) :—Will the Minister for Education be pleased to state :

(a) the No. of Colleges for Women that are receiving aid by the State Government either in part or in full ;

(b) whether any cases have been noticed in which Senior Lecturers are drawing a salary lesser than Junior Lecturers ; and

(c) if so, the steps proposed to be taken by the Government to rectify such anomaly ?

Minister for Education (Sri K. Kishan Rao) :—(a) 45 (Forty Five) Colleges.

(b) No, Sir.

(c) Does not arise.

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—రాష్ట్రములో ఉన్న మహిళా కళాశాలల సంఖ్య ఎంత ? వాటిలో 5 సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న మహిళా కళాశాలలు ఎన్ని ? 5 సంవత్సరాలు పైబడినవాటికి మహిళా కళాశాలన్నింటికీ గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇచ్చారా ?

Sri K. Kesava Rao :—Sir, as far as the Grant-in-Aid is concerned, we are giving to all Women Colleges, 100%. There are 20 Junior Colleges and 25 Degree Colleges for women, in the State.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—ఈ మహిళా కళాశాలలో మహిళా లెక్చరర్సు కాకుండా మొగవారు కూడా పనిచేస్తున్న సంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? ఇదివరకటి ఎడ్యుకేషను మంత్రిగారు మహిళలను పోస్టు చేస్తామని కూడా వాగ్దానం చేసారు. గుంటూరు మహిళా కళాశాలలో 17, 18 మంది మొగ లెక్చరర్సు పనిచేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ? ఆ మొగ లెక్చరర్సు స్థానంలో ఆడ వారిని వేస్తారా ?

శ్రీ కె. కేశవరావు : ప్రయత్నిస్తున్నాము.

53—

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—గత సంవత్సరంలోలాగే ఈ సంవత్సరం కూడా ఎక్కడైతే చెనుకబడిన ప్రాంతాలలో డిగ్రీ కళాశాలలు లేవో అక్కడ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు పెట్టడానికి ముందుకు వస్తుందా ? జూనియర్ కాలేజీని అప్‌గ్రేడు చేయాలన్నా, ప్రయివేటు కళాశాలను ప్రారంభించాలన్నా ప్రభుత్వం విధించిన నిబంధనలు ఏమిటి ?

శ్రీ కె. కేశవరావు :—శాంతప్ప కమిటీవారు కొన్ని గైడ్‌లైన్సు ఇచ్చారు. ఆ గైడ్‌లైన్సును ఎడ్యుకేషనుకు ఉన్నటువంటి డిమాండువల్ల పాటించకపోయినా అవసరాలనుబట్టి ఇచ్చారు. గవర్నమెంటు కాలేజీ ఉంటే It is all within the limitations of the financial resources and availability. ప్రయివేటు కాలేజీలు పెట్టినప్పటికీ 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు తరువాత గవర్నమెంటు వాటికి పైనాన్సియల్‌గా బాధ్యత వహించవలసి వస్తుంది. జూనియర్ కాలేజీ అప్‌గ్రేడేషను అయినా, కొత్తగా కాలేజీ పెట్టాలని అన్నా I am totally reviewing in the context of the needs and also feeding things. ఉదాహరణకు నెల్లూరులో 5 జూనియర్ కాలేజీలు ఉండి డిగ్రీ కాలేజీ లేకపోతే I am working out a new or new guide line, to decide whether we should go for upgradation colleges, within the limitations of the financial resources. We are examining all these things.

Sri M. Venkaiah Naidu :—Sir, I quite agree with the Minister that it should be within the limit. tions of the financial resources but the only thing I want to bring to his notice is :- వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కడైతే డబ్బు పెట్టి ప్రయివేటు కళాశాలలు పెట్టే అవకాశం లేదో అక్కడ గవర్నమెంటు కళాశాలలు పెట్టాలని మనస్సులో పెట్టుకుంటారా ?

Sri K. Kesava Rao :—I totally agree with it, and that is the first priority, i.e., backward or tribal area and there is no need for the money also and the Government wai ts to start a college there and there is no need for corpus money. We have been giving and continue it.

శ్రీ కె. వెంకటరామయ్య :—రాయలసీమ వెనుకబడిన ప్రాంతం. అక్కడ ప్రయివేటు కాలేజీలకు 5 సంవత్సరాల టరం అయినా గ్రాంటు ఇవ్వడం లేదు. అనంతపురం జిల్లాలోని గు ్తి, గుంతకల్‌లలో మహిళా కళాశాలలు లేవు. అచ్చట అవి పెట్టుటకు పర్మిషను ఇస్తారా ? ఇస్తే ఏమి కండిషన్సు పెడతారు ?

Permission to Start Private Junior & Degree Colleges

53—

*8904 Q :—Sri D. L. Raveendra Reddy (Mydukar), Smt. K. Prabhavatamma (Rajampet), Sarvasri D. Surender Rao (Jagtial), K. A. N. Bhukta and K. Venkataramaiah :—Will the Minister for Education be pleased to state :

(a) Whether it is a fact that the Government have given permission to start many private junior and degree colleges in the State during the academic year 1981-82 ;

(b) Whether granting permission to start a private junior College or Degree College is a political decision of the Government ; and

(c) The number of Private Colleges that were given permission during the academic year 1981-82 (District wise) ?

Sri. K. Kesava Rao :—(a) Yes, Sir. A number of Private Junior Colleges and Degree Colleges were permitted by Government during the academic year 1981-82. The details are given below ;—

Private Junior Colleges : 41

Private Degree Colleges ; 19

(b) No, Sir.

(c) District	No. of Private Junior Colleges	No. of Private Degree Colleges
Srikakulam	1	1
West Godavari	—	1
East Godavari	1	—
Krishna	1	3
Guntur	7	2
Prakasam	5	2
Nellore	2	1
Cuddapah	8	3
Kurnool	3	3
Anantapur	—	1
Chittoor	1	—
Khammam	2	—
Nalgonda	1	1
Medak	2	—
Hyderabad City	7	1
	41	19

8-40 a. m. శ్రీ కె. కేశవరావు :—(a) ఇప్పుడు వెంకయ్యనాయుడుగారు చెప్పినవాని దీనికి కూడా సంబంధం ఉంది. ఇప్పుడు మేము రెవ్యూ చేస్తున్నాము. ఒకవేళ కొత్త కాలేజీ ఇవ్వకపోయినప్పటికి గ్రాంటు ఇన్ ఎయిడ్‌లో కాకపోతే అవి ప్రయివేటు కాలేజీలు అయితే should I give priority for the Grant-in-aid colleges or for these Backward areas and the areas where it is need ? కాబట్టి అది అంతా ఒక ఇంటిగ్రేటెడ్ ఎప్రోచ్‌గా చూడడం జరుగుతూ ఉంది. ఇప్పుడు అది సాల్వ్ అవుతుంది.

There are several demands. I am receiving the applications. They are being received from December. But as far as the Mahila Kalashalas are concerned, first priority is for the Women Colleges. They were going to Backward and Tribal areas where there is need.

డిసెంబరులో వచ్చిన అప్లికేషన్లు అన్నీ రెవ్యూ చేస్తున్నాను. దానిలో మహిళా కళాశాల కావ్వండి జూనియర్ కాలేజీ కావ్వండి డిగ్రీ కాలేజీ కావ్వండి for all these we need finance. But about their eligibility again it depends upon my financial resources.

శ్రీ పి. అమ్మిరెడ్డి :—పెర్మనెంటు ఎకామడేషను ఎస్టాబ్లిష్‌మెంటు ప్రొవైడు చేసి నటువంటి ప్రయివేటు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు మూడు సంవత్సరాలలో గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. కేశవరావు :—చూస్తాను. If they are eligible.

శ్రీ కె. బాపిరాజు :—అసలు ఏ కాలేజి లేనటువంటి బ్యాక్‌వర్డు ఏరియాస్‌కి వారు టాప్‌ప్రయారిటీ అని చెప్పారు. నా కాన్‌స్టిట్యుయన్సీలోని మండపల్లిలాంటివి, కైకలూరు తాలూకాలో ఈనాటికి డిగ్రీ కాలేజి లేదు. దానిని గురించి సానుభూతితో ఆలోచిస్తారా?

శ్రీ కె. కేశవరావు :—బాపిరాజు ఉన్న ఏరియా కూడా బ్యాక్‌వర్డు ఎట్లా అవుతుంది ?

శ్రీ కె. బాపిరాజు :—మాకు డబ్బు ఉంది గాని ఏరియా బ్యాక్‌వర్డ్.

శ్రీ ఎన్. విజయరామరాజు :—కొత్తగా జూనియర్ కాలేజి ప్రభుత్వం అనుమతి ఇచ్చి అక్కడ మా ఏరియాలో ప్రజల దగ్గరనుంచి ఒక లక్ష వసూలు చేస్తున్నారు. అది వసూలు చేయకుండా ట్రయిబలు ఏరియాలోగాని, బ్యాక్‌వర్డు ఏరియాలోగాని మీరు కాలేజెస్ కొరకు ప్రయత్నించేటప్పుడు ఏమైనా రాయితీలు ఇస్తారా ? తరువాత విజయనగరం జిల్లా కురుపాం తాలూకాలో అసలు జూనియర్ కాలేజీ లేదు. అక్కడ ఈ సంవత్సరం జూనియర్ కాలేజి ఏర్పాటు చేయడానికి ఏమైనా ప్రతిపాదన ఉందా ?

శ్రీ కె. కేశవరావు :—ఇప్పుడు నేను ఇచ్చిన ఆన్సరు ట్రయిబలు ఏరియాస్ కానివ్వండి, బ్యాక్‌వర్డు ఏరియాస్ కానివ్వండి ప్లైసులు ఇవ్వలేనప్పుడు ఆటువంటిచోట గవర్నమెంటు వచ్చి ఆ రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు విజయనగరంలో అన్నారు. మాకు ఉన్న గైడులైన్సు ప్రకారంగా ఒక తాలూకాకు ఒక కాలేజి ఇవ్వాలని ఉంది. ఎప్పుడైతే మేము విజయనగరం గురించి ఆలోచిస్తామో అప్పుడు ఇది దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—మెదక్ జిల్లాలో జూనియర్ కాలేజి ప్రారంభించారు. కాని ఉపాధ్యాయులు లేకుండా నడుస్తున్నది. ఇప్పుడు ఎన్ని ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు ఉన్నాయి మంత్రిగారు తెలిపెదరా ?

శ్రీ కె. కేశవరావు :—ఇది చాలా పెద్ద సమస్య. వేరే ప్రశ్న ఇస్తే చాల డిటైల్డుగా చెబుతాను.

శ్రీ ఎం. ఓంకార్ :—బ్యాక్‌వర్డు ఏరియాస్‌కి ప్రయారిటీ ఇస్తామని అన్నారు. బ్యాక్‌వర్డు ఏరియాలో కూడా గవర్నమెంటు కాలేజీలు తెరవాలి అంటే అక్కడ కూడా 5 లక్షల రూపాయలు నగదున్నా సుమారు ఒక 30 ఎకరాలు భూమి, 10 ఎకరాలకు

తగ్గకుండా అయినా ఇస్తేనే మేము పెడతాము లేకపోతే లేదు అనే ఒక కండిషన్‌ను పెట్టి ఉన్నారు. ఆ కండిషన్‌ను రిలాక్సు చేస్తారా ?

శ్రీ కె. కేశవరావు : రు. 5 లక్షలు అని ఎక్కడా లేదు. రెండు లక్షలు అని ఉంది. కాని బ్యాక్‌వర్డ్ ఏరియాస్ అయినప్పుడు ఆ రెండు లక్షలు కూడా రాయితీ ఇచ్చే దానికి రూల్స్ రిలాక్సు చేసేదానికి చూస్తాను.

శ్రీ బి. ప్రసాదరావు :—ఖమ్మంజిల్లా వెనుకబడిన జిల్లా. దాంట్లో మహిళా తాలూకానుంచి రెండు మూడు తాలూకాలు విడిపోయినాయి. విడిపోయిన మహిళా తాలూకాకి డిగ్రీ కాలేజీ లేదు. ఈ సంవత్సరమైన డిగ్రీ కాలేజీ ఇచ్చేదానికి ఏమైనా అవకాశం ఉందా ?

శ్రీ కె. కేశవరావు :—ఆలోచిస్తాము.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :—ప్రతి తాలూకా కేంద్రంలోను ఒక డిగ్రీ కళాశాల ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. చాల సంతోషం. ఈ సంవత్సరం అరకులో జూనియర్ కాలేజి శాంక్షను చేశారు. దానికి రెండు లక్షల రూపాయలు కంట్రిబ్యూషను కట్టమన్నారు. అది ఏజన్సీ ఏరియా. వారు ట్రయబల్సు పీపులు. అటువంటివారికి కార్పస్ ఫండు ఎగ్జంప్టు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? అని చూస్తారా ?

శ్రీ కె. కేశవరావు :—ఆలోచిస్తాము. కాని ద్రోణంరాజు సత్యనారాయణ అక్కడ చైర్మన్ కూడా. చాల పెద్దవారు అక్కడకు పోతారు. వారు అక్కడ కలెక్టు చేసి ఇవేమో అని అస్తాలోచించాము. నేను చూస్తాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :—అది వెంటనే స్థాపించాలని చెప్పారు. అర్థరు ఇచ్చారు. అయితే డి.ఇ.ఓ. లక్ష రూపాయలు కంట్రిబ్యూషను కట్టాలనే కండిషను జి.ఓ.లో ఉంది కాబట్టి ఆ జూనియర్ కాలేజి ప్రారంభంచేయలేదు కాబట్టి అది ఎగ్జంప్టు చేసి ఆ కాలేజి ప్రారంభం చేయడానికి కావలసినటువంటి ఉత్తర్వులు జారీ చేస్తారా ?

Sri K. Kesava Rao :—I will look into it I know it is Agency area. If it is a concrete case, I will reconsider it.

శ్రీ ఎన్. సి. వెంకటేశ్వర చౌదరి :—అన్ ఎంప్లాయిడ్ పోస్టు గ్రాడ్యుయేట్లు ఒక ప్రయివేటు జూనియర్ కాలేజి స్టార్టు చేయాలి అంటే వాళ్ల దగ్గర కార్పస్ ఫండు తీసుకోడము నుంచి ఎగ్జంప్టు చేస్తారా ? ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సులోను ఒక మహిళా డిగ్రీ కళాశాల ఉంది. చిత్తూరులో మహిళా డిగ్రీ కళాశాల లేదు అని రిప్రజెంటేషను ఇచ్చాము. దానిని ఏమైనా ప్రభుత్వం స్టార్టుచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. కేశవరావు :—ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. చంద్రమౌళి :—విద్యాశాలలు వాణిజ్య శాలలుగా తయారు అవుతున్న ట్టుగా తెలుస్తూ ఉంది. కొత్తగా ఏర్పాటు అయిన జూనియర్ కాలేజీలలో రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించకుండా బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్ షెడ్యూల్డు కాస్టుకి షెడ్యూల్డ్ ట్రయిబుకి ఒప్పుకున్న కండిషన్సుకు ఘన్నంగా కొన్నిచోట్ల నడుస్తున్నాయి. దీనిని గురించి ఏమైనా ఎంక్వయిరీ చేస్తారా ?

శ్రీ కె. కేశవరావు :— అదే నా సమస్య. ఇప్పుడు నేను చేసేది అదే. అందు గురించి ఒక ఇన్స్‌పెక్టరేటు తయారుచేసి ఆ ఇన్స్‌పెక్టరేటు దానిని చూసిన తరువాతనే చానికి పెర్మనెంటు ఎఫిలియేషను ఇవ్వాలని మేము యూనివర్సిటికి చెప్పడం జరిగింది. ఆ ఇష్యూ సపరేటుగా మేము డీల్ చేస్తూ ఉన్నాము. రూల్ ఆఫ్ రిజర్వేషను కానివ్వండి ఎడ్మిషన్సులో కానివ్వండి వారు చూసిన తరువాత కూడా యూనివర్సిటికి వారికి ఒక ఇంటర్ ఏక్షన్ ఉండాలని వారికి సంబంధం ఉండాలని రెగ్యులర్ ఇన్స్‌పెక్టరేటు నెట్స్ ఇయర్ అప్లికేషన్సు లోపల స్ట్రిక్టుగా పోవాలని ఆలోచిస్తూ ఉన్నాము.

శ్రీమతి జి. ధనసూర్యావతి :—మంత్రిగారు జిల్లాకు ఒక కళాశాల పెడతాము అంటున్నారు బాగానే ఉంది. దేశంలో సగభాగము స్త్రీలు ఉన్నారు కనుక ప్రత్యేకంగా లేడీసుకి కూడా మూడవ వంతు అయినా జూనియర్ కాలేజస్ పెడతారా ? దీంట్లో కూడా స్త్రీలకు అన్యాయం చేయకుండా కాలేజీలు పెట్టడానికి ఏమైనా అవకాశం ఉందా ?

శ్రీ కె. కేశవరావు :— లేడీస్‌కి ఫస్టు ప్రయారిటి.

శ్రీ కె. వెంకటరామయ్య :—అనంతపురం జిల్లాలో, గోరంట్లతాలూకాలో, కదిరి తాలూకాలో కాలేజి కావాలని అప్లికేషను ఇవ్వడం జరిగింది. అక్కడ డబ్బు కూడా కట్టడం అయింది. అది ఇస్తారా ?

శ్రీ కె. కేశవరావు :—ఇండివిడ్యువల్ కేసెస్ నాకు తెలియదుగాని There are thousand applications. ఒక వారము లోపల రెవ్యూచేసి దానిని చూసి చెబుతాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు :—మా వెస్టు గోదావరి చింతలపూడి తాలూకాలో జూనియర్ కాలేజి ఉంది. డిగ్రీ కాలేజి కావాలని చాలాకాలం నుంచి అడుగుతున్నాము. డిగ్రీ కాలేజి చేయడంకోసం సావకాశం కలుగజేస్తారా ?

శ్రీ కె. కేశవరావు :—నేను చెప్పిన ఆన్సర్లు అందరికి అప్లయి అవుతాయి.

శ్రీ కె. రాజరత్నం :—ఇక్కడ మన ప్రభుత్వం ప్రయివేటు ఇన్స్‌టిట్యూషన్సుకి ఎక్కువ అవకాశాలు కల్పిస్తూ ఉంది. శ్రీకాకుళం జిల్లా బ్యాక్‌వర్డ్ జిల్లా. అందులో రాజాం తాలూకా పొలకొండ తాలూకాలు ప్రజలు కంట్రిబ్యూషన్ చేస్తామని ముందుకు వచ్చినా ప్రభుత్వం వెనకాడుతోంది. మేము డబ్బు కట్టడానికి సంసిద్ధముగా ఉన్నాము. ఆ రెండు తాలూకాలకు డిగ్రీ కాలేజీలు శాంక్షను చేస్తామని ప్రభుత్వము హామీ చేస్తారా?

Sri K. Kesava Rao :—Sir, let me make it clear that as far as the private colleges are concerned, we are going to discourage. All other cases would be considered and particular individual cases would be examined and also will be looked into.

శ్రీ కె. రాజరత్నం :—మేము డబ్బు కట్టడానికి సిద్ధముగా ఉన్నాము. ఎప్పుడు కట్టమంటే అప్పుడు కడతాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు వారిని కలవండి, కన్విన్స్ చేస్తారు.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి (విశాఖపట్టణము):—మూడు సంవత్సరాలు నడిపించిన మహిళా కళాశాలలకు గ్రాంటు ఇస్తామని ఈ ప్రభుత్వము ఒక జి.ఓ. ఇష్యూచేసింది. కాని ఆ జి. ఓ.ని గవర్నమెంటువారు ఇంప్లిమెంటు చేయలేదు. మూడు సంవత్సరాలు అయిన తరువాత కూడా ఇప్పటికి గ్రాంట్లు ఇవ్వలేదు. ఉదాహరణకు విశాఖపట్టణం పుమెన్సు కాలేజిలో ముగ్గురు లెక్చరర్సుకి నాలుగు సంవత్సరాలు అయినప్పటికి కూడా వారికి జీతాలు ఇవ్వలేదు. ఆ జీ. ఓ. ను ఇంప్లిమెంటు చేస్తారా ? రెండవది అప్పర్ సీలేరులో సమితివారు 25 వేలు కడతాము అన్నారు. విశాఖపట్టణం జిల్లా ట్రయిబల్ ఏరియాలో ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు బిల్డింగ్సు ఇస్తామని అన్నారు. మరి మూడు సంవత్సరాలు అయినా ఆ కాలేజి ఇవ్వడంలో గవర్నమెంటువారు ఏమీ నిర్ణయం తీసుకోలేదు. తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. కేశవరావు :—అది పరీక్ష చేస్తాము. మొత్తం ఇష్యూలోపల రెడ్డిగారు కన్ఫ్యూజు అవుతున్నారు. కాలేజి తీసుకోవడంవల్ల దానికి గ్రాంటులు ఇచ్చేస్తాము. కొన్ని కొన్ని పోస్టులు ఉంటాయిగాని అదనపు పోస్టులు పెట్టుకోడానికి పర్మిషన్ తీసుకోవలసి వస్తుంది. మూడు సంవత్సరాలలో కాలేజి గ్రాంట్సు ఇన్ ఎయిడ్‌లో ఎడ్మిట్ అయినప్పటికి కొన్ని పోస్టుల గురించి అదనంగా మేము కొన్ని గ్రాంట్లు ఇవ్వవలసి వస్తుంది. అదనంగా దాన్ని ఎడ్మిట్ చేసుకోవలసి వస్తుంది. అటువంటివి రెండు మూడు ఉంటే వాటిని కూడా పరిశీలిస్తాము. అది మూడు సంవత్సరముల లోపల కాలేజీ గ్రాంట్ యిన్ ఎయిడ్‌లో అడ్మిట్ అయినప్పటికి కొన్ని పోస్టులు గురించి అదనంగా గ్రాంట్స్ యివ్వవలసి వస్తుంది. అదనంగా దానిని అడ్మిట్ చేసుకోవలసి ఉంటుంది. అటువంటిది యేమైనా ఉంటే దానిని కూడా పరిశీలిస్తాము.

8-50 a. m. **Dearth of Seats in Welfare Hostels**

54—

*8684—Q.—Smt. G. Dhana Suryavathi (Nidumolu), Sarvasri M. Omkar (Narasampet) & M. Yerraiah Reddy (Bhadrachalam ST):—Will the Minister for Social Welfare be pleased to state :

(a) Whether the Government are aware of the fact that lakhs of students of schools and colleges belonging to S. C., S. T., B.C., and E.B.Cs eligible for admission are not getting seats in the welfare hostles in the State due to dearth of seats in them; and

(b) if so, what steps are taken to accommodate all of them ?

సాంఘిక సంక్షేమ, హరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కె. రంగారావు :

(ఎ) 1981-82లో హాస్టళ్ళలో సీట్ల కొరత కారణంగా పాఠశాలలకు చెందిన 7,784 మంది షెడ్యూలు కులాలవారు 1746 మంది షేడ్యూలు తెగలవారు 15984 మంది వెనుకబడిన తరగతుల వారిని చేర్చుకోడానికి వీలులేకపోయింది. కళాశాలలకు అనుబంధంగా ఉన్న హాస్టళ్ళలోను విద్యార్థుల యాజమాన్యంలోని హాస్టళ్ళలోను షెడ్యూలు కులాలు' షెడ్యూలు తెగలకు సంబంధించినంతవరకు సీట్ల కొరత లేదు. కాగా వెనుకబడిన తరగతులవారి విషయంలో 7,599 మందికి ప్రవేశం దొరకలేదు.

(బి) ప్రభుత్వం ప్రస్తుతం దశలవారీగా కొత్త హాస్టళ్ళను మంజూరు చేస్తున్నది. 1981-82లో ప్రభుత్వం క్రొత్తగా షేడ్యూలు కులాల కోసం 100, షెడ్యూలు తెగల కోసం 25 ఆశ్రమ పాఠశాలలు 15. వెనుకబడిన తరగతులవారి కోసం 50 హాస్టళ్ళను మంజూరు చేసింది. దీనికి తోడుగా ప్రభుత్వం షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల, వెనుకబడిన తరగతుల హాస్టళ్ళలో అదనంగా 10 శాతం మంది బోర్డర్లను చేర్చుకోవాలని ఆదేశాలు జారీచేసింది. కాగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఒక్కొక్క హాస్టళ్ళలోను 5 శాతం స్థానాలను రిజర్వుచేశారు.

శ్రీమతి ధన సూర్యావతి (నిడమోలు) : ముఖ్యంగా బి.సి. హాస్టల్స్‌లో 53 పర్సంటు మార్కులు వచ్చిన వారికి సీట్స్ లేవు. 34, 35 పర్సంట్ మార్కులు వచ్చిన వారికి రూ. 100 లు రూ. 200 లు యిస్తేనే కాని సీట్స్ యివ్వని పరిస్థితి ఉంది. దీనిని గురించి మంత్రిగారు వివరీకరిస్తారా ?

శ్రీ కె. రంగారావు : ఆ విషయం మా నోటీసుకు రాలేదు. గౌరవసభ్యులు ధన సూర్యావతిగారు ఆ విధంగా డబ్బులు తీసుకొని సీట్స్ యిచ్చే విషయం వారి నోటీసుకు వస్తే దానిని స్పెసిఫిక్‌గా తెలియచేస్తే చర్య తీసుకుంటాము. ఉచితంగా విద్యార్థులను హాస్టల్స్‌లో చేర్చుకోవలసి ఉంది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సింహులు) : స్కూళ్ళు కాలేజీలు ఉన్న మెయిన్ రోడ్లకు బి.సి. లకు సంబంధించిన యీ అప్లికేషన్స్ వైరిఫై చేయడం ఆక్టోబస్

నవంబరులో జరుగుతోంది. ఇ.బి.సి. అర్హత ఉన్నవారికి యీ రోజు వరకు వారి చరఖాస్తులను ఫైనలైజ్ చేయలేదు. రెండవది పోయినసారి శాసనసభలో యిచ్చిన హామీ యేమిటంటే ఎన్. టి. ఏస్.సి. లలో ఒక్క విద్యార్థికి కూడా సీట్ దొరకకుండా పోయే పరిస్థితి లేనేలేదని చాలా ఖచ్చితంగా చెప్పినారు. వారు చెప్పిన లెక్కల ప్రకారంగా యింకా కొరత ఉన్నప్పుడు భర్తి చేయడానికి 5 పర్సంటు పెంచినాము. 10 పర్సంటు సీట్స్ పెంచినామని తృప్తి పడకుండా కనీసం వచ్చే సంవత్సరం నుంచి అయినా ఎన్.టి., ఎన్. సి. బి. సి. పిల్లలకు సీటు దొరకకుండా పోయే పరిస్థితి లేకుండా అందరికి వసతి కల్పించడానికి హామీ యిచ్చి చర్యలు తీసుకుంటారా ? ఈ అప్లికేషన్స్ జూన్‌లో కాని కనీసం జూలై ఆఖరుకు ఆయినా ఫైనలైజ్ చేయాలనే నియమము ఖచ్చింగా పాటిస్తారా?

శ్రీ కె. రంగారావు : గౌరవ సభ్యులు ఓంకార్‌గారి మొదటి ప్రశ్నకు జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. అటువంటి జాప్యం జరగడానికి వీలు లేకుండా వెంటనే జరగబోయే సంవత్సరంలో ఓంకార్‌గారు చెప్పినట్లుగా జూన్‌లో లేక జూలై నెలాఖరుకు కాని పూర్తి చేయాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. ఇకపోతే రెండవ ప్రశ్నకు హాస్టల్స్‌కు సంబంధించి కాలేజీలోని ఎటాచ్డ్ హాస్టల్స్‌లో ఉన్నటువంటి ఎన్.టి. ఎన్.సి. విద్యార్థులను 100 కి 100 మందిని చేర్చుకోవడానికి బడ్జెట్ ఉంది. ఆ విషయం చెప్పిన మాటి వాస్తవమే. ఎన్.టి. ఎన్.సి. విద్యార్థులకు బడ్జెట్టు యెంతమందికి అయినా ఉన్నప్పటికీ మేము పెట్టిన హాస్టల్స్‌లో ఎకామడేషన్ లేకపోవడంవల్ల వారిని చేర్చుకోవడానికి అసాధ్యం అవుతోంది. కనీసం 10 పర్సంటు పిల్లలను అయినా ఎకామిడేట్ చేయాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరంలో ఎకామిడేషన్ ప్రొవైడ్ చేయడానికి ప్రయత్నం చేసి అందరికి వసతులు కల్పించడానికి యేర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వి. ఆర్. ఏస్. పద్మనాభరాజు : మంత్రివర్యులు యిందాక సమాధానం యిస్తూ యీ సంవత్సరం కొన్ని హాస్టల్స్ తీసుకున్నామని చెప్పినారు. ఎన్ని రోజులు క్రిందట ఆ హాస్టల్స్ శాంక్షన్ చేసినారు. ఈ నాటికి యెన్ని రోజులు అయింది ? అందులో ఏ హాస్టల్ అయినా ఓపెన్ అయిందా ? లేకపోతే ఆ ఫైలు యెక్కడ ఉంది ? సెక్రటరీ దగ్గర ఉందా ? లేక ఫైనాన్స్‌లో ఉందా ? దీనిని గురించి మినిష్టరుగారు చెప్పాలి.

శ్రీ కె రంగారావు : ఈ సంవత్సరం ఎస్. సి. హాస్టల్స్ 100, ఎస్.టి. హాస్టల్స్ 25, బి.సి. హాస్టల్స్ 50 మంజూరు చేయడం జరిగింది. ఎస్. సి. హాస్టల్స్ 100 లో మొట్టమొదట 80 యివ్వడం జరిగింది. అవన్నీ ఓపెన్

చేశారు. ఆ తర్వాత ఎం.ఎల్.ఎ., ఎం. పి. లు స్థానిక ప్రజా ప్రతినిధులు కోరి నందువల్ల దీనిని దృష్టిలో పెట్టుకొని మరల 20 హాస్టల్స్ మంజూరు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు వెళ్ళి ఫైనాన్స్ వారి కాంకరెన్స్ రావలసి ఉండడంవల్ల యింత జాప్యం జరిగింది. అది కూడా రావడం జరిగింది. వీటిని కూడా యిటీవల ఓపెన్ చేయడం జరిగిందని మనవి చేసినాను.

శ్రీ బి. ప్రసాదరావు : 60, 70 పర్సంటు బి.సి. వాళ్ళు ఉండే 50 హాస్టల్స్ మంజూరు చేశామన్నారు. దానిని పెంచడానికి అవకాశం ఉంది. దానిని పెంచుతారా ? పెంచితే యెప్పటి నుంచి అమలులోనికి వస్తుంది?

శ్రీ కె. రంగారావు : 100 హాస్టల్స్ ఓపెన్ చేయమని గత ప్రభుత్వంలో బి.సి. మినిస్టరుగారు కోరడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వచ్చే సంవత్సరం 100 హాస్టల్స్ ఓపెన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుం దని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి : గత సంవత్సరం 100 హాస్టల్స్ యిస్తున్నామని బడ్జెట్టులో చెప్పివారు. పేపర్లో కూడా వచ్చింది. ఈ మినిస్టరుగారు యింతకు ముందు మినిస్టరుగారు, తర్వాత బి.సి. మినిస్టరు గారు100 హాస్టల్స్ యిస్తున్నామని అన్నారు. ఊరికే ఫట్టినిటి యిచ్చి పిల్లలను, ప్రజలను అల్లరిపాలు చేశారు. అందులో 60 హాస్టల్స్ మాత్రమే యిచ్చారు. ఎస్.టి. ఎస్.సి. బి.సి. పిల్లలను యెంతమందినైనా చేర్చుకుంటామన్నారు. కాని ఎకామిడేషన్ లేదు డబ్బు ఉంది అంటున్నారు. డబ్బు ఉండి ఎకామిడేషన్ లేకపోవడం యేమిటి ? ఇటువంటి బిల్డింగ్స్ 600 కట్టించవచ్చును. ఇది తప్పుడు నమ్మకం. ప్రజలను మోసం చేయకండి. డబ్బు ఉంది కనుక రెంటెడ్ బిల్డింగ్స్ తీసుకొని యీ తీసుకున్న హాస్టల్స్ పెడతామని మంత్రిగారిచేత చెప్పించాలి.

శ్రీ కె. రంగారావు : బిల్డింగ్స్ కట్టించే గ్రాంట్ వేరు, హాస్టల్ విద్యార్థు లను పోషించే గ్రాంట్స్ వేరు. హాస్టల్ విద్యార్థులను పోషించడానికి, ఎస్.టి. ఎస్.సి. విద్యార్థులను పోషించడానికి, సరిపోయే బడ్జెట్ ఉంది. కాని శాఖమంత్యులు శ్రీరామమూర్తిగారు చెప్పినారు. అయితే ఎకామిడేషన్ అంటే బిల్డింగ్స్ వెంటనే కట్టించి ఆచరణలో యిప్పుడు విద్యార్థులను చేర్చుకోవడం సాధ్యంకాదు. ఎక్కడైనా రెంటెడ్ బిల్డింగ్స్ తీసుకోవాలని అన్నారు. మారుమూల గ్రామంలో హాస్టల్ మంజూరు చేసినప్పుడు అక్కడ బిల్డింగ్స్ దొరకడం కష్టంగా ఉంది. ఎస్. టి. ఎస్.సి విద్యార్థులకు సరిపోయే బడ్జెట్ ఉన్నప్పటికి వారికి వసతి కల్పించే అవ కాశం లేనప్పుడు వారిని చేర్చుకోవడం కూడా అసాధ్యంగా ఉంది. బిల్డింగ్స్ కట్టిం

చాలనే ఉద్దేశ్యం ఉంది. దశలవారీగా కొన్ని బిల్డింగ్స్ కట్టిస్తున్నాము. అవి ఒకేసారి అయ్యే కార్యక్రమం కాదు. అందువల్ల తప్పుడు సమాచారం యివ్వవలసిన అవసరం లేదు. ఉన్నది ఉన్నట్లుగానే సమాచారం యిస్తున్నామని మనవి చేస్తున్నాను.

9-00 a.m.

శ్రీ ఎ. జి. క్రిష్ణ . ఇ. బి. సి. వాళ్ళకు హాస్టళ్ళలో సీట్లు దొరకడం లేదు. గత సంవత్సరములో బయటవుండి, హాస్టళ్ళలో భోజనము చేస్తున్న వారికి డబ్బు యివ్వడం జరిగింది. ఈ సంవత్సరము డబ్బు అటువంటి విద్యార్థులకు దొరకలేదు. మంత్రిగారు బయటవున్న విద్యార్థులకు డబ్బు యిప్పించే సదుపాయము కల్పిస్తారా ?

శ్రీ కె. రంగారావు :ప్రతి హాస్టల్లో 5 పర్సెంటు ఇ.బి.సి. లను చేర్చుకొనే అవకాశముంది. చేర్చుకోనటువంటి విద్యార్థులకు, స్టూడెంట్ మానేజడు హాస్టల్స్‌లో గాని ప్రభుత్వ హాస్టల్స్‌లోగాని తప్పకుండా చేర్చుకోవడం జరుగుచున్నది. చేర్చుకొన్న ఇ.బి.సి. విద్యార్థులు ఫార్మాలిటీస్ పూర్తిచేస్తే చేర్చుకొనే అవకాశము కల్గిస్తున్నారు. బయట చదవడానికి సీట్లు దొరకనందువల్ల అది జరిగివుంటుంది. సీట్ల యిబ్బంది జరిగివుంటే ఎక్కడయినా సరే గౌరవ సభ్యులు స్పెసిఫిక్ కేసెస్ నా దృష్టికి తెస్తే పరిశీలిస్తాను.

శ్రీ కె. గోవిందరావు : ఎన్.టి.ఆర్. పార్టీ విశాఖపట్టణము జిల్లాలో... సభ్యులందరు బయటకు వెళ్ళుతున్నారు. ఎందుకో మాకు తెలియాలి.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి : ఇ. బి. సి. విద్యార్థులను ఏ బేసిస్ మీద చేర్చుకొంటారు ? ఇ.బి సి. వారికి చాలా అన్యాయము జరుగుచున్నది. వాళ్ళను చేర్చుకోవలెనంటే డి.ఇ.ఓ. దగ్గరకు వెళ్ళవలెనా లేక సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ దగ్గరకు వెళ్ళవలెనా ? ఆదాయాన్ని నిర్ణయించేది ఎవరు ? ఇ. బి. సి. లకు న్యాయబద్ధంగా వాళ్ళ సీట్లు దొరికే మార్గమేదైనా వుందా ?

శ్రీ కె. రంగారావు : ఇ. బి. సి. లకు రూ॥ 8,000 లు ఆదాయము నిర్ణయించము. అంతకు లోపల ఆదాయము వచ్చేవారు తగిన అధికారి ద్వారా సర్టిఫికేట్ తీసుకొని వస్తే. దాని ప్రకారం సీట్లు దొరికే అవకాశముంది. ఇ.బి.సి.లకు వాళ్ళకు నిర్ణయించిన సీట్ల పర్సెంటేజికి మించి దరఖాస్తులు వచ్చినచో మెరిట్‌ను బట్టి నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ సి. హెచ్. రంగారెడ్డి : మంత్రిగారు సమాధానము చెబుతూ, ఎస్.సి. ఎస్.టి. బి.సి. హాస్టల్స్‌లో వున్న సీట్లకు మించి దరఖాస్తులు వస్తున్నందున సీట్లు దొరకడం లేదని అన్నారు. ఏ ఏ హాస్టల్స్‌లో సీట్లు, ఆ విధంగా సీట్లు దొరకకుండా జరిగిందో తెలియజేస్తారా ?

శ్రీ కె. రంగారావు : సప్లిమెంటరీ ప్రశ్న వేయండి.

శ్రీ వి. రంగారావు : మాకు సమాధానము కాదు ప్రధానము. సరియైన చర్య కావలెను. సమాధానములో 5 పర్సెంట్ యిచ్చారని అన్నారు. సమాధానము సరిగ్గాలేదు. తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ మేతకన్నాడట. అసలు 1 పర్సెంటు అయినా యిచ్చారా ? ప్రజలను ఏడిపిస్తున్నారు. చేయదలచుకుంటే సక్రమంగా చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రశ్న రావడం లేదు.

శ్రీ వి. రంగారావు : ఇ.బి.సి. వాళ్ళను ఏ బేసిస్ మీద ఎవరు డి.ఇ.ఓ. నా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌నా లేక ఆర్.డి.ఓ. నా ఎవరు రికమెండు చేస్తారు ? 5 పర్సెంటు ప్రకారం ఎక్కడెక్కడ యిచ్చినారు ?

శ్రీ కె. రంగారావు : రంగారావు గారికి వివరాలు కావాలంటే హాస్టల్సు వారిగా, జిల్లా వారిగా 5 పర్సెంటు చొప్పున తీసుకొన్నటువంటి వివరాలు వారికి ఇస్తాను. కాలేజి విద్యార్థులు అయితే, డి.ఎస్.డబ్ల్యు. ఓ.డి.ఇ.ఓ. వాళ్ళు కూర్చొని సెలెక్ట్ చేస్తారు; హైస్కూల్సు విద్యార్థులు అయితే డి.ఎస్.డబ్ల్యు. ఓ. మరియు లోకల్‌గా ఏర్పడిన కమిటీ వారు నిర్ణయిస్తారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : హాస్టళ్ళ సంఖ్యకన్నా, స్టేట్‌లో కొత్తగా ఏర్పడిన హాస్టళ్ళలో ఎంతమంది విద్యార్థులను ఒక్కొక్కరు హాస్టలుకు తీసుకొంటారు; వచ్చే సంవత్సరములో ఎస్.సి.ఎస్.టి. లను ఇ.బి.సి. లను అందరిని తీసుకొంటారా ? ఉస్మానియా యూనివర్సిటీ వుంది. ఇందులో విద్యార్థికి రూ. 150 ఇస్తే సరిపోవడం లేదు. మొన్న పెద్ద ఉద్యమం తీశారు; రూ. 150 లను పెంచుతారా ?

శ్రీ కె. రంగారావు : ప్రత్యేక ప్రశ్న వేస్తే తెప్పిస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ప్రత్యేక ప్రశ్న అనవసరము. ఈ ఉప ప్రశ్న మెయిన్ ప్రశ్నకు సంబంధించినదే. కాలేజి విద్యార్థులకు సంబంధించినది. ఇపుడు ఇస్తున్న రూ. 150 లను పెంచబోతున్నారా ?

శ్రీ కె. రంగారావు . మెస్ చార్జెస్‌కు సంబంధించినవి కాదు కదా ? రూ. 150 లు చాలడం లేదు పెంచుతారా అన్నారు. ఇది సప్లిమెంటరీ ప్రశ్న వేయవలెను. విద్యార్థులను చేర్చుకోనే విషయం వస్తే ఒక హాస్టలులో 100 మందిని చేర్చుకోవలెను. వచ్చే సంవత్సరములో ఏ కేటగిరిలో ఎన్ని సీట్లు చేయాలనే నిర్ణయం యింకా తీసుకోలేదు. ఎక్కువ హాస్టళ్ళను మంజూరు చేయాలని ప్రభుత్వానికి వుంది. ఎస్.సి; ఎస్.టి; బి.సి. హాస్టళ్ళు ఎన్ని ఓపెన్ చేయాలనేది నిర్ణయం జరిగితే

అప్పుడు ఒక్కొక్క హాస్టలులో ఎందరిని ఆనేది ఇప్పుడు చెప్పడం సాధ్యము కాదు. హాస్టళ్ళ సంఖ్య నిర్ణయం అయిన తరువాత మనవి చేస్తాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ : ఎస్.సి.లు 7 వేలమంది, బి.సి. ఇ.బి.సి. విద్యార్థులు హైస్కూల్సు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు హాస్టళ్ళ సీట్లు దొరకని వాళ్ళు వేల సంఖ్యలో వున్నారు. వాళ్ళను చేర్చుకోవాలంటే డబ్బు లేదని అంటున్నారు. వాళ్ళను చేర్చుకొనే సందర్భములో మెరిట్‌ను, పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని చేర్చుకొంటారా ?

శ్రీ కె. రంగారావు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదరికాన్ని, మెరిట్‌ను బట్టి చేర్చుకోవలెనని ఆదేశిధంగా ఆదేశాలు యివ్వడం జరిగింది. నక్రమంగా చేర్చుకోవడం లేదని సభ్యులు అంటున్నారు. ఎక్కడయినా స్పెసిఫిక్ కేసును సత్యనారాయణగారు నా దృష్టికి తెస్తే తగిన చర్య తీసుకొంటాను. అపుడు కాస్త భయమనేది కూడా వుంటుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేర్చుకోవలె నని వుంది. ఆ పాలసీ ప్రకారమే అమలు జరుగుచున్నది.

SANCTION OF ADDITIONAL STIPEND TO THE ANDHRA STUDENTS IN INDIAN INSTITUTE OF TECHNOLOGY, SALEM

55—

***8962-Q.-Sri S. Chandramouli (Chirala) :- Will the Minister for Handlooms and Textiles be pleased to state:**

(a) whether any representation is received from Andhra Students of Indian Institute of Technology, Salem requesting for additional stipend of Rs. 40/—per month as is being given to students of Tamilnadu, Kerala by their respective Governments in addition to the stipend of the Government of India (i.e) Rs. 150/— Rs. 175/— and Rs. 200/— for Ist, IInd and IIIrd year courses respectively; and

(b) if so, whether the Government would consider their request and sanction additional stipend?

శ్రీ వి. వీరప్ప :

(ఎ) అవునండి. సేలంలోని భారతదేశపు సాంకేతిక విద్యాసంస్థలో చదువుచున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు తమకు నెలకు రూ. 40/— అదనపు స్టైపెండు మంజూరుచేయాలని కోరారు. నెలకు రూ. 140/— కాదు.

(బి) అవునండి. వారి కోర్కెలను ప్రభుత్వం పరిశీలించి 6-5-1981 తేదీ పరిశ్రమలు, వాణిజ్యశాఖ నెం. 285 జి.ఓ.లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన

ప్రతిఒక్క అభ్యర్థికి నెలకు రూ. 40/— ఆదనపు ఫైపెండును ప్రభుత్వం మంజూరు చేసింది.

IMPLEMENTATION OF 'PALEKAR AWARD' BY MANAGEMENTS OF ANDHRA JYOTI AND ANDHRA BHOOMI

56—

☆8899-(L)—Q.-Sarvasri M. Omkar (NarasamPet), K. Satyanarayana and Smt. M. Swarajam (Thungathurthy) :— Will the Minister for Labour and Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that the managements of Andhra jyothi and Andhra Bhoomi have not implemented the Palekar award so far ;

(b) whether it is also a fact that the Andhra Pradesh Union of Working journalists have been representing time and again this case to the Andhra Government; and

(C) if so, the action taken thereon?

కార్మిక, పౌరసరఫరాల శాఖమంత్రి శ్రీ జి. వెంకటస్వామి :

(ఎ) ఆంధ్రభూమి మేనేజిమెంటు పాలేకర్, అవార్డును అమలు జరిపింది. ఆంధ్రజ్యోతి విషయంలో మేనేజిమెంటు హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసింది. రిట్ పిటిషనుపై నిర్ణయం తీసుకొనవలసివుండగా శివ శ్రీజి సిబ్బందికి పాలేకర్ సిఫార్సుచేసిన వేతనాలకు వున్న వ్యత్యాసంలో 50 శాతం చెల్లించవలసినదిగా హైకోర్టు మేనేజిమెంటు ఆదేశించింది.

(బి) ఆవునండీ.

(సి) పై ప్రశ్నకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ : ఆంధ్రజ్యోతి మరియు ఆంధ్రభూమి యాజమాన్యములు వి షయంలో హైకోర్టు వారు యిచ్చిన తీర్పు అమలు జరగలేదు అనేది వాస్తవమేనా పాలేకర్ అవార్డును అమలు జరపకుండా మేనేజిమెంటు తాత్సారము వేసినపుడు అందులోని వర్కర్సు హైకోర్టుకు వెడితే హైకోర్టువారు తీర్పు యిచ్చారు. ఆ తీర్పు కార్మికులకు అనుకూలంగా వచ్చింది. ఆ తీర్పును ఛాలెంజిచేస్తూ మేనేజిమెంటు సుప్రీమ్‌కోర్టుకుపోయి ఛాలెంజి చేసింది. సుప్రీమ్‌కోర్టుకూడా దానిమీద జర్నలిస్టులు, కార్మికులకు అనుకూలంగా మళ్ళీ తీర్పు వచ్చింది. వాటినికూడా అమలుజరపడం లేదు. మంత్రిగారు అయితే అసలు అమలుజరపవలసినవి పెండింగులో వున్నాయి అంటున్నారు. రెండవది ఏమంటే మిగిలిన సంస్థలలోకూడా ఈ పాలేకర్ అవార్డు అమలు జరుగుతున్నదా లేదా ?

9-30 p. m.

శ్రీ జి. వెంకటస్వామి : ఓంకార్ గారు యీ క్వశ్చన్ అంతా క్రిందికి మీదకు చేసినారు. అసలు విషయం ఏమిటంటే ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి వారు యీ పాలేకర్ అవార్డును అమలు జరిపేరా లేదా అనేది. ఆంధ్రభూమి అమలు చేసినది. కాని ఆంధ్రజ్యోతి అమలుజరపకుండా తమ సంస్థ క్లాస్ 3 క్రిందకురాదు అని దానికి వ్యతిరేకంగా హైకోర్టుకు మేనేజిమెంటు వెళ్ళారు. దానిపైన లేబర్ కమీషనర్ యీ సెల్‌కు ఇన్‌చార్జిగా ఉన్నారు ఆది క్లాస్ 3 క్రిందకు వస్తుందని నిర్ణయం చేసిన తరువాత దానిమీద మేనేజిమెంటు సుప్రీంకోర్టుకు వెళ్ళారు. అది రిజెక్టు అయి పోయింది. దాని తరువాత క్లాస్ 3గా డిక్లేర్‌చేసి దానిపైన 30 పెర్సంట్ వేజెస్ వర్కర్సుకు యిచ్చి తీరాలని సుప్రీంకోర్టు వారు చేసిన నిర్ణయం అమలుజరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ : ఆంధ్రజ్యోతి దానిని అమలు జరిపారా ?

శ్రీ జి. వెంకటస్వామి : 50శాతం చొప్పున వేజెస్ యివ్వాలనే దానిని అమలు జరిపారు.

శ్రీ ఎం. ఓంకార్ : నేనుఅడిగేది పాలేకర్ అవార్డు ప్రకారం అమలుజరిపారా లేదా అనేది ?

శ్రీ జి. వెంకటస్వామి : పాలేకర్ అవార్డు ప్రకారం అమలుజరగలేదు.

శ్రీ ఎం. ఓంకార్ : అవార్డు ప్రకారం అమలుజరపడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది.

శ్రీ జి. వెంకటస్వామి : హైకోర్టులో పెండింగులో ఉండగా ఏమీ చేయలేము.

శ్రీ పి. జనార్దనరెడ్డి : క్లాస్ 3 ప్రకారం ఆవార్డు అమలుజరుగలేదని మంత్రి గారు సమాధానం యిచ్చారు. క్లాస్ 3 అనేది ఏమిటి ?

శ్రీ జి. వెంకటస్వామి : పాలేకర్ అవార్డులో యీ క్లాస్ 3లో ఏరకం సంస్థలు వస్తాయో నిర్ణయం చేయడం జరిగింది.

I (b) Rs. 25 crores and above; i (a) Rs. 10 crores and above and less than Rs. 25 crores; I) Rs. 4 crores and above and less than Rs. 10 crores; 2) Rs. 2 crores and less than Rs. four crores; 3) Rs. I crore and above and less than Rs. two crores.

అట్లా మేనేజిమెంటు సంవత్సరానికి పెట్టిన పెట్టుబడి యావత్తు పైన పరిగణన లోనికి తీసుకొని పాలేకర్ అవార్డు వచ్చింది. ఆంధ్రజ్యోతి యిపుడు క్లాసు 3క్రింద వస్తుంది క్లాసు 4 క్రిందవస్తుందని మేనేజిమెంటువాళ్ళు కోర్టుకువెళ్ళారు. దానిమీద క్లాస్ 3క్రిందకే వస్తుందని వర్కర్సు మేనేజిమెంటులో పైటచేశారు. హైకోర్టులోనూ 50

శాతం వేజెస్ యివ్వాలనినిర్ణయం జరిగితే అది అమలుజరిగింది. కాని పూర్తిగా వేజెస్ యివ్వాలని మేనేజి మెంటుమీద పర్మ్యర్సు కోర్టుకువెడితే అది కోర్టులో పెండింగులో ఉంది.

RESTRICTIONS ON INTER DISTRICT TRANSPORT OF PADDY

57—

*9149—Q.—Sri M. Venkaiah Naidu (Udayagiri):—Will the Minister for Labour and Civil Supplies be pleased to state:

(a) whether the Government have imposed restrictions on inter district transport of Paddy; if so, the reasons therefor;

(b) whether the Government are aware of the fact that the price of paddy has fallen on this account;

(c) whether it is a fact that some lorries transporting paddy purchased from the ryots in Nalgonda District to Krishna District were stoppad by District authorities of Nalgonda during December, 1981;

(d) whether Government will consider to permit the ryots to take paddy outside the State for sale?

కార్మిక, పౌరసరఫరాల శాఖమంత్రి శ్రీ జి. వెంకటస్వామి :

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) లేనండి.

(డి) యదార్థమైన రైతులకు ఆ విధంగా అనుమతి ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి): మంత్రిగారు సి. కి సమాధానం చెబుతూ అవును అన్నారు. దానికి కారణం ఏమిటి? తరువాత డి. కి సమాధానం చెబుతూ యదార్థమైన రైతులకు ఆ విధంగా అనుమతి యివ్వడం జరుగుతున్నది అని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. కాని యదార్థం అయిన రవాణా విషయం నిర్ణయించేది ఎవరు? దానికి సంబంధించిన ఉత్తర్వులు సభకు అందజేస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి : తప్పకుండా అందజేస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మేము అసలు ప్రశ్నలో సి.లో ఆడిగింది నల్లగొండ జిలాలోని రైతులనుండి కొనుగోలుచేసిన ధాన్యమును కృష్ణాజిల్లాకుకూడా చేయుచుండిన లారీలను 1981 సంవత్సరం డిశంబరులో నల్లగొండజిల్లా అధికారులు

ఆపుచేసిన విషయం వాస్తవమేనా అని. దానికి మంత్రిగారు అవును అని సమా - - ఇచ్చారు. దానికి కారణం ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి : మామూలుగా లోకల్ లారీలను, విలేజెస్‌గుండా పోయే లారీలను చెక్‌పోస్టుపద్ద ఆపుతారు. అది నిజమని చెప్పాను. కాని ఆ లారీలు సరిగానే సరుకు రవాణాచేయడం జరిగిందని జాయింటు కలెక్టరు నిర్ధారించేసిన తరువాత ఆ లారీని రిలీజ్ చేయడం జరిగింది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) : మంత్రిగారు మామూలుగా లారీలను ఆపుతారు అంటున్నారు. అసలు యీ విషయంలో లారీలను ఆపడానికి చట్టప్రకారం ఏమైనా అధికారము యీ విజిలెన్సువారికి ఉన్నదా ? మామూలుగా అంటే ఏ అధికారం ప్రకారం వారు లారీలను ఆపుతారు ?

శ్రీ జి. వెంకటస్వామి : మామూలుగా ఆపుతారు అంటే ప్రతీ లారీనికూడా ముందు ఏమి సరుకు రవాణా అవుతున్నది చెక్ చేయడానికి లారీని ఆపుచేయడం జరుగుతుంది. అట్లా ఆపని పక్షంలో పోర్జరీ అంతా ఎట్లా సాల్వ్ అవుతుంది ?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : ఇంటర్ డిస్ట్రిక్ట్ మూవ్‌మెంటు ఆఫ్ ఫుడ్ క్రింద లారీలను ఆపుచేయడానికి ఏమీ రిస్ట్రిక్షన్స్ లేవు. అటువంటపుడు యీ విజిలెన్స్ డిపార్టుమెంటుకు ఏ చట్టంక్రింద పోయే ధ్యానం లారీలను ఆపుచేయడానికి అధికారం ఉంది?

శ్రీ జి వెంకటస్వామి : విజిలెన్సు ఆఫీసరుకు లారీలను ఆపుచేసి చెక్ చేసే అధికారం ఉంది. కాని లారీలను నిలుపుదలచేసే అధికారంలేదు. అందువల్ల ఆ ధాన్యం లారీని చెక్‌చేయడానికి నిలబెట్టిన మాట వాస్తవమే అని నేను సమాధానంలో చెప్పాను.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) : మంత్రిగారు ప్రశ్నలో ఏ కు సమాధానం చెబుతూ లేదన్నారు. తరువాత సి.కి వచ్చేసరికి జవాబులో లారీలను ఆపుచేసిన విషయం వాస్తవమే అన్నారు. ఇపుడు ఆ లారీని ఆపుచేయడమేకాకుండా ఆ లారీలోని మనిషిని చాలా ఇల్ ట్రీట్‌మెంట్ చేసారు. దానిమీద నల్లగొండ జిల్లానుంచి కృష్ణాజిల్లాకు ధాన్యం రాని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఏ పరిస్థితులలో ఆ లారీని ఆపుచేయడం జరిగింది ? లారీని చెక్ చేయవచ్చును కాని అందులోని ఆసామిని అగౌరవపరచడానికి ఏమి అధికారం ఉంది ? డిస్ట్రిక్టు కలెక్టరు తరువాత ఆ వివాదాన్ని సెట్ రైట్ చేయడానికి ప్రయత్నం చేసారు. అందువల్ల యిటువంటి విజిలెన్స్ అధికారులమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ జి. వెంకటస్వామి : అక్కడ ఉన్న సబ్ ఇన్స్పెక్టర్పైన యాక్షన్ తీసుకుంటున్నాము.

ఓ గౌరవసభ్యుడు : అసలు యీ చెక్ పోస్టు ఎందుకు పెట్టారు, ఈ చెక్ పోస్టులో పట్టుకోవడానికి రైతులు రవాణాచేసుకునే ధాన్యంమాత్రమే వారికి కన పడుతున్నదా ? పంచదార, సిమెంటు రవాణా విషయంలో కూడా అక్రమంగా రవాణా చేసే లారీలను పట్టుకుంటున్నారా ?

శ్రీ జి. వెంకటస్వామి : లారీలను పట్టుకోకుండా వదిలివేయమని గౌరవ సభ్యుల అభిప్రాయమా ?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : రైతుల ధాన్యంను మాత్రమే పట్టుకోవలసినఅవసరం లేదని చెబుతున్నాము.

శ్రీ జి. సుందరరామయ్య : ఇలాంటి రూల్ కాకుండా రైతుదగ్గర కొన్నాడు 9-20 a. m, ఆని లారీలో తీసుకొని పోయేవాడిదగ్గర సర్టిఫికెట్ ఉంటే చాలు. రైతు లారీలో ఎక్కి యింటర్ డిస్ట్రిక్ట్ వ్యాపారంచేయలేడు. ఇలాంటి యిన్ప్రాక్టికల్ విషయాలు లేకుండా సరిచేయాలి. చేస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి : తమిళనాడులో పోయినసంవత్సరం ప్యాడి రేట్ బాగా ఉన్నది. ఈ సంవత్సరంలేదు. మనదగ్గర హైరేట్ వున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రొక్యూర్మెంట్ ఆర్డర్ప్రకారం 10లక్షల టన్నుల రైస్ ప్రొక్యూర్ చేసేది వున్నది. రైస్ అంతా బైటకు పోయిందిలేదు. మనదగ్గర రేట్ పెరుగుతూ వున్నది. ఏ రైతుకు అయినా బైట ఎక్కువ రేట్ దొరుకుతుంది అంటేఆపడంలేదు. ట్రేడర్స్, మిల్లర్స్ వారుకూడ తీసుకుపోయేటట్లయితే 50పర్సంట్ రైస్ లెవి యిచ్చి తీసుకుపోవచ్చునని వున్నది. రైతుల పైన రిస్ట్రిక్షన్లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వర్లు : మంత్రిగారు నల్గొండజిల్లాలో రైతుల ధాన్యాన్ని ఆపిన సబ్ఇన్స్పెక్టర్పైన చర్యతీసుకుంటాను అని చెప్పారు. వారిని అవహనం చేసి రెండురోజులదాకా చాలగొడవజరిగింది. పేపర్లలోవచి నది. ఇవ్వాళ ప్రతిపక్షం వారు డిమాండ్ చేస్తేనే చర్యతీసుకుంటామని మంత్రిగారు చెపుతున్నారు. కాని యింతకుముందు ఎందుకు చర్యతీసుకోలేదు, చర్యతీసుకుంటే ఏమిచర్య తీసుకొన్నారు,

శ్రీ జి. వెంకటస్వామి : ఆ సబ్ఇన్స్పెక్టర్ను అల్రెడి సస్పెండ్చేశారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఎందుకు ఆపారు అంటే పోయేవారందరిని యాజువల్గా ఆపుతారు అన్నారు. యాజువల్గా అంటే మామూళ్లు వసూలు చేస్తారు. అది రొటీన్. అడిక్యశ్చన్ చేయడంలేదు. అదిమంత్రిగారిచేతిలోకూడ లేదు. **Is it a fact that they were stopped there for two days? If so, what are the reasons ?**

అది దయచేసి తెప్పించండి. సబ్ యినస్పెక్టర్‌ను సస్పెండ్ చేశారట. జాయింట్ డైరక్టర్ మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? Why they were stopped? How long they were stopped When they were detained? When they were released? Kindly tell the House.

శ్రీ జి. వెంకటస్వామి : వారిని ఎందుకు ఆపారు, ఆపినతరువాత రెండు రోజులు ఎందుకుఉంచారు, దాని తరువాత అతనిపైన ఏమీచర్య తీసుకొన్నారు అని వెంకయ్యనాయుడుగారు అడుగుతున్నారు. యూజువల్ చెకప్‌లో సబ్ యినస్పెక్టర్ ఆపారు. ఆపిన తరువాత రెండురోజులవరకు ఉంచే అధికారంలేదు. దానిపైన ఆఫీషియల్స్, జాయింట్ కలెక్టరు మాట్లాడుకొన్న తరువాత మా నోటీసుకు వచ్చిన తరువాత యిమీడియేట్‌గా వదలివేయాలని ఆర్డర్స్ యివ్వడం జరిగింది. దాని తరువాత వదలివేశాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: ఆపిన వెంటనే విలిన్ అవర్స్‌లో డిపార్టుమెంట్‌కు తెలుస్తుంది. సబ్ యినస్పెక్టర్ ఆపి ఉంచే మిగతా వారికి సంబంధంలేకుండా రెండు రోజులు ఎందుకుపడుతుంది? ఈ డిలేకు కారణం ఏమిటి? ఆవిషయం మంత్రిగారు వివరించాలి స్ట్రెయిక్‌చేసి గంటరగోళంచేసి డిస్ట్రిక్ట్‌లో లారీలన్నీ ఆపివేసి మొత్తం వ్యాడీ మూవ్‌మెంట్‌ను బంద్ చేస్తే అప్పుడు యాక్షన్ తీసుకొన్నారు. ఈ రెండు రోజులు ఆపడానికి కారణం ఏమిటి?

శ్రీ జి. వెంకటస్వామి : ఆ సబ్ యినస్పెక్టర్‌ను సస్పెండ్ చేశాము అని చెప్పి ఉంటిని.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ : అది మా తాలూకాకు సంబంధించిన సమస్య, సబ్ యినస్పెక్టర్‌ను సస్పెండ్ చేశాము అని చెపుతున్నారు. అక్కడ ఒక వ్యాపారస్థుడిని బంధించి, అవమానించినందుకు కొట్టినందుకు ఎస్. ఐ. మీద యాక్షన్ తీసుకొన్నారుగాని జాయింట్ కలెక్టర్‌గారి ఆర్డర్ ప్రకారం ఆపాము అనిఅంటున్నారు. దాదాపు 30,40 లారీలు వారంరోజులు దాకా అక్కడేఉన్నాయి. కలెక్టరు మాకు సంబంధంలేదని చెప్పారు. ఇది వాస్తవం. జాయింట్ కలెక్టరుగారికి సంబంధం వున్నది. అక్కడ పెట్టుబడిదారులు అధికారులను కట్టుకొని ఆపాలని ఆపిన సమస్య తప్ప వాస్తవంగా పోలీసు డిపార్ట్‌మెంట్‌వారు పట్టుకొని ఆపినదికాదు. దానిని ఎంక్వయిరి చేస్తారా?

శ్రీ పి. జనార్దనరెడ్డి : సేల్స్‌తో కుమ్మక్కు అయినారు అని చెబుతున్నారు.

శ్రీ జి. వెంకటస్వామి : సేల్స్‌తో కుమ్మక్కు అయ్యే అలవాటు వారికే గాని నాకు లేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : జాయింట్ కలెక్టరు ఆర్డరుతో ఆపారు అంటున్నారు.

శ్రీ జి. వెంకటస్వామి : జాయింట్ కలెక్టరు ఆర్డర్సుతో పట్టారు అంటున్నాను. అది తప్ప. సబ్ ఇనస్పెక్టర్ చేశారు. జాయింట్ కలెక్టర్ ఆర్డర్స్ లేవు.

SRI S. JAIPAL REDDY: Action was taken against the Sub-Inspector for illtreatment of farmers and others, but action was not taken in respect of the illegal seizure of trucks them selves. The Joint Collector was guilty of this action What action did he propose against the Joint Collector?

శ్రీ జి. వెంకటస్వామి : జాయింట్ కలెక్టరు ఆర్డర్‌తో పట్టలేదు. సబ్ ఇనస్పెక్టరు రిస్క్ తీసుకొని ఆపిన విషయం ఇది. ఆపినందుకు, కష్టపెట్టినందుకు జాయింట్ యాక్షన్ తీసుకొన్నాము.

MR. DEPUTY SPEAKER: It is a Joint action, but not the action of the Joint Collector.

(L.AQ.NO 58 Postponed at the request of the Member.)

ATTACK ON OFFICE OF "KEKALU" LOCAL TELUGU JOURNAL AT NIZAMABAD BY MATKA GAMBLERS

59—

*9064 Q.- Sarvasri A. Laxminarayana (Mirayalaguda) M. Omkar, M. Yarraiah Reddy: Will the Deputy Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Matka gamblers at Nizamabad attacked the office of 'Kekalu" a local Telugu journal on 8-12-81 and ransacked the office besides threatening the Editor and his family members :

(b) if so, the reasons therefor :

(c) whether it is a fact that the "Nizamabad Journalists Association" sent in a resultion to the Government dated 9-12-81 in this regard : and

(d) if so, the action taken thereon ?

ఉప ముఖ్యమంత్రి (శ్రీ సి. జగన్నాధరావు) :

(ఎ) అవునండీ.

(బి) నిజామాబాదు ఒకటవ నెంబరు పోలీసు స్టేషనులో 858/81వ నెంబరు కేసుగా నమోదు చేశారు. నిందితుడు బాలకృష్ణన్ తనంతటతానే కోర్టుకు లొంగిపోయాడు. ఈ కేసును 4-1-82 తేదీన నమోదుచేసారు.

(సి) లేదండీ

(డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ : సి. కి లేదు అని సమాధానం చెప్పారు. సి. నిజామాబాద్ పత్రికా రచయితల సంఘం 9-2-81వ తేదీన గల తీర్మానమును ప్రభుత్వానికి పంపిన విషయం వాస్తవమేనా ?

శ్రీ సి. జగన్నాధరావు : లేదు అని చెప్పాను. నాకు అందలేదు.

శ్రీ ఎం. ఓంకార్ : అధికారులు సమాచారం ఇచ్చేకాడ మంత్రులను చీకట్లో పెడితే ఎట్లా ఉంటుంది.

శ్రీ సి. జగన్నాధరావు : నాకు అందలేదు. అందినట్లు ఋజువుచేస్తే నేను హౌస్‌లో క్షమాపణ కొరుకోడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : అధికారులు సమాచారం ఇవ్వకుండా మంత్రులను చీకట్లో ఉంచుతున్నారని విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. ఈ తీర్మానం కాపి నేను పంపిస్తాను. ప్రధాన విషయం పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించిన విషయం. మట్కా జూవ గాళ్లు, ఇతర మోసగాళ్ళు, ఇక్కడ ఇబ్రాహింఖాన్‌లాంటివారు ఉన్నచోట వారియొక్క గట్టురట్టులన్నీ బైట పెట్టినందుకు వారి గూండాలు దాడిచేయడం జరిగింది. వాను అన్నట్లు కేసు నమోదు అయిన మాట వాస్తవం. వారిమీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు. చూసి చూడనట్లుగా కాగితంమీద కేసు నమోదుచేస్తే బాగా ఉండదు. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా కఠినంగా వ్యవహరిస్తేనే ఉపయోగపడుతుంది. పత్రికా స్వాతంత్ర్యం రక్షించడానికి పూనుకుంటారా ?

శ్రీ సి జగన్నాధరావు : ఓంకార్‌గారికి ఇదివరకే విదితం అయిఉంటుంది ఏదైతే చెపుతామో అది చేస్తాము అనే మాట ఋజువు చేశాను అలాంటి భోగట్టా అందించిన పక్షంలో కేసు నమోదుచేయడమే కాదు. చర్య తీసుకోవడం కూడ జరిగింది కోర్టులో కేసు నడుస్తున్నది. అందుకోసం ఇప్పుడు ఏమిచేయడానికి వీలులేదు కనుక వారు అవసరంగా భోగట్టా అందించిన పక్షంలో నేను తప్పకుండా చర్య తీసుకుంటాను వారికి విశ్వాసం కలిగేటట్లు చేస్తాను అని మనవిచేస్తున్నాను.

(L. A Q. No. 60 Postpones)

L. A. Q. No. 17 postponed from 18-3-82 for further supplementaries.

Re: Separation of Primary Schools from High Schools

THE MINISTER FOR EDUCATION (Sri K. Kesava Rao) :- 9-30 a m. Sri, the question is postponed for further supplementaries. The answer was given for the question and if there is any supplementary let the Members ask and I will answer.

SRI S. JAIPAL REDDY : On a point of order, Sir. When another Minister for Education had occasion to give the answer to this question, we raised objection to the answer given because they were incorrect. Prima facie. The question was deferred so as to enable the Minister to gather further information and to give more correct answer in the hope that discussion on this question could start with fresh answer by the Minister.

SRI K. KESAVA RAO: I have perused the entire file and there is nothing wrong in the answer. To the question whether it is a fact that the Government have separated primary Schools from High Schools, the answer is the Government has not separated, as far as Telangana is concerned. In Andhra area it is separate.

మహబూబ్‌నగర్ జిల్లా విషయమై వారు అడిగారు. ఒక స్కూల్లో ఒకటినుండి పదవ తరగతి వరకు ఉన్నప్పుడు ఎకామొడేషన్ లేకపోవడంవలన కానివ్వండి, లేక జూనియర్ కాలేజి ప్రారంభించడంవలన కానివ్వండి కొన్ని సెక్షన్లు కొరకు వేరే బిల్డింగు తీసుకోవడం జరిగింది. తరువాత, దాని ఎప్రూవల్‌కొరకు వారు డిపార్టుమెంటువద్దకు వస్తూ వుంటారు. 'We are in the process of giving approval and I am looking into them administratively. At the same time, they are now existing separately, physically. If they need appoval, we will be giving them.

శ్రీ ఎస్.జైపాల్‌రెడ్డి: మంత్రిగారికి ప్రశ్నఅర్థంకాలేదు. స్కూల్సు-అనిఅంటే వారు 'గవర్నమెంటు స్కూల్సు' అనుకుంటున్నారు. జిల్లా పరిషత్తు స్కూల్సు మొత్తంకూడా యీ ప్రశ్నక్రిందకు వస్తాయి. జిల్లా పరిషత్తు స్కూల్సులో ప్రైమరీ క్లాసెస్ చాలావరకు సెపరేట్ ఐనవి. ఆంధ్రప్రాంతంలో సెపరేషన్ జరిగింది. తెలంగాణా ప్రాంతంలో జరగలేదు-అన్నారు. ఇంతకుముందు, మంత్రిగారు అలా చెప్పలేదు. తెలంగాణాలోకాని, ఆంధ్రలోకాని-సెపరేషన్ జరగలేదు. అందుచేత, జిల్లా పరిషత్తు హైస్కూల్సు ఏదైతే సెపరేట్ అయినవో అటువంటి స్కూల్సుకు, ప్రైమరీ స్కూల్సుకు మీరు అదనంగా ఏమి వసతులు కల్పిస్తున్నారు ?

శ్రీ కె. కేశవరావు : నాకు ప్రశ్న అర్థమైంది. ఆంధ్రలో మొదటినుండి ఎలిమెంటరీ స్కూల్సు, హైస్కూల్సు లోకల్ బాడీస్ క్రింద, ఇతరత్రా సెపరేట్‌గా వున్నాయి తెలంగాణాలోపరిస్థితివేరు ఫస్టునుండి టెన్త్‌వరకువున్నాయి; పంచాయతీ,జిల్లా

పరిషత్తులు వున్నాయి. ఎడ్జిస్టింగ్‌గా ఇవన్నీ సెపరేట్ కాలేదు. సెపరేట్ కావాలన్నప్పుడు ఏమేమి చేయ్యాలనే విషయంకూడా వుంటుంది. ఆఫిషియల్‌గా ప్రస్తుతం ఒకే వింగ్ క్రింద అవి కొనసాగుతున్నాయి....

SRI S. JAIPAL REDDY : Sir, the confusion appears to have been worst confonunded after has been reposted for answer.

డాక్టర్ మనోహర్ : ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయ ఎభేదాలు రేకెత్తే విధంగా ప్రస్తావించడం మంచిదికాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలుగా, అభిప్రాయ భేదాలు రేకెత్తేవిధంగా ప్రస్తావించకండి

శ్రీ ఎం. జయరాములు : మొదట అళ్వారుదాసుగారు సెపరేట్‌గా లేవన్నట్లుగా చెప్పారు. ఇప్పుడు యీ మంత్రిగారు ఆంధ్రలో సెపరేట్ చేశారుగాని, తెలంగాణాలో ఆవిధ గా చెయ్యలేదని చెబుతున్నారు. మూడు సంవత్సరాలైంది- మహబూబ్‌నగర్ జిల్లాలో, వనపర్తి తాలూకాలో ఎన్నో వేరు చేశారు. ఎకామొడేషన్ లేక ఇతర వసతులు లేక చాలా బాధలు పడుతున్నారు. ఇది ప్రభుత్వానికి తెలియకుండా ఎట్లా జరిగింది? వేరు చేయబడిన స్కూల్సుకు, ఎకామొడేషన్, స్టాఫ్ మొదలైనవన్నీ కలుగచేస్తారా?

(At this stage, the Minister of State, Sri S. Alwar Das rose to answer)

SRI S. JAIPAL REDDY : Sir, we have two Ministers and two sets of answers.

(laghter)

శ్రీ కె. కేశవరావు : మినిస్ట్రీ ఒకటే. ఫైలు ఒకే అధికారినుండి వస్తుంది. ఇక్కడ ప్రశ్న ఆంధ్ర, తెలంగాణా అని కాదు? హైస్కూల్సు ఒకే డి.ఇ.ఒ క్రింద వున్నాయి, సెపరేట్ చేసినట్లయితే-వసతులన్నీ సెపరేట్‌గా ఇవ్వవలసి ఉంటుంది. దేనికి ఏ విధమైన ఎఫ్యార్వల్ ఇవ్వవలసివుంటుంది. యీ ఎలిమెంటరీ క్లాసులను పై క్లాసులనుండి సెపరేట్‌చేసి, విడిగా ఎఫ్యార్వల్ ఇవ్వాలా, ఇస్తే యీ ఎకామొడేషన్ ఇతర వసతులగురించి ఏమి చెయ్యాలి యీ మొదలైన విషయాలన్నీ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఎక్కడయితే వారంతట వారు సెపరేట్ చేసి నడుపుతున్నారో అక్కడ ఆ బిల్డింగ్సుకు కిరాయి ఎవరివ్వాలి అనే ప్రశ్నకూడా వుంది. ఐతే, ప్రస్తుతం గౌరవ సభ్యులు అడిగిన సమస్యమాత్రం లేదని చెబుతున్నాను. ఈ విషయాలన్నీ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని మనవిచేస్తున్నాను.

శ్రీ ఏం. శ్రీనివాసరావు : స్కూలు బిల్డింగ్సు కన్స్ట్రక్షన్ కార్పొరేషన్‌ద్వారా యీ ప్రైమరీ స్కూల్సు ఎక్కడయితే సెపరేట్ చేశారో అక్కడ బిల్డింగ్సు కట్టించే ఏర్పాటుచేస్తారా ?

శ్రీ కె. కేశవరావు : చేస్తాం.

శ్రీ వీరారెడ్డి : ఉన్నత పాఠశాలలనుండి యీ ప్రైమరీ స్కూల్సు ఎన్ని యీ విధంగా సెపరేట్ చేయబడ్డాయి ?

శ్రీ కె. కేశవరావు : అఫిషియల్‌గా వేరు చెయ్యబడలేదు. వారంతట వారుగా చేసుకున్నప్పుడు, ఎకామొడేషన్ ఇతర వసతులుగురించి ఏమి చెయ్యాలనేది ఆలోచిస్తున్నాం. అఫీషియల్‌గా గవర్నమెంటు సెపరేట్ చెయ్యడమన్న విషయం పైనలైజ్ కాలేదు.

శ్రీ గౌతు లచ్చన్న : మంత్రిగారు ఏది చెప్పినప్పటికి చూస్తున్నాం, చేస్తున్నాం అంటున్నారు. ఎప్పటినుంచి చేస్తారనేది అట్లా ఉంచి ఎన్నాళ్ళుగా చూస్తున్నారో చెప్పగలరా ? జూనులో మిడ్-టరం ఎన్నికల లోపలనైనా చూడడం పూర్తి అవుతుందా ? 9 40 a. m.

శ్రీ కె. కేశవరావు : ఏదైనా చూడనిదే చేయలేము. చేయడానికి చూస్తున్నాం. అందరూ కోపరేటివ్ చేస్తే తొందరలోనే చూడడం, చేయడం కూడా పూర్తిఅవుతుంది.

శ్రీ గౌతు లచ్చన్న : ఇన్నాళ్ళ క్రిందట ప్రారంభమైనది చూడడం అనేది ? జూనులో మిడ్ టరం ఎన్నికల లోపలనైనా చూడడం పూర్తి అవుతుందా ? ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భావ సిల్వర్‌జూబిలీ ఇటీవల జరుపుకున్నాం. ప్రైమరీ స్కూల్సు సిల్వర్‌జూబిలీ పూర్తిఅయేట్లు లేదు. ఆంధ్ర, తెలంగాణా అని కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రైమరీ స్కూల్సు ఒకే వద్ధతిలోనే చేసేట్లు జూనులోపల చూస్తారా ?

శ్రీ కె. కేశవరావు : ఎన్నికలు ఉన్నా లేకపోయినా వీలునుబట్టి త్వరగా చేస్తాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి, నాలుగైదు క్లాసులు హైస్కూల్సునుంచి తీసి చాలా కాలం క్రిందటే సమితులకు ఎటాచ్ చేసారు. సపరేట్ ఐన వాటికి వేరే బిల్డింగ్స్ కాని ఫర్నిచరుకాని లేకుండా ఉంటున్నాయి. తీసుకువెళ్ళి ఎటాచ్ చేయడం మాత్రం జరిగింది. ఈవిధంగా పిల్లలను పెట్టి చదువు చెబుతున్నాం అనడంకంటె బిల్డింగ్సు, ఫర్నిచరు పొర్తివైడ్ చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదన చేస్తారా ?

శ్రీ కె. కేశవరావు : గౌరవ సభ్యులు అర్థం చేసుకోలేదు, బిల్డింగ్స్‌లోనే ఉన్నారు. ఫర్నిచరు లేదని కాదు. జనరల్‌గా ఉన్న కండిషన్సు బాగా లేవంటే

అది వేరే విషయం. అది జనరల్‌గా ఆలోచించవలసిన విషయం స్కూల్స్ బిల్డింగ్స్ కార్పొరేషనుద్వారా కట్టించాలని గౌరన నభ్యులు చెప్పారు. అది జనరల్ పాలసీ

SRI S. JAIPAL REDDY : Sir, the purpose of postponing the question is completely defeated.

(Interruptions)

MR. DEPUTY SPEAKER : I have not allowed you. Iam going to the next question.

SRI S. JAIPAL Reddy : What is the answer to my question. It was not answered.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీకు కావలసిన సమాధానం రావాలంటే కష్టం.

SRI S. JAIPAL REDDY : Sir, you know that the question was originally postponed because the information given at that time was both inadequate and incorrect. Now, the same position continues. The very purpose of postponing is completely failed.

SRI K. KESAVA RAO: Sir, I will try to explain. The question was (a) Whether it is a fact that the Government have separated Primary Schools from High Schools. The correct information is 'No' . If it is inadequate, tell me what is inadequate. Secondly, Whether the separated Primary Schools have been provided with building and teaching staff? ' . The answer is 'they are not separa ted on any administrative ground. But there could arise a situation where the primary schools are existing under the same administrative control in the same building in which case the buildings are inadequate. None the less we are looking at them. This is the correct position.

SRI S. JAIPAL REDDY : Sir. in the first place, it is not correct to say that the primary schools have not been seperated from zilla Parishad High Schools. They have not only been separated out of the administrative control but have also been shifted from zilla Parishad to Panchayat Samithis Therefore, - this separation was total, legal and formal. Therefore the answer given to (a) is wrong.

MR. DEPUTY SPEAKER : If the answer given is wrong, you have got other modes by which you can bring in.

SHORT NOTICE QUESTIONS

60-A

PERMISSION TO THE KISANS OF NELLORE AND CHITTOOR DISTRICTS TO SELL THEIR PADDY TO OTHER STATES

S.N Q.No. 9556-U : Sri N. Sobhanadreeswara Rao (Vuyyur): Will the Minister for Labour and Civil Supplies be pleased to state :

నిర్ణీతమైన రుసుము చెల్లించిన మీదట ఆ దరఖాస్తులను తమ పాఠశాలకు పంపుకున్నట్లయితే అటువంటివారి నుండి తగిన ధ్రువపత్రాన్ని కూడా తీసుకొని పరీక్షకు వెళ్ళడానికి అనుమతి యివ్వాలని ఆదేశాలు యిచ్చినారు. పరీక్ష ఫీజులు చెల్లించిన దరఖాస్తులను సకాలంలో కమీషనర్ ఆఫీసుకు పంపుకున్నవారికి ఒక సంవత్సరం చదువు నష్టం కలుగకుండా ఉండడానికి యిటువంటి వారి నుంచి ధ్రువపత్రం తీసుకొని పరీక్షలకు హాజరు కావడానికి అనుమతించవలసిందిగా జిల్లా విద్యాధికారులకు ఫోనోగ్రాములు టెలిగ్రాముల ద్వారా యిదివరకే ఆదేశాలు యిచ్చినాము. కమీషనర్ జారీ చేసిన ఈ క్రింది ప్రకటన మార్చి 19వ తేదీన దినపత్రికలో ప్రచురించినాము. ఆల్ ఇండియా రేడియో వారు కూడా ప్రసారం చేసినారు. మార్చి 19వ తేదీన 10వ తరగతికి హాజరయ్యే ప్రయివేటు అభ్యర్థులకు హాలు టిక్కెట్లు తగినంత ముందుగా బట్వాడా చేశారు. అయితే హాలు టిక్కెట్లు ముట్టనట్లుగా కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారు. అందుకు సంబంధించిన పాఠశాల ద్వారా సరియైన రుసుం చెల్లించి దరఖాస్తులు పంపుకున్న అభ్యర్థులు వద్ద హాలు టిక్కెట్లు లేనప్పుడు అటువంటి వారి దగ్గర నుంచి ధృవపత్రాలను తీసుకొని పరీక్షకు హాజరు కావడానికి అనుమతించవలసిందిగా చీఫ్ సూపరింటెండ్లకు ఆదేశాలు జారీ అయినాయి. యీ ఆదేశాలు పాటించవలసిందిగా అభ్యర్థులెవరికి యిబ్బంది లేకుండా చూడవలసిందిగాను పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్లను మరొకసారి తెలిపినాము. పరీక్షలు యెటువంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నాయి.

శ్రీ ఎం. ఓంకార్ : ఒకవేళ హాలు టిక్కట్లు అందకపోయినా రుసుము కట్టిన విద్యార్థులు తమకు హాలుటిక్కట్లు అందలేదని పస్తే వారి దగ్గరనుంచి ధృవ పత్రం తీసుకొని పరీక్షలలో కూర్చోవడానికి అనుమతి యిచ్చేటటువంటి నిర్ణయం చేసినందుకు సంతోషం. కాని అదే సమయంలో వారి దృష్టికి తీసుకువస్తున్నాను. మొదటిది వారేమన్నారంటే ఒకరి హాలు టిక్కట్టు యింకొకరికి పోలేదని అన్నారు. వారికి సంబంధించిన వారితో సహా చర్చలు వినిపించినాను. వారు వారికి దరఖాస్తులు పెట్టుకొని ఉన్నారు. పైగా వారు చేసినటువంటి స్టేట్ మెంట్ ప్రకారం చాలామందికి హాలు టిక్కట్లు ముట్ట లేదు. ముట్టనివారిని అందరినీ పరీక్షకు కూర్చోవడానికి అవకాశం యిస్తున్నారు. కాని పరీక్షా ఫలితాలు వెల్లడించేప్పుడు ఒక ప్రమాదం జరగబోతుంది. అదేమిటంటే నేను ఫీజు కట్టి ఉన్నాను "నాకు హాలుటిక్కట్టు అందలేదు. పరీక్షకు వచ్చి కూర్చుంటాను. పరీక్ష వ్రాస్తాను. నా హాలుటిక్కట్టు యేదో నాకు తెలియదు. కాని నా హాలు టిక్కట్టు యింతకు ముందే ముద్రించబడింది. అది యెవరిదగ్గరికో పోతుంది. అక్కడ నేను వ్రాసిన వ్రాతకు యీనాడు, రేపు జరుగుతున్న అవకతవకలు, యీ పరీక్ష నావ్రాతపత్రాన్ని తీసుకొనిపోయి యింకొకరికి పేరు వచ్చినానికి

తగిలిస్తారు. అప్పుడేమో యీ ఫలితం యింకొకరికి పోతుంది తప్ప నాకురాదు. మామూలుగా హాలుటిక్కట్స్ ఉన్నప్పుడే ఆనంబర్లు క్రింద మీద చేసి ఒకరికొకరికి మార్చివేసి మార్కులు అవకతవకలు చేయడం సర్వ సామాన్యంగా జరుగుతున్నప్పుడు హాలుటిక్కట్లు లేకుండా కూర్చున్నటువంటి యీ పరిస్థితులలో యీ అవకతవకలు యింకా యెక్కువ అయ్యే అవకాశాలుఉన్నాయి. అవి జరగకుండా యెటువంటి చర్యలు తీసుకుంటారో నిర్దిష్టంగా చెప్పండి. తర్వాత దానిని గురించి పత్రికలద్వారా, రేడియోలద్వారా ప్రసారం చేయండి.

శ్రీ ఎన్. ఆల్వార్‌దాస్ : గౌరవనీయులైన సభ్యులకు 3,75,000మంది పిల్లలు యీ 10వ తరగతి పరీక్షకు వెడుతున్న విషయం తెలుసు. స్టేట్ మొత్తంమీద దూర ప్రదేశాలలో యీసెంటర్స్ ఉన్నాయి. అందువల్ల కొన్ని యిబ్బందులు ఉండవచ్చును. ఇంత పెద్దయెత్తున చేస్తున్నప్పుడు ఒకరి హాలుటిక్కట్టు మరొకరికి అందలేదని చెప్పలేదు. కాని ఆ విధంగా అందినట్లు మాకు ఫిర్యాదులేదు. ఓంకార్‌గారు చెప్పినట్లు అందులో అవకతవకలు జరగకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని మా డిపార్టుమెంటుకు ఆదేశాలుయిస్తామని, అటువంటిజాగ్రత్త తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(2) LOCK OUT OF CHIRALA COOPERATIVE SPINNING MILLS THROWING 800 WORKERS OUT OF EMPLOYMENT

శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల) : అధ్యక్షా, చీరాల కోపరేటివ్ స్పిన్నింగు 10-50 a. m.
మిల్లు 1963లో జవహర్‌లాల్ నెహ్రూగారు శంకుస్థాపన చేశారు. అది మొదట 48లక్షల పెట్టుబడితో ఏర్పడింది. దానిలో 800మంది కార్మికులు పనిచేస్తున్నారు. దురదృష్టవశాత్తు మిగిలిన స్పిన్నింగులతోబాటు ఈ మిల్లు లాభాలను ఆర్జిస్తూ, ఇప్పుడిది నష్టముతో నడుస్తున్నది. నష్టము మొత్తము 90లక్షలు దాకా వుండడం హాశ్చార్యపడం. ఇలాంటి పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రభుత్వానికి ఎన్నో అవకాశాలున్నప్పటికీ ఏమీ పట్టించుకోక, విస్మరించడం జరుగుచున్నది. కార్మికుల వేతనాలు చెల్లించడం, ఎలెక్ట్రిసిటీ బిల్లులు కట్టకపోవడంవల్ల ఫీజులు తీసివేయడం జరుగుచున్నది. మిల్లుకు నష్టము వాటిల్లడమేకాకుండా, పర్తి ఆమ్మేవాళ్ళు ముందుకు రావడంలేదు. గౌరవ సభ్యులు అయిన వారిలో ఒకరు 1 1/2 లక్షల విలువగల ప్రతి కొనుగోలుచేసి ఇంతవరకు ఆ డబ్బు యివ్వలేని విషయం వాస్తవము. ప్రస్తుతమున్న మానేజింగ్ డైరెక్టరు రాధాకుమార్ మిల్లు ఓనర్సుపైన ఎట్టి శ్రద్ధ తీసుకోకుండా, కార్మిక వర్గాన్ని రెండుగా చీల్చి, ఒక వర్గాన్ని చేతిలో పెట్టుకొని, యింకో వర్గానికి వ్యతిరేకంగా పర్యవర్తిస్తూ, వారిమీద దుష్ట చర్యలు తీసుకొంటున్నారు. అక్కడ కార్మికులలో అశాంతి ప్రబలింది. ఏదయినా, 2-2-82న ఒక అగ్రిమెంటులో ఎంటర్ అయ్యారు. అయితే ఆ అగ్రిమెంటుకు భిన్నంగా వ్యవహరిస్తూ, దానిని అమలుచేయకుండా, కార్మికులను ఏడిపించుచున్నందువల్ల, కార్మికులు సమ్మె చేశారు.

రాధాకుమార్ గత చరిత్ర ఏమిటంటే ఇలాగే సెంట్రల్ గవర్నమెంటు వారు వారి యొక్క స్కీము ప్రకారం రిపేట్రియేట్స్‌ని ఇక్కడకు పంపితే మిల్లులో వారితో ఒరిజినల్‌గా 1300 కదుళ్ళతో ఏర్పడింది. దానిక్రింది సెంట్రల్ గవర్నమెంటు 50 లక్షలు యిచ్చారు. 25 వేల కదుళ్ళు ఏర్పాటుచేయాలని చేస్తే ఆ 50 లక్షలు తన స్వంత భవనానికిగాను కాంపౌండువాల్ కట్టుటకు 18 లక్షలు ఒకేసారి, టీసి, 15లక్షలకు ఇన్‌ఫీరియర్ కాటన్ వెరయిటీ కొన్నారు. ఏ ఉద్దేశముతోనైతే సెంట్రల్ గవర్నమెంటువారు 50లక్షలు యిచ్చారో ఆ ఉద్దేశము నెరవేరకపోగా నష్టమువచ్చింది. ఆ ఎం.డి.ని బదిలి చేశారు. మరల మూడు నెలలలో ఆయన అక్కడకు రావడం జరిగింది. అతను రావడంతో అక్కడున్న కార్మికులు ఎవరయితే ఈ విషయాలు అన్నీ బయట చెబుతున్నారో వాళ్ళమీద కక్షపహించి, వర్కులోడు సరిగ్గాలేదని, స్టాండర్డ్ వర్కులోడు చూపినప్పటికి డబ్బులు కట్‌చేయడం జరుగుచున్నది. మిల్లును సరియైన కండిషన్‌లో పెట్టకపోవడంవల్ల, వర్కులోడు తగ్గుతున్నది. 20 రు. లు మొదలు రు.100లు వరకు కట్ చేశారు. ఈవిషయంలో తమకు కాగితాలుపంపిస్తాను. అక్కడున్న కార్మికులు మార్చి 7వతేదీన స్ట్రయిక్ నోటీసు యిచ్చారు. అదిఆసరాగా తీసుకొని 15రోజులు వెయిట్ చేయకుండా పోలీసును రప్పించి 144 సెక్షన్ ప్రకటించారు. మిల్ లే ఆఫ్ ప్రకటించారు. వేజ్ యివ్వకుండా. ఇంచుమించు లాకౌట్ చేశారు. ఇది చేసిన సందర్భముగా కార్మికుల సంఘాలు మాత్రమే జోక్యము చేసుకోకుండా ఎవరికైతే అన్యాయము జరిగిందో వారికి 100రు.లు వేజ్ తగ్గిపోయింది. కార్మికులు నిరాహారదీక్ష పూనారు. వారు చెప్పింది ఏమిటంటే 15 రోజులు గడువు లేకుండా, పాటించకుండా వున్నారు. చట్టానికి విరుద్ధంగా స్ట్రయిక్ నోటీసు యిచ్చారని: దానిని ఖాతరుచేయకుండా ఇంతవరకు పరిష్కారము చేయలేదు: ముఖ్యంగా కోరేది ఏమిటంటే ఇంతవరకు కట్‌చేసిన అమౌంట్ యివ్వాలని, 10వ తేదీ లోపల జీతాలు చెల్లించాలని, 1981 సంవత్సరానికి బోనస్ అడ్వాన్సు ముందుగా చెల్లించాలని కోరినారు. వారి కోరికలు సమంజసమైన కోరికలు. ఎం. డి.ని అక్కడవుంచి వీటిని విచారణచేస్తే, కార్మికులకు అన్యాయము జరుగుతుంది. అందువల్ల అతనిని మార్చి, జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసినచో వారికి న్యాయంజరుగుతుంది. 5-4-81న బై ఎలక్షన్ సందర్భములో అక్కడి కార్మికులకు, కమిషనర్ ఆఫ్ లేబరు సెలవు దినంగా వేజ్ యిచ్చారు. దాన్నికూడా అమలుపరచలేదు. దానిని కార్మికులు అడుగుతూ వున్నారు. ప్రస్తుతంగల మిల్లులోని లోపాలను నెట్ రైజ్ చేసి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి (నిడుమాలు): అధ్యక్షా, వీరాల కోపరేటివ్‌స్పిన్నింగ్ మిల్లు సంస్థలో 800మంది కార్మికులున్నారు. అక్కడున్న ఎం. డి. కార్మికులమీద అన్యాయాలు, ఆక్రమాలు, దోపిడీలు చేస్తున్నందున వాటిని నేను ప్రభుత్వ దృష్టికి

తీసుకొని వస్తున్నాను. ఇంతవరకు కార్మికులకు వేతనాలు యివ్వలేదు. వర్కు-లోడు సరిగ్గా లేదని కొందరికి రు. 100 కట్‌చేశారు. అక్కడి మేనేజింగ్ డైరెక్టరు కార్మికులపై కక్షసాధింపుచర్యలకు పూనుకొన్నాడు. దఖ్ఖుదుర్వినియోగంచేస్తున్నాడు ఆ ఎం.డి అతనిని వెంటనే అక్కడనుండి బదిలిచేసి విచారణజరిపితేగాని కార్మికులకు న్యాయము జరగదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వము వెంటనే జోక్యము చేసుకొని తక్షణ చర్య గైకొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ జి. వెంకటస్వామి : అధ్యక్షా, చీరాల మిల్లులో కొత్త మిషనరీని పెట్టడం వల్ల దానియొక్క వర్కు-లోడు పాయింట్స్ 4/5, 5/5 6.5, 7.5 ఈ వర్కు-లోడు పెరుగుతూ, తరువాత పర్మనెంట్ మేము ఈ వర్కు-లోడు పని చేయటానికి సిద్ధంగా లేమని మేనేజిమెంటు వారికి తెలిపారు. అప్పటినుండి మానేజిమెంటు వారు వారి జీతాలనుండి కట్‌చేయడం ప్రారంభించింది. రు. 15ల నుండి 18 రు.ల వరకు తగ్గించారు. దానితరువాత కార్మికులు నోటీసు యిచ్చారు. స్టాండర్డ్ డవున్ చేశారు. 10-3-82 నుండి కార్మికులు స్ట్రయిక్ ప్రారంభించారు. 12-3-82నుండి మానేజిమెంట్ వేజేస్ లేకుండా లేఆఫ్ చేయటకు తీర్మానించింది. అక్కడ 825 కార్మికులు పనిచేస్తున్నారు. ఆక్కడున్న అసిస్టెంటు లేబరు కమిషనర్‌ను మీటింగునకు పిలిచి మాట్లాడితే మానేజిమెంటు వినలేదు. వీరప్పగారు ఇక్కడున్నారు. వారితో ప్రయత్నించమని కోరినాము. మొదట ఒకరు హంగర్ స్ట్రయిక్ చేయగా వారిని అరెస్టు చేశారు. తరువాత కోటేశ్వరరావు అనునతను హంగర్‌స్ట్రయిక్ ప్రారంభించారు. తరువాత యింకొకరు వచ్చారు. 31వ తేదీన అడిషనల్ లేబర్ కమీషనర్‌ను హైదరాబాదుకు మీటింగునకు రమ్మని చెప్పారు. ఇపుడు మానేజిమెంటు డెడక్ట్‌చేసిన అమౌంటును యిచ్చుటకు సిద్ధపడ్డారు. యీ జఫ్ఫీమిల్లులోని కార్మికులకు వర్కు-లోడ్ పెరిగినమాట వాస్తవమే. ఆ వర్కు-లోడ్‌ను తగ్గించేవరకూ పనులలోనికి రామని స్పష్టంగా తెలపటం జరిగింది. ఈ విషయంలో ఎడిషనల్ లేబర్ కమిషనర్‌మీటింగు ఏర్పాటు చేసారు. అందులో ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం విశ్వాసంతో ఉంది.

శ్రీమతి జి. ధనసూర్యావతి : ఈ కార్మికులు నిత్యావసరవస్తువుల సరఫరా 11-00 a
సరిగాలేక వాటికి ధరలు పెరిగిపోయి చాలా బాధపడుతున్నారు. అందువల్ల, యీ కార్మికులకు వెంటనే బైములో బోనస్ చెల్లించేటట్లుగానూ, వారికి వర్కు-లోడు తగ్గే టట్లుగాను చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను-

ఒక గౌరవసభ్యుడు : ఇపుడు ఆ డిడక్షన్స్ ఏవైతే ఉన్నాయో అవియిప్పించే ఏర్పాటు కార్మికులకు మంత్రిగారు ఏర్పాటుచేయాలి. అంతే కాకుండా ఆ మిల్లులోని మెషనరీలో లోపం ఉన్నంతవరకూ వర్కు-లోడ్ ప్రకారం రావడం అసంభవం.

అందువల్ల కొత్తగా ఒక వర్కులోడ్ స్టాండర్డ్ ఏర్పాటుచేయాలి తరువాత 12వ తేదీ నుండి లే ఆఫ్ విత్‌డ్రా వేతన్ అంచే చాలా అన్యాయం. ఆ పీరియడ్‌కు పేజెస్ యివ్వాలి. అట్లాగే విక్టిమైజేషన్ కూడా కార్మికులమీద ఉండకూడదు. ఆ మిల్లులో మేనేజింగ్ డైరెక్టరు ఉన్నంతవరకూ విక్టిమైజేషన్ ఉంటుంది. అందువల అక్కడ యిప్పుడు ఉన్న మేనేజింగ్ డైరెక్టరును మార్చడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి : ఇపుడు మంత్రి వీరప్పగారు యీ సభలోనేఉన్నారు. వారితో గౌరవసభ్యులు మాట్లాడి యీ విషయంలో సెటిల్‌మెంటు చేసుకోవచ్చును. నేను జరగబోయే ఇన్‌ఫర్‌మేషన్ ఏమి చెప్పగలుగుతానూ తరువాత వర్కులోడు మిల్లులో వర్కులోడు పెరిగినమాట వాస్తవమే. ఎందుచేతనంచే యీ మిల్లులో కొత్త మెషనరి రావడంవల్ల ఆ వర్కులోడు పెరిగింది. ఈ విషయంలో వర్కులోడు స్టాండర్డ్ నిర్ణయించుకోవడానికి యూనియన్‌వారు, మేనేజ్‌మెంటువారు ఒక అగ్రిమెంటుకు రావలసి ఉంటుంది. అట్లా ఆ ఎగ్రిమెంటు యీ నెల 30వ తేదీన చేసుకుంటారని నాకు విశ్వాసం ఉంది. ఇక పేజెస్‌కు సంబంధించి మేనేజిమెంటుకు యూనియన్‌కు యిచవరకు అగ్రిమెంటు అయింది. లే ఆఫ్ విషయంలోనూ మిగతా అన్ని విషయాలలోనూ కూడా 30వ తేదీన ఒక నిర్ణయం తీసుకుంటారని అనుకోవచ్చును.

(3) STRIKE BY THE STUDENTS OF I. T Is.

శ్రీ కె. సత్యనారాయణ : అధ్యక్షా, యీ ఇండస్ట్రియల్ ట్రయినింగు ఇనిస్టిట్యూటు విద్యార్థుల ఇన్‌డెఫినెటు స్ట్రయిక్ అయిన తరువాత యీ విషయంలో ఒక కేంద్రీకృత విధానం ప్రవేశపెట్టిన తరువాత ఆ విద్యార్థులకు అనుమానం రావడం దానిమీద వారు స్ట్రయిక్‌చేయడం దానిమీద మంత్రి జనార్దనరెడ్డిగారితో విద్యార్థి సంఘాలకు సంప్రదింపులు జరిపినందువల్ల వారు సంతృప్తిపడిన తరువాత విద్యార్థుల ఇన్‌డెఫినెట్ స్ట్రయిక్‌ను విరమించడం జరిగింది.

శ్రీ పి. జనార్దనరెడ్డి : ఈ విషయంలో విధానపరిషత్ సభ్యులు మహేంద్ర గారితో మాట్లాడడం విద్యార్థివాయకులతో చర్చలు జరిపిన తరువాత యీ సమస్యమీద స్ట్రయిక్‌ను విరమించడం జరిగిందని యీ సభకు తెలియజేస్తున్నాను.

ANNOUNCEMENT

Re : Resignation of Sri N. Bhaskar Rao M. L. A. from Congress (I) Party.

MR. DEPUTY SPEAKER : I have received a letter from Sri N. Bhaskara Rao. M.L.A., stating that he has resigned from the Congress-I party and that he wants to sit in the House as an independent member. This is for the information of the House.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

(1) Landing of 12 Fishermen from Burma, at the Sea Coast of Repalli, Guntur.

SRI C. JAGANNADHA RAO : The Collector, Guntur has reported to the State Government and also the Government of India that on 17-1-82 four Burmese fishermen were noticed by Indian fisherman of Rajukalva of Guntur district floating on an improvised craft in Bay of Bengal and crying for help. Our fishermen rescued them and brought them to the Repalle Police Station. Another batch of eight Burmese fishermen were washed ashore on 19-1-82 and they were rescued by the villagers and brought to Repalle Police Station, and all the 12 fishermen are now under the protection of Repalle Police Station.

Repatriation of these fishermen cannot be done without the orders of the Government of India in consultation with the Burmese Embassy. The State Government have therfore addressed the Government of India in the matter on 11-3-82 for issuing necessary final orders for the repatriation of these fishermen. The personal particulars of these fishermen viz., Name Place of Residence, Police Station, sub-Division, District to which they belong, date of sailing from Burma, and the adress of the owner of the boat etc., which are required by the Government of India, have also been obtained from the Dy. I. G of Police (Intelligence), and they were also sent to the Government of India for issue of final orders for their repatriation. The final orders of the Government of India are awaited. As soon as they are received from the Government of India, these fishermen will be repatriated to the Burmese Embassy. The matter is being pursued with Government of India.

In the circumstances, it is not correct to say that no steps have been taken so far for their repatriation to their mother land.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) : అధ్యక్షా, యీ ఫిషర్‌మెన్ జాన్యువరి 18వ తేదీన నలుగురు, జాన్యువరి 19వ తేదీన 8 మంది మొత్తం 12 మంది రేపల్లె తా లూకా తీరాన సముద్రపు ఒడ్డున వారు మన జాలర్లకు దొరికారు. దానిమీద ఆక్రోడ ఉన్న ప్రజలు ఆ జాలర్లను తీసుకువచ్చి పోలీసులకు అప్పజెప్పడం జరిగింది. ఆ జాలర్లు సముద్రంలో 49 రోజులు ఉండి వారి నావలలోవచ్చి చేపలు తినడం జరిగింది. వారు ఎంతో దుఃఖంతో ఉన్నారు. వారు బ్రోకెన్ ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు. ఇప్పటికే 8,4 నెలలునుంచి సముద్రంలో ఉన్నవారి గురించి, మన ప్రభుత్వ మెంటు చేతులలో వైర్‌లెస్ మరియూ ఇతర విధములైన ఆధునిక పరికరాలు ఉన్నాయి కాబట్టి, ఇతర దేశాలవారికి ఫోనుచేసి వారి స్థావరాలకు వారిని చేర్చ

వచ్చును. ఈనెల 18వ తేదికి వారు మన రాష్ట్రంలో కనపడినపుడు–లాంగ్‌అయిన వారిని తీసుకువచ్చి పోలీసు కష్టడీలోపెట్టి అప్పుడే రెండు నెలలు దాటిపోతున్నది. ఇట్లా మన రాష్ట్రంలో, మన దేశంలో ఇతర దేశాల జాలర్లను ఉంచుకుంటే మన రాష్ట్రమ్, మన దేశము పెర్సిస్టేజి ఏమి అవుతుంది? ఈ జాలర్లు వారి సంసారముల గురించి పిల్లలగురించి చాలా బెంగతోఉండి ఏడుస్తూ ఉన్నారు. కాబట్టి వెంటనే మన రాష్ట్రప్రభుత్వము ఈ జాలర్లు వారి దేశానికి వెళ్ళే ఏర్పాటు చేయాలని ఆ విధంగా మన రాష్ట్రం, దేశంపెర్సిస్టేజి కాపాడాలని ఉపముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

11-10 a.m. శ్రీ సి. జగన్నాధరావు: అధ్యక్షా, ఇది రెండుదేశాలమధ్య సమస్య. దీని పైన భారత ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పక్షాన చెప్పడం జరిగింది. వారి మధ్య సంభాషణలు జరుగుతున్నాయి. వైర్‌లెస్‌ద్వారా కాదు. స్పెషల్ మెసెంజర్‌ద్వారా చెప్పడం జరిగింది. లొందరలో చర్య తీసుకొంటాము, రిపాట్రియేషన్‌కు ఒక పద్ధతివున్నది. ఆ పద్ధతి ప్రకారంగా చేయవలసిన అవసరం వున్నదని వారు చేస్తారని మనవి చేస్తున్నాను. లొందరగా రిపాట్రియేషన్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఇ. సుబ్బారావు: వారికి తిండిపెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. లయన్స్‌క్లబ్ వారు కొంతకాలం పెట్టారు. వీరియొక్క పొసెక్షన్ ఎవరు తీసుకోవాలి. వీరికి తిండి ఎట్లా పెట్టాలి అనే సమస్య ఏర్పడింది. కలెక్టరుగారు రిపోర్టు చేశారు అంటున్నారు. తిండికోసం ఏమైనా శాంక్షన్‌చేశారా? ఎప్పుడు శాంక్షన్ చేశారు ఆటువంటిది ఏమిలేదని పోలీసు స్టేషన్‌కు వెడితే సర్కిల్ ఇనస్పెక్టర్ చెప్పారు మొన్ననే వెళ్ళాను పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్ రూ. 2000 హెడ్‌లోన్ కడతాన అని చెప్పారు. ఇన్ని రోజులనుంచి తిండికోసం బట్ట కోసం అవస్థ పడుతున్నారు రోశయ్యగారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక జత బట్టలు ఇచ్చారు. ఒక జత ఎన్ని రోజులు వస్తాయి? ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత గవర్నమెంటుమీ వున్నది. It is an appeal to our Deputy Chief Minister.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: ఇప్పటికి రెండు నెలలు గడిచిపోయింది. సెంట్రల్ గవర్నమెంట్ ఆంబసీ పాకిస్తాన్‌లో వున్నదా, అమెరికాలోవున్నదా? ఎంతదూరం టెలిఫోన్ చేసుకోవచ్చు. వీరి అవస్థలు చూస్తూ పోయినట్లయితే వీరి అవస్థల పోయినప్పుడు వారి అవస్థకూడా తెలిపిఉంటే బాగా ఉండేది. లేకపోతే ప్రభుత్వ పీక్ చేయండి.

శ్రీ సి. జగన్నాధరావు: నా విషయం వారు తెలిచ్చారుగాని వారి ఆ[illegible] తోచటంలేదు. రెండు దేశాలమధ్య ఉన్న సమస్య. రిపాట్రియేషన్ [illegible] పక్షులకు తెలుసు. వారికి భోజన వసతి [illegible] రాష్ట్రప్రభుత్వం చేస్తుంది. రెవెన్యూ డిపార్టుమెం

చేస్తుంది. చేయనిపక్షంలో ఇప్పుడే మాట్లాడి చర్య తీసుకుంటాను అని మనవి చేస్తున్నాను.

(2) Non Payment of Rebate due to Weauers' Cooperatives

శ్రీ ఎ. వీరప్ప : అధ్యక్షా, 1979-80, 1980-81 సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రాథమిక చేనేత కార్మికుల సహకారసంఘాలు అనుమతించిన రిబేటు సర్టిఫికేటు క్లెయిములను సహాయ డైరెక్టర్లు నర్మిలు ఆఫీసర్లు పరిశీలించి చేనేత, జవుళి పరిశ్రమల శాఖ డైరెక్టరుకు చెల్లింపు నిమిత్తం సిఫార్సు చేసి పంపారు. సంఘాలలో పనిచేస్తున్న మగ్గాల సంఖ్యలోను, పూర్వపు ఉత్పత్తి వివరాలలోను మంజూరు అయిన పరపతి పరిమితి, సహకార కేంద్ర బ్యాంకులనుండి తీసుకొన్న రుణాలతోను పోల్చిచూసినపుడు అవి ఆసహజంగా ఉన్నట్లు బయల్పడినందున తాను అప్పుడప్పుడుఇచ్చిన మార్గదర్శక సూత్రాల సహాయంతో సంఘంలో రిబేటు క్లెయిములను తనిఖీచేసి వాటిని తిరిగి దాఖలుచేయవలసినదిగా చేనేత, జవుళి పరిశ్రమల శాఖ డైరెక్టరు సహాయ డైరెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. నర్మిలు అధికార్లు చేసిన తుది సిఫార్సుల ఆధారంగా చేనేత, జవుళి పరిశ్రమల శాఖ డైరెక్టరు పంపిన సవరించబడిన క్లెయిముల ఆధారంగా ప్రభుత్వం 1979-80 సంవత్సరానికిగాను పూర్తి పరిష్కారం క్రింద ప్రభుత్వం రూ. 89.50 లక్షల మొత్తం విడుదలచేసింది. ఇదే విధంగా 1980-81 సంవత్సరానికి సర్కిలుఅధికార్లు అంతిమంగా రూ. 108.00 లక్షలు సిఫార్సుచేయగా చేనేత, జవుళి పరిశ్రమలశాఖ డైరెక్టరు కూడా ఆ మొత్తం విడుదల చేయాలని సిఫార్సు చేశారు. ఇందులో ఇంతవరకు పాక్షికచెల్లింపుగా రూ. 81.00లక్షల మొత్తం విడుదల చేయబడింది. మిగిలిన మొత్తం 1982-83 సంవత్సరంలో విడుదల చేయబడుతుంది. రిబేటు క్లెయిములకు సంబంధించి తమ వాటా విడుదల చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కూడ కోరడం జరిగింది.

2. గుంటూరు జిల్లాకు సంబంధించినంతవరకు ప్రాథమిక చేనేత కార్మికుల సహకారసంఘాలు వరునగా 1979-80, 1980-81, సంవత్సరాలకు రూ. 85.84 లక్షలు, రూ. 86.53 లక్షల మొత్తాలను క్లెయిము చేశాయి. క్లెయిములను పరిశీలించిన మీదట సంబంధించిన చేనేత, జవుళిపరిశ్రమలశాఖ సహాయడైరెక్టర్లు రిబేటుమూలంగా అయిన పైకాన్ని చెల్లించేందుకు రూ. 14 48లక్షలు, రూ. 16.60 లక్షలు విడుదల చేయవలసిందిగా సిఫార్సు చేశారు. 1979-80 సంవత్సరానికి రూ. 14.48 లక్షలు విడుదలచేయబడింది. 1980-81 సంవత్సరానికి పాక్షిక చెల్లింపుగా రూ. 4.70 లక్షలుకూడా విడుదల చేయబడింది.

3. సంఘాలకు ఆర్థిక సహాయం అందచేసేటందుకుగాను వాటా మూలధనం పెట్టుబడుల రూపంలో 1980-81, 1981-82 సంవత్సరాలకుగాను ఈక్రింది మొత్తాలను ప్రభుత్వం ఇచ్చింది.

సంవత్సరం	మొత్తం
1980-81	140.08 లక్షలు
1981-82	88.78 లక్షలు

పై సహాయంతో, 1981-82 సంవత్సరంలో సంఘాలు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీఫైనాన్సు పథకం క్రింద రూ. 788.00 లక్షల మేరకు అధిక రొక్కపు పరపతిని పొందగలిగాయి. ఇందు మూలంగా ఎక్కువ మంది చేనేతకార్మికులకు ఉద్యోగావకాశాలు ఎక్కువ ఉత్పత్తి పొందడానికి వీలౌతుంది.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) : అధ్యక్షా, వారుచెప్పిన విషయాలు మీ ముందు ఉన్నాయి. నేను మరల చెప్పనక్కరలేదు ఇక్కడ రెండు ప్రధానమైన విషయాలు మన దృష్టిలో ఉండవలసి వున్నది. 1979-80లో రు. 199 లక్షల క్లెయిమ్స్‌ను మొత్తం ఎ.డి.సి. రికమెండ్‌చేశారు. 1980-81లో రు. 181 లక్షలు రాష్ట్రం మొత్తంమీద క్లెయిమ్స్ ఎ.డి.సి. రికమెండ్ చేసి హండ్‌లూమ్ డైరెక్టరేట్‌కు వచ్చినాయి. ఈ రిబేట్ విషయం తమకు తెలుసు. కేంద్రప్రభుత్వం 50వంతులు యిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తనకు నేరుగా ఉన్న వనరులలో పేదలు గిరిజనులు, హరిజనులు వెనుకబడిన వర్గాలకు సేవచేస్తున్నాము అని చెపుతున్న ఈ ప్రభుత్వం తనకు ఉన్న పైనాన్సియల్ వనరులలో రు.50లక్షలకు మించిపెట్టలేముఅనేనిర్ణయానికి వచ్చి ఆశాఖకు సంబంధించిన మంత్రిగారికికూడతెలియకుండా సెక్రటేరియట్ లెవెల్‌లో నిర్ణయం తీసుకొని రాష్ట్రహండ్‌లూమ్ డైరక్టరేట్‌కు దీనిని తగ్గించండి, యింతకు మించి యివ్వడానికి వీలులేదని, దీనికి అనుగుణ్యంగా ఎ. డి. సి. లను పిలిచి వ్యవహరించమని డైరెక్షన్ యివ్వడం, ఆ విధంగా డైరెక్టర్ ఎ. డి సిస్ ఆందనీ హైదరాబాద్ నగరానికి పిలవడం, వారందరితో కూర్చుని అంతకు ముందు వారు యిచ్చిన క్లెయిమ్స్ నన్నిటిని డెకాయించి ఈ క్లెయిమ్స్ ఈ రకంగా వ్రాయించడం జరిగింది. మంత్రిగారు వారి డిపార్ట్‌మెంట్ యిచ్చిన సమాధానం చెపుతున్నారు. వారికి ఈ విషయాలు తెలియవని కాదు. హండ్‌లూమ్ వీవర్స్ సొసైటీస్, వారి పెండ్లెమ్స్ గౌరవనీయులైన వీరప్పగారికి తెలుసు. మొదటఎ.డి.సిస్ 199 లక్షల రూపాయల క్లెయిమ్స్ 79-80లో చేశారు. సెక్రటేరియట్ నుంచి వచ్చిన ఒత్తిడి ఫలితంగా డైరెక్టర్ వ్రాయమంటే రు. 80లక్షలకు వ్రా రు. 60-61కి తు. 149 లక్షల రూపాయల క్లెయిమ్స్‌కు సెక్రటేరియట్ ఒత్తిడి ఫలితంగా రు. 98 లక్షలకు వారు సంతకాలు పెట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వున్నదా? మంత్రివర్గం పెత్తనం చేస్తున్నదా? రాష్ట్రంలో బురోక్రసి రూలింగ్ చేస్తున్నదా? మంత్రివర్గం అధికారం చేస్తున్నదా? అది ప్రధానమైన విషయం దీనిఫలితం ఏమిటి? ఈనాడు రెండు కోట్ల రూపాయలు రెండు సంవత్సరాలలో యివ్వవలసిన రిబేట్ మొత్తం అర్బిట్రరిగా, ఏపక్షంగా కత్తిరించడంవల్ల యివ్వాళ సొసైటీలకు క్రెడిట్ లిమిట్స్ తగ్గిపోయినాయి. పరపతి తగ్గిపోయింది. సొసైటీస్ మూతపడుతున్న స్థితి వస్తున్నది. రిజర్వ్‌బ్యాంక్ 8కోట్ల రూపాయలు క్రెడిట్ యిస్తూ ఉంటే ఈఐకాయిలన్నీ ఈ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం తగ్గించినందువల్ల ఆరుకోట్ల రూపాయలకు మించి యివ్వడానికి వీలులేదని చెప్పారు. సొసైటీలకు ఉన్న పరపతి అవకాశాన్ని పోగొడు

తున్నామనేది గుర్తించాలి. ఒకసారి ప్రకటించారు. అమ్ముకొన్నారు. మూడు సంవత్సరాల తరువాత యిది కాదు క్లెయిమ్, యింతే యిస్తాము అని ప్రభుత్వం చెబుతున్నది అంటే చాల ఆశ్చర్యకరమైన విషయం. ఇది చాలా అన్యాయమైన విషయం. రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరికి సంబంధించిన విషయం. దాదాపు 1500 సొసైటీలకు సంబంధించి లక్షల మంది చేనేతకార్మికులకు ముడిపడి ఉన్న ప్రధానమైన విషయం అని మనవి చేస్తున్నాను. సెక్రటేరియట్ అధికారులు చేస్తున్న వాదనను వల్లించడం మంచిదికాదు. ఉత్పత్తి అనహజంగా వస్తున్నది, ఈ రిబేట్ క్లెయిమ్స్ సరైనవి కావు అని చెపుతున్నారు. నేను కొన్ని ఉదాహరణలు ఇస్తాను. పండిచం సొసైటీ డిపార్టుమెంట్ చేత మాన్ చేయబడుతున్నది. సొసైటీ బోర్డు వున్నప్పటికీ ఒక డెవలప్‌మెంటు ఆఫీసర్ డి.ఆర్ లెవెల్‌లోవున్న ముఖ్యమైన ఉద్యోగి ఉన్నాడు. వాళ్ళ క్లెయిమ్స్ రు. 8,78,000లు 80-81 సంపత్సరానికి అయితే రు. 2,25,000లకు కత్తిరించారు. ఏరకంగా కత్తిరించారు అని అడుగుతున్నాను. ఒక ప్రధానమైన ఉద్యోగి అక్కడ మాన్‌చేస్తున్నారు. బోర్డు కాదు. ఎవరో వ్యక్తులు మానిప్యులేట్ చేశారు అనుకోడానికి వీలులేదు. డిపార్టుమెంట్ ఉద్యోగి అక్కడ మాన్ చేస్తున్నప్పుడు రు. 8,78,000 క్లెయిమ్‌చేస్తే రు.2,25,000 యిస్తామని చెపుతున్నారు. భట్టిప్రోలు సొసైటి రెండులక్షల రూపాయలకుపైగా క్లెయిమ్ 11-20 a. m.
చేస్తే అందులో లక్ష రూపాయలు కట్ చేశారు. ఈ విధంగా చేస్తే సొసైటీలు ఎట్లా నడవాలి? ఈ సొసైటీలనన్నింటిని మూసెయ్యడానికే ప్రభుత్వం నిర్ణయించుకుందా? అని నేను అడుగుతున్నాను. సమాజంలో అత్యంతబలహీనమైన పేదవర్గానికి చెందిన వారు చేనేత కార్మికులు. వారికి సహాయకారిగా వుండవలసింపోయి, యిటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు తీసుకువస్తున్నది ప్రభుత్వం, ఇంతకుముందు మంత్రిగా వున్న శ్రీ. నాగేశ్వరరావు గారిని అడిగితే వారేమన్నారంటే — యీ విషయాలు నాకు తెలియవు అన్నారు. ఆర్థిక పరిస్థితులవలన యీ విధంగా చేసినట్లు అధికారులు అంటున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని వారికి న్యాయంచేయడానికి తిరిగి ఆలోచిస్తామని అప్పటి మంత్రిగారు అన్నారు. ఇప్పుడు మంత్రిగారు—యిదంతా అయిపోయింది, అని చేతులు కడిగేసుకుంటే లాభంలేదు. ఇది రెండుకోట్లకు సంబంధించిన విషయం. దీనిని పునఃపరిశీలించమని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

ఇంక, రిబేటు విషయంలో-మన ప్రక్కనున్న ఏమిళనాడు రాష్ట్రం నాలుగున్నర కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నది. అలాగే కేరళలో-వారికి రెండు లక్షల మగ్గాలు మాత్రమే వున్నాయి; మనవద్ద ఆరు లక్షలు వున్నాయి; రెండుకోట్ల రూపాయలు రిబేటు వారు సంపాదించుకుంటున్నారు. సగం మాచింగ్ గ్రాంటు కేంద్రప్రభుత్వం ఇస్తున్నది. దానినికూడా సంపాదించుకుని పరిస్థితి మనరాష్ట్రంలో కనబడడంలేదు. ఈ రిబేటు ఇవ్వడంలో డిపార్టుమెంటల్ అథారిటీస్ చాలా డిస్క్రిమినేషన్ చూపిస్తున్నారు. ఇంతకుముందు అన్ని సొసైటీలకు ఇచ్చేవారు, అయిదులక్షల

రూపాయలు వ్యాపారంచేసే సొసైటీలకు మాత్రమే అన్నారు. మేమంతా దానిపై ఆందోళనచేస్తే, మూడు లక్షలు అన్నారు; తిరిగి ఆందోళనచేస్తే-ఆనాడు పుంత్రిగావున్న నాగేశ్వరరావుగారు సంక్రాంతి-జనవరి పదవతేదీనాడు-లక్ష రూపాయలు వ్యాపారం చేస్తున్న అన్ని సొసైటీలకు రిబేటు ఇస్తామని ప్రకటించారు. ఆ ప్రకటనకు అనుగుణంగా చేనేత సొసైటీలు అమ్మకాలు సాగించాయి. ఈనాడు అధికారులు-దానికి సంబంధించి జి.ఓ. ఏమీ లేదు; మంత్రిగారి మాటలకు విలువలేదు మేము పట్టించుకోము-అంటున్నారు. రేపు సంవత్సరాది వస్తున్నది. యీ సంవత్సరానికి, యీ రెండురోజులు రిబేటు ఇవ్వకపోతే. తిరిగి దసరావరకు రిబేటుకు అవకాశం లేదు ఆనాడు లక్ష రూపాయలు వ్యాపారంచేసే సొసైటీలకు ఇస్తామని ఇస్తామని మంత్రిగారు చేసిన వాగ్దానాన్ని ఉల్లంఘిస్తూ ఈనాడు డిపార్టుమెంటు వ్యవరిస్తున్నది. అంటువంటివి నూటికి 80 సొసైటీలున్నాయి. వీకర్ సెక్షన్సు. అందులోను వీకర్ సొసైటీస్ విషయంలో శాఖాధికారులు, ప్రభుత్వం వైఖరి ఇదేవిధంగావుంటే ఇది ఎంతో ప్రమాదానికి దారితీస్తుందని నేను చెబుతున్నాను. ఈనాడు ప్రభుత్వశాఖపై ఎంత ఖర్చు పెడుతున్నారు? దండగమారి స్కీముపై ఎంతఖర్చు పెడుతున్నారు? చేనేత కార్మికులకు మూడిగా యివ్వవలసిన రిబేటు విషయంలో ఇలాంటి విచక్షణ, కత్తిరింపులు ఎందుకు చేస్తున్నారు? సెక్రెటరీల ఇష్టాయిష్టాలపైన, దయాదాక్షిణ్యాలపైన చేనేత కార్మికులు బ్రతకడం న్యాయంకాదు. సరియైన వైఖరి, సరియైన నిర్ణయాలు తీసుకోవలసిందిగా, చేనేత కార్మికులకు న్యాయం చేకూర్చవలసిందిగా నేను ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. వీరప్ప : అధ్యక్షా రిబేటులో అపకతవకలు వున్నవాటికి సంబంధించి కత్తిరింపు జరిగిందిగాని, మొత్తంగా కాదని నా సమాధానంలో నేను చెప్పడం జరిగింది. న్యాయమైన పద్ధతిలో జరగలేదని సభ్యులు అన్నారు. ఆ ప్రకారంగా, వున్న పద్ధతిని పట్టించుకోకుండా, తగ్గించాలని తగ్గించిన వాటిని తప్పకుండా తిరిగి పరిశీలించి, వారికి రావలసిన మొత్తాలను యివ్వడానికి మేము ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

అట్లాగే, రిబేటు విషయంలో-లక్ష రూపాయలకుపైన వ్యాపారం చేస్తున్న సొసైటీలకు యిస్తామని ఇదివరకువున్న మంత్రిగారు వాగ్దానం చేశారని సభ్యులు అంటున్నారు. ఆ విషయం మేము పరిశీలించాము. గతాన్ని గురించి చెప్పలేనుగాని, యీ 25,26 తేదీలలో యిచ్చే రిబేటు విషయంలో-యీ లక్ష రూపాయలకు పైబడి చేసే సొసైటీలనుకూడా పరిగణనలోనికి తీసుకుని రిబేటు చెల్లించడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను: ఈ విషయం నేను మన ఆర్థికమంత్రిగారి అనుమతితోనే చెబుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ : రేపు 25,26 తేదీల-సంవత్సరాదికి-మీరిచ్చే రెండు లక్ష రూపాయలకుపైన వ్యాపారంచేస్తున్న అన్ని సొసైటీలకూ వర్తిస్తుందా ?

శ్రీ ఎ. వీరప్ప : అవును, ఈ ఎనౌన్స్‌మెంటు యీ 25,26 తేదీలకు మాత్రమే పరిమితం.

(Sri C. N. Reddy in the Chair)

(3) Attack of mosquito bite (Domakatu) for the Paddy Crop in Bhongiri.

వ్యవసాయశాఖామంత్రి :

శ్రీ సిహెచ్. వెంకట్రావు : అధ్యక్షా నల్గొండజిల్లా, భువనగిరి తాలూకాలో 1981-82 రబీ కాలంలో 4858 హెక్టార్లలోని వరి పంటకు దోమకాటు సోకింది. అందులో 3838 హెక్టార్లలో ఇ.టి.ఎల్. స్థాయిపైన దోమకాటువల్ల నష్టం వాటిల్లింది. ఇందులో 3604 హెక్టార్లలో మందుచల్లాము. నల్గొండ జిల్లా మెట్ట ప్రాంతాలలో మామూలుగా దోమకాటు సోకదు. ఈ రుతువులో సరిహద్దు జిల్లాలైన వరంగల్లు, ఖమ్మంలనుండి ఈ తెలుగు ప్రాకినట్లున్నది భువనగిరి తాలూకాలో రబీ పైర్లకు ఆశించే చీడలు, తెగుళ్ళ గురించి శాఖీయవిస్తరణ ఏజన్సీ జాగ్రత్తగా గమనిస్తున్నది. అయినప్పటికీ అసాధారణమైన ఈతెలుగుసోకడం ఆశ్చర్యకరంగా ఉన్నది. రబీ కాలంలో ఉష్ణోగ్రత 30 సెంటిగ్రేడుకు మించడంలో ఈ తెగులు బాగా ప్రబలింది. ఈ తెగులును గమనించబడిన వెంటనే ఈ శాఖ సస్య సంరక్షక చర్యలు బాగా తీసుకొన్నది. ఈ విషయంలో రైతులనుండి విన్నపాలు అందినచోట్లా, అంత నప్పుడల్లా ఈ శాఖ యుద్ధప్రాతిపదికమీద ఈక్రింది చర్యలు తీసుకొన్నది. 11-30 a. m.

(i) ఈ కార్యక్రమం క్రింద నల్గొండ జిల్లాకు రూ. 4.85 లక్షలు కేటాయించారు. ఆ తరువాత మరొకసారి భువనగిరికి రూ. 45,000 కేటాయించారు. ఎకరా ఓక్కంటికి నిర్వహణ ఖర్చులకోసం రూ. 6/-లు పురుగుమందుల కోసం రూ. 18/లు ఈవిధంగా సబ్సిడీ నిమిత్తం మొత్తం రూ. 35,300/లు ఖర్చయింది.

(ii) రైతులు పురుగుమందులకొనుగోలు కోసం స్వల్పకాలిక రుణాల క్రింద ఈ జిల్లాకు రూ. 2లక్షలు మంజూరుచేశారు. ఎకరా ఒక్కంటికి రూ. 140/చొప్పున స్వల్పకాలిక రుణాల క్రింద పురుగుమందులు సరఫరాచేశారు. ఇందుకోసం లోగడ నిర్ణయించిన పరిమితులను సడలించారు. భువనగిరి తాలూకాకు కేటాయించిన రూ. 42,000 రూ. 29,250 ఖర్చయింది.

(iii) పురుగు మందుల కొనుగోలు కోసం ఈ జిల్లాకు మొదట సమకూర్చిన రూ. 1.00లక్షకు ఆదనంగా మరి రూ. రూ. 2,00 లక్షలు కేటాయించారు. నష్టంలేని లాభంలేని ప్రాతిపదికపై శాఖీయ గోదాములద్వారా, ఇతరఏజెన్సీలద్వారా సరిపడినన్ని

పురుగుమందులు సరఫరా చేశారు. భువనగిరి తాలూకా గురించి ఇతర ప్రాంతాల నుండి బిపెచ్‌సి 10 శాతాన్ని మళ్ళించారు.

(iv) మెట్ట సేద్య పథకంపంటి అన్నివనరులనుండి సన్నద్ధతణ సామగ్రిని సమీకరించారు. గుంటూరు, పశ్చిమగోదావరిజిల్లాల నుండి డస్టర్లు, కృష్ణా జిల్లా నుండి స్ప్రేయర్లను సేకరించారు.

ప్రకటిత గ్రామపంచాయతీలు స్ప్రేయర్లను కొనుగోలు చేసేటట్లుగా చూడమని జిల్లాకలెక్టరును కోరారు. దీనికి జిల్లా గ్రామీణాభివృద్ధి ఎజెన్సీ, ఇతర ఏజెన్సీలు సబ్సిడీగా ఇస్తాయి. ఆర్థికపరిస్థితి బాగా ఉన్న ఆ ప్రకటిత పంచాయతీలలోకూడా ఆదే విధమైన ఏర్పాట్లు చేయమని కూడా కోరాము

అత్యవసరపరిస్థితి దృష్ట్యా 1981-82 బడ్జెటు కేటాయింపునకు పైబడి పురుగు మందులను కొనుగోలు చేయమని జిల్లా ఇన్‌ఛార్జి సీనియర్ సంయుక్త వ్యవసాయ డైరెక్టరుకు, జిల్లా వ్యవసాయ డివూటీడైరెక్టరుకు ఆదేశాలు కూడా జారీ చేశారు. పైన వివరించిన పరిస్థితిదృష్ట్యా, నల్లగొండజిల్లా, భువనగిరి తాలూకాలో చీడలను, తెగుళ్ళను ఆరికట్టడానికి రైతులకు నష్టం కలుగకుండా చేయడానికి శాఖ అవసరమైన దంతా చేస్తున్నది.

శ్రీ పి. జనార్దనరెడ్డి : కరీంనగర్ మెదక్ జిల్లాల గురించి మేము స్పెసిఫిక్‌గా చెప్పాం. ముఖ్యమంత్రిగారు కరీంనగర్ వచ్చినప్పుడు రైతులందరూ చెప్పారు. వారు కూడా చూసారు. హెల్త్ మినిష్టర్‌గారు సిద్ధిపేట పోయి పది గ్రామాలు తిరిగి చూసారు. ఇప్పటికి, ముఖ్యమంత్రిగారు కాని హెల్త్‌మినిస్టరుగారు కాని రైతులకు ఏమీ చేయలేకపోయారు. ఇది చాలా విచారకరమైన విషయం. వైరవీంపల్ల కాని ముఖ్యమంత్రిగారికి హెల్తు మినిష్టరుగారికి చెప్పినప్పటికి ప్రయోజనం కలుగనందు వల్లనే ఇక్కడ తెచ్చాం. రైతులు ఏమిచేయాలి? ఉరి పెట్టుకోవాలి ఇక్కడ మా మిత్రులు అంటున్నారు. దీనికి ఏదైనా మార్గం ఉందా అని వ్యవసాయ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకరేకల్) : మంత్రిగారు నల్గొండ జిల్లాకు రెండు లక్షలు ఇచ్చామని భువనగిరి తాలూకాకు 40వేలు ఇచ్చామని మందులు కొట్టడానికి అంటూ చెప్పారు. మందులన్నీ ఆక్కడకొట్టడం జరిగింది ఒక తూరి కాదు, రెండుమూడుతూర్లు కొట్టడం కూడా జరిగింది. మూడు సంవత్సరాలుగా ఆక్కడ కరువు ఉంటున్నది. పంటలు లేవు. ఈ సంవత్సరం కొద్దో గొప్పో వర్షాలు పడితే కొంచెం పంట ఎస్తుందని ఆశిస్తున్న తరుణంలో ఒకసారి నాలుగైదు రోజుల్లో ఈ తెగులు వచ్చి అంతా నాశనమైనది. ప్రాజెక్టుల క్రింద కాదు, బావులక్రింద ఎంతో

వ్యయప్రయాసలకు ఓర్చి, ఎకరానికి రు. 800లు కరెంటుబిల్లు కట్టి, చేసినసేద్యం మొత్తంపోయింది. నాలుగణాలుకాదు, పది పైసల పంటకూడా చేతికి వచ్చేపరిస్థితి లేదు. మంత్రిగారు మందులు చల్లుతున్నాం అంటున్నారు. అనలుచేనే మిగలలేదు, మందులు చల్లడం ఏమిటి? ఆ స్టేజి దాటిపోయింది. మందులు మూడు ఏఫాలు కొట్టినప్పటికి ప్రయోజనం కలుగలేదు. పంట పూర్తిగా పోయింది కనుక ఇప్పుడు రైతులను ఆదుకునే విషయం చూడాలి. కరెంటు బిల్లు రద్దుచేయండి, పచ్చే పంటకు ఉప్పులు ఇప్పించండి. ఇటువంటి సహాయకచర్యలు కావాలి కాని మందులు కొట్టడం అనేది ప్రస్తుతం కాదు. మందులు తీరో, ప్రభుత్వం తీరో కాని మందులు పనిచేయ లేదు. ఎడల్టరేషన్ ఉందేమో తెలీయదు. బిహెచ్‌సి 10శాతం, తరువాత కొరిట్సాలు, తరువాత నొవిక్రాస్, ఫరడాను అన్నీ కొట్టాం. దోమలు పోలేదు. పైరు మిగలలేదు. రైతులను ఆదుకోడం అంటే రివెన్యూ మంత్రిగారి అంశమేమో తెలియదు. ఏమైనా కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది కనుక రైతులను ఆదుకోవాలని కోరుకున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట్రావు (మైలవరము): తెలంగాణాలోనల్గొండ, వరంగల్లు, మహబూబునగర్, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో వచ్చిన తెగులు ఇది ఏ ఒక్క జిల్లాలోనూ కాదు. విస్తృతంగా ఎక్స్‌పాండ్ అయిపోతున్నది. ఇక్కడ అలవాటులేనందువల్ల రైతులుయాంటిసిపేట్ కూడా చేయలేదు. పడెగా వ్యాపించింది. ప్రభుత్వ దృష్టికి రాగానే తక్షణకర్తవ్యం ఉన్న పంటను రక్షించుకోడం, చేయ గలిగింది లేనప్పుడు సహాయక చర్యల విషయం వస్తుంది. ఈ ప్రాంతంలో డస్టర్స్, స్ప్రేయర్స్ షార్టేజి ఉంది.

నిన్న ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నం 11-40 a. m, తాలూకాలోని కొన్ని గ్రామాలు చూశాను. 17వ తారీఖున నల్గొండ జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడాను. అనధికారులతో మాట్లాడాను. అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము. ఇప్పటికే బాగా వ్యాప్తిచెందినది. వెంటనే సహాయచర్యలు తీసుకోలేకపోవుటవల్ల స్ప్రెడ్ అయినది. అవకాశము వున్నంతవరకు కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. ప్రభుత్వము తీసుకొనే చర్యలలో ఏమైనా లోపాలువుంటే గౌరవ సభ్యులు చెబితే చర్య తీసుకొంటాను. క్రాప్ ఎంత వండినది అనేది అజమాయిషి జరిగినతరువాత తరువాతి సహాయకచర్యలు తీసుకొన బడుతాయి. ఇది యిక్కడ 7,8 జిల్లాలలో వచ్చినది. ప్రభుత్వము తరపున తీసు కొనే చర్యలలో లోపాలువుంటే చెప్పమనండి. సరియైన ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తాను.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు: సహాయక చర్యలు తీసుకొంటున్నాము ఆరంభిం చారు మంత్రిగారు. ఎన్నిసార్లు మందులు కొట్టినా దోమ చావడములేదు అంటు న్నారు రాఘవరెడ్డిగారు. అది దోమల తప్పా? లేక మందులలోని కల్తీయా?

శ్రీ సిహెచ్. వెంకటరావు : అన్నిచోట్ల వున్నట్లుగానే ఈ మందులోకూడ కల్తీ వుండవచ్చును. దోమకాటును కంట్రోల్ చేయడానికి ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకొంటున్నది. ఒకేసారి కాదు.

శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిర్) : గత 3 సంవత్సరాలనుంచి కరువు కాటకాలతో అవస్థపడుతున్న ఈ మెట్ట ప్రాంతాలలో ఈ నెల 9వ తేదీ ప్రాంతములో దోమతెగులు వచ్చింది. ఇక్కడ అంతా వ్యవసాయము బావులక్రింద జరుగుతుంది. సహాయము చేసినట్లుగా మంత్రిగారు ఏవో అంకెలు చెప్పారు కాని ఐ. ఎమ్. ఏస్. లోన్స్‌కూడ లెక్కలోకి తీసుకొని మంత్రిగారు చెప్పినట్లువుంది. దీనికి ప్రత్యేకముగా ఏమీ ఇవ్వలేదు. 17వ తేదీన గోడౌన్స్‌నుంచి 100 సంచులు బిహెచ్‌సి ఇచ్చారు. ఎకరానికి రండు సంచులచొప్పున అది 200 ఎకరాలకు సరిపోయేది యిచ్చారు. భువనగిరి తాలూకాలో 4000 ఎకరాలు ఈ దోమతెగులు స్ప్రెడ్ అయిందిఅన్నారు. 100 సంచులు బిహెచ్‌సి 10 పెర్సంటు ఎంతభాగము కవర్ చేస్తుందో చూడండి. పంటకోసము రైతులేకాదు సిసి బ్యాంక్స్, ఎల్.ఎమ్.బి.లు ఎదురుచూస్తున్నాయి. 9వ తేదీన స్ప్రెడ్ అయితే 18వ తేదీకి మాకు ఈ బిహెచ్‌సి 100 సంచులు వచ్చాయి. దానితో మా దగ్గర అంతా పూర్తిగా నాశనమైపోయింది. వైదరాబాదు జిల్లాకుకూడ స్ప్రెడ్ అయినట్లు కలెక్టరు చెప్పారు. ఇది మొత్తము తెలంగాణా సమస్య అయింది. ముందుగానే ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవాలి. పంట పోతే మిగతా చర్యలు వస్తాయి అన్నారు. మా దగ్గర బావులక్రింద సాగు కమక రెమిషన్ వుండదు. క్రాప్ ఫెయిల్యూర్ కనుక రఖం ఆపుచేస్తామని రెవెన్యూ మంత్రిగారు అంటారు. రైతులు ఒకవైపు పంటపోయి బాధపడుతున్నారు. రెండవవైపు వసూళ్ళు. సి.సి. బ్యాంక్ వసూళ్ళు వాయిదావేయించాలి. సహకార సంఘాల అప్పులు వాయిదా వేయాలి. కరెంటు బిల్లుల పేమెంటు వాయిదా వేయాలి. పశువుల గ్రాసమునకు కూడ యిబ్బంది ఏర్పడుతుంది మాదగ్గర బెరువులక్రింద ఒక్క ఎకరముకూడ కాస్తు కాలేదు. అంతా బావులక్రిందనే కాస్తు అయినది. దోమతెగులు స్ప్రెడ్ అయిన ప్రాంతాలలోని రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను. ఆర్థికమంత్రిగారు కూడా యిక్కడే వున్నారు. ఈమంత్రిగారు ఇనీషియేటివ్ తీసికొని స్పష్టమైన హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యామ్‌పేట) : వరంగల్లుజిల్లాలో ఒక లక్ష ఎకరాలు సాగుచేశారు. దోమకాటు గత సంవత్సరం వచ్చినది. దానికి మందులు కొను క్కొంటున్నారు. రీసెర్చి డిపార్టుమెంటు చేస్తున్నది ఏమిటి? ఇది వచ్చినప్పుడు ఎవ్వరూ రక్షించలేని పరిస్థితిలో వున్నారు. కాంగ్రెస్ ఐ లో ఆవినీతి పెరిగినట్లుగా మందులలో కల్తీ పెరిగింది. ఎన్ని మందులు చల్లినా పురుగులు చావడములేదు. నల్గొండజిల్లాలలో వచ్చిన 8 రోజులకు వరంగల్లుజిల్లాకు స్ప్రెడ్ అయినది. ఇది

తెలంగాణా జిల్లాలకే పరిమితమైనది అనుకోకూడదు. గత 2 సంవత్సరాలనుంచి వస్తున్నది. రీసెర్చి డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది? మందులు కొట్టి కొట్టి చిరాకు వేస్తున్నది. మందులు ఏమీ పనిచేయడములేదు. సబ్సిడీ యిచ్చాము అన్నారు. ఏమందు కొనుక్కోవాలనేది ప్రభుత్వము నష్టయి చేస్తున్నదా? కరెంటు ఛార్జీలు రద్దు చేయాలి. మంత్రిగారు కాబినెట్‌కి నోట్ పంపించి కరెంటు ఛార్జెస్ విషయంలోను, అప్పుల విషయములోను చర్య తీసుకోకపోతే రైతులు దెబ్బ తింటారు.

శ్రీ జి. మోహన్‌రెడ్డి (నల్గొండ): నల్గొండజిల్లాలో దోమకాటుతో పంట అంతా సర్వనాశనమైపోయింది. నరసింహారెడ్డిగారు చెప్పినట్లు అధికారుల లోపాలవల్లకూడ కొంత నష్టము జరిగింది. రైతులు ఏమీ చేయలేని పరిస్థితిలో పడ్డారు. మందు కొట్టగా కొట్టగా దోమలు బాగా బలిసిపోయినాయి. జిల్లా మొత్తము దెబ్బతిన్నది. కరెంటు 11-50 a.m.
ఛార్జెస్ మాఫీ చేయాలి. కో ఆపరేటివ్ లోన్స్ వాయిదా వేయాలని, విత్తనాలు నష్టయి చేయాలని, పశువులమేత నష్టయి చేయాలని కోరుతున్నాను. నా నియోజక వర్గములో కనకల్లు, చందనపల్లి, అంబాజిపల్లి, ఉరుమిట్ల మొదలైన గ్రామాలను తిరిగి చూశాను. రైతులు పస్తులువుంటూ చాలా బాధలు పడుతున్నారు. వారికి తినటానికి తిండిగింజలు లేవు. వ్యవసాయశాఖామంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి గుజరాత్, తమిళనాడు ప్రభుత్వాలు చేస్తున్న మాదిరి పంట నష్టపోయిన వారికి ఎకరానికి 500, 800 రూపాయలు సహాయంచేసి విద్యుచ్ఛక్తి బిల్లు మాఫీచేసి వారిని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వరదారెడ్డి (జనగామ్): అధ్యక్షా, దాదాపు మూడు సంవత్సరముల నుండి దోమకాటు వ్యాధి ప్రబలివుంది. వరంగల్లులో, నర్సంపేటలో, పాకాలలో, ములుగులో ఈ వ్యాధి వ్యాపించింది. యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటేతప్ప రైతాంగం ఆ దెబ్బనుండి కోలుకోలేదు. ఇంతవరకూ మందులు చల్లలేదు. తొందరగా దీనిని అరికట్టకపోతే రైతాంగానికి తిండిగింజలుకూడా ఉండవు. ఎకరానికి రెండు వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతాంగం తీవ్రంగా నష్టపడుతున్నది. ఈ దోమకాటువల్ల పంట దెబ్బతినడమేకాకుండా పశుగ్రాసంకూడా కరువవుతున్నది. ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుని సత్వరమే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సిద్ధయ్య (చెరియాల): వరంగల్లుజిల్లాలోని చెరియాల తాలూకా నా నియోజకవర్గంలోనిది. ఈమధ్య నేను మూడు రోజులపాటు ఆ ప్రాంతంలో పర్యటించాను. దాదాపు 60 గ్రామాలలో దోమకాటు సంభవించి తొంభయిపాళ్ళు పంట పూర్తిగా నాశనమైపోయింది. పోయిన సంవత్సరం వానలు విత్తనంపల్ల దోమకాటు

వ్యాధి వచ్చినా దానికి తగిన చర్యలు తీసుకోకుండా తిరిగి దానినే ప్రోత్సహించడం వల్ల ఈ నష్టం ఎక్కువ అయింది. తమను మోసంచేసినట్లు గ్రామాలలోని రైతులు భావిస్తున్నారు. గత సంవత్సరం హంస విత్తనం దోమకాటుకు గురి అయినప్పుడు వ్యవసాయశాఖవారు తగు జాగ్రత్తలు తీసుకోవలసివుంది. కాని వారు ఎలాటి చర్యలూ తీసుకోకుండా తిరిగి హంస విత్తనాన్నే ప్రోత్సహించారు.. ప్రాంతీయ విత్తనంలో ఫలితం తక్కువగా వుంటుందని నూటికి తొంబయిఆయిదు నుండి హంస విత్తనాన్నే వాడవలసిందని ప్రభుత్వం ప్రోత్సహించడంవల్ల అలా దానినే వాడారు. కాని ప్రభుత్వము వారికి మందులు సప్లయి చేయలేదు. రైతులు ఎకరానికి 1500 రూపాయలు ఖర్చుపెట్టి వారంరోజుల్లో పంట ఇంటికి వస్తుందన్న ఆనందంతోవుండగా దోమకాటు వచ్చి పంట పూర్తిగా నాశనమవటమేకాకుండా పశువులకు గడ్డికూడా లేకుండా పోయింది. రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. విద్యుచ్ఛక్తి బిల్లులు, అప్పులు మొదలైనవి వాయిదా వేయాలని మనవిచేస్తున్నాను. గత సంవత్సరం ఒకే చోట హంస విత్తనం, మరొక విత్తనం వేసినప్పుడు ఒక్క హంస విత్తనానికి మాత్రమే దోమకాటు సంభవించినప్పుడు వ్యవసాయశాఖవారు తిరిగి హంస విత్తనాన్నే ఎందుకు ప్రోత్సహించారో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి): అధ్యక్షా, తుంగతుర్తి తాలూకాలో బావులలో నీరు లేకుండాపోయింది. దానికి తోడు దోమకాటు దెబ్బ తగిలింది. తుంగతుర్తి గ్రామంలో ఎకరానికి నాలుగు బస్తాలుకూడా చేతికి రాని పరిస్థితివుంది నల్గొండజిల్లాకు లక్ష రూపాయలు ఇచ్చారని చెప్పారు కాని వ్యవసాయశాఖవారు మందులు సప్లయి చేయలేదు. చిలకుంట్ల గ్రామంలో తోట్ల శ్రీరాములు అనే రైతులు అప్పుల బాధలు భరించలేక ఉరి వేసుకుంటే ఇరుగుపొరుగువారు చూసి హాస్పిటల్‌లో చేర్చారు. దానినిబట్టి ఈ సమస్య ఎంత తీవ్రంగా వున్నదో అర్థం అవుతుంది. వుంచులు పంపిస్తున్నామన్నారు కాని ఆ మందులు మనుష్యులు త్రాగి చనిపోవడానికి పనికివస్తున్నాయి. రైతులు పంట చేతికిరాక చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక వారి అప్పులను వాయిదా వేయండి. విద్యుచ్ఛక్తి బిల్లులు వసూలు చేయకుండా ఆపండి. తిరిగి గింజలు కొనుక్కోడానికి అప్పులు మంజూరుచేయాలని మనవి చేస్తున్నాను. యుద్ధ ప్రాతిపదికపై కేంద్రాలు తెరచి, తిండిగింజలు, వసుగ్రాసం వెంటనే రైతాంగానికి అందించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట్రావు (మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ తెగులు ఎక్కువగానే వుంది. ఇవి బావులక్రింద సేద్యం ఎక్కువగా అయ్యే ప్రాంతాలలో ఎక్కువగా వుంది. స్వంత బావులక్రింద సేద్యం అయితే అది ఇరిగేషన్ క్రింద రాదు. అయినా రంగారెడ్డిజిల్లా కలెక్టరుతో నేను మాట్లాడాను.

ఏ స్థాయిలో ఎంత నష్టం జరిగిందనేది తెలుపవలసిందని చెప్పాను. ఆ వివరాలు వచ్చిన తరువాత రెవెన్యూ మంత్రిగారితో, ఆర్థిక మంత్రిగారితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. తక్షణ కర్తవ్యం వున్న పంటను ఎలా రక్షించుకోవాలన్నది మనం చూడాలి. పుందులువున్నా స్ప్రేలు లేవు. రెండు లక్షలు కొని అన్ని జిల్లాలకు పంపించటానికి ప్రయత్నిస్తున్నాము. అందులో కొంత డ్యామేజ్ జరిగిన మాట వాస్తవమే. ప్రభుత్వం దృష్టికి ముందుగా ఇది రాలేదు. వచ్చిన తరువాత వెంటనే కలెక్టర్ల అందరకూ ఆదేశాలు ఇచ్చాము. సమితి ఆఫీసెంటు డైరెక్టరుకు జీప్ ఇచ్చాము, నివారణకోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించాము. ఎక్కడైనా లోటుదాట్లువుంటే మా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాము. కలెక్టర్ల నుండి సమాచారం రాగానే ఆర్థికమంత్రిగారితో, రెవెన్యూ మంత్రిగారితో సంప్రదించి ఫోటో ఆఫ్ యాక్షన్ తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

12-00 noon

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : రెవెన్యూ మినిస్టరుగారు లేరు. ఆర్థిక మంత్రిగారు వ్యవసాయమంత్రిగారు వున్నారు. పంటలు మొత్తం సర్వనాశనం అయ్యాయి, ఏమి సహాయం చేస్తున్నారో చెప్పమనండి.

శ్రీ కె. నరసింహారెడ్డి : శిస్తు రిమిషను మెజర్సు తీసుకుంటామన్నారు. బావుల క్రింద శిస్తు ఏమి వుంటుంది ? ప్రత్యేకమైనటువంటి పరిస్థితి వచ్చింది. నార్మల్ కోర్సులో ఏనాడో పెట్టిన ఫామిన్ కోడ్సు తీసుకొని వర్తింపజేస్తామంటే ఎట్లా ? కొత్త నార్మ్స్ క్రియేట్ చేయాలి. బావులక్రింద శిస్తువుండదు గాబట్టి కొత్త నార్మ్స్ పెట్టి చర్య తీసుకొంటారా ?

శ్రీ సిహెచ్. వెంకటరావు : మనముందున్న తక్షణ కర్తవ్యం, వున్న పంటను ఎట్లా రక్షించాలనేది. ఇంకా నష్టపోకుండా చూడడం ఎట్లా సాధ్యమనేది ఆలోచించాలి. నష్టపోయిన రైతులకు ఏ విధంగా సహాయం చేయాలనేది ఎంత ఎక్స్‌టెంటు పోయిందనేది తెలసిన తరువాత సహాయం చేయడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : కలక్టర్లను ఆదేశించమనండి. బావులక్రింద వ్యవసాయానికి శిస్తు లేదు.

శ్రీ సిహెచ్. వెంకటరావు : ఇబ్రహీంపట్నములో ఐ డి ని వేశారు. డామేజి, 30 పర్సంటు, 20 పర్సంటు, 60 పర్సంటు, 70 పర్సంటు, టోటల్ డామేజి అయినవి వున్నవి. అయితే కొత్తగా బావులక్రింద సేధ్యం యీ సంవత్సరం జరిగింది.

శ్రీ కె. వరదారెడ్డి : వరంగల్ జిల్లాలో యిదివరకే వుంది.

చైర్మన్ : గత సంవత్సరం నష్టపోయారని చెబుతున్నారు.

శ్రీ సిహెచ్. వెంకటరావు : నల్లగొండ జిల్లాలో నెకండు కార్పొ తక్కువ వస్తుంది. ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వం స్టేజ్ ఆఫ్ ది మేటర్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : కలక్టర్సునుండి రిపోర్టు తెప్పించుమనండి, యీ సభ ముగిసేలోపల ఏమి సహాయం చేస్తున్నారో చెప్పుమనండి.

చైర్మన్ : ఆదేశాలు యిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ కె. వరదారెడ్డి : వరంగల్‌లో ఎంతవరకు సహాయం చేశారు?

శ్రీ సిహెచ్. వెంకటరావు : వరంగల్‌లో, కోస్తాజిల్లాల్లో నష్టం వచ్చినప్పుడు తక్షణ చర్యగా నష్టీడి యివ్వడం, వెస్టిసైడ్ ఇవ్వడం జరిగింది; కొంతమేరకు, బిలో 5 ఏకర్స్ వారికి నార్మల్ కోర్సులో జరిగింది. ఎక్స్‌ట్రార్డినరీ సిట్యుయేషను వచ్చినప్పుడు ఆదుకోవాలంటే Unless we receive the report from the Collector what can we do? కలక్టర్సుకు యినస్ట్రక్షన్సు ఇవ్వడం జరుగుతుంది. రంగారెడ్డిజిల్లా కలక్టరుకు మిగతా జిల్లా కలక్టర్సుకు ఆదేశాలు ఇచ్చి డామేజ్ ఎంత అయింపనేది తెలుసుకొన్న తరువాత ప్రభుత్వం తప్పకుండా ఆదుకొంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : రైతాంగానికి జీవన్మరణ సమస్యగా వుంది. కలక్టర్సు నుండి నష్టం ఎంత జరిగిందనేది రిపోర్టు తెప్పించి సభ ముగిసేలోపల మీరు చేయ బోయే సహాయం ఏమిటో చెప్పండి ఇంకా వారం రోజుల సైము వుంది. వివరాలు తెప్పించి రైతులకు సహాయం అందేటట్లు చేయండి. తమరు ఆదేశించండి అధ్యక్షా.

(జవాబు లేదు)

PAPERS LAID ON THE TABLE.

G. O. Rt.No. 2773, Home, dated 20-10-1981 and G.O. Rt.No. 3305, Home, dated 24-12-1981.

SRI KONA PRABHAKARA RAO : I beg to lay on the Table, on behalf of the Deputy. Chief Minister :

Under clause (6) of article 371-D of the Constitution of India, copies of G.O.Rt. No 2773, Home, dated 20-10-1981 and G.O.Rt. No 3305, Home dated 24-12-1981 containing the orders of Government annuling the following:-

1. Order of Andhra Pradesh Administrative Tribunal made on 30-9-1981 in RP No. 1621/81 and on 12-10-1981 in RMP No 105/81.

2. Order of Andhra Pradesh Administrative Tribunal dated 20-10-1981 in RMP No. 1080/81 in R.P No. 1621/81.

Notifications under the G.Os. containing amendments to the Motor Vehicles Rules, 1964.

SRI KONA PRABHAKARA RAO; I beg to lay on the Table, on behalf of the Deputy Chief Minister:

Under sub-section (3) of section 133 of Motor Vehicles Act, 1939, copies of the notifications issued under the following G.Os. containing amendments to the Motor Vehicles Rules, 1964.

(a) G.O.Ms.No.347, TR&B, dated 21-11-1981.

(b) G.O.MS.No.348, TR&B, dated 21-11-1981.

(c) G.O.Ms.No.349, TR&B, dated 21-11-1981.

(d) G.O.Ms.No.365, TR&B, doted 8-12-1981,

G.O-Ms.No.1127, End. dt. 28-9-1981

SRI KONA PRABHAKARA RAO: I beg to lay on the Table, on behelf of the Minister for Education:

a copy of G.O.Ms.No.1127, Edn. dt 28-9-1981 containing certain amendments relating to constitution of Library service for Zilla Grandhalaya Samsthas in the State and appointment of Librarians, as required under sub-section (3) of section 25 of Andhra Pradesh Public Libraries Act, 1960.

CHAIR MAN: Papers laid.

Second Annual Report and Accounts on the working of the Proddutur Milk Foods Limited.

SRI B. RAM DEV: I beg to lay on the Table:

a copy of the second Annual Report and Accounts on the working of the Proddutur Milk Foods Limited, together with the Auditor's Report of the Report of the Comptroller and Auditor General of India for the period ended 30-9-1980, as required under section 619 of the Companies Act, 1956.

CHAIR MAN: Paper laid.

శ్రీ బి. రామ్‌దేవ్ : దీనికి ఆలస్యం కావడానికి కారణాలు ఉన్నాయి. Comments of the Accountant General were given as early as 1-6-81 ఆది వచ్చిన తరువాత వారు పీర్సిందింగుకు ఇచ్చారు. అందుకు ఆలస్యం అయింది. Condonation may kindly be granted for presenting the reports which were delayed. 12-10 p. m.

PRESENTATION OF THE REPORTS OF THE COMMITTEE ON PUBLIC ACCOUNTS:

SRI M. OMKAR; Sir, I beg to present the following three reports of the Committee on Public Accounts:—

(1) the Eighth Report (Part.II) on Appropriation Accounts 1976–77, Finance Accounts 1976–77, Revenue Receipts 1976-77 and Report of the Comptroller and Auditor General of India for the year 1976-77 (Civil) ;

(ii) the Ninth Report (part.I) on Appropriation accounts 1977–78, Finance Accounts 1977-78, Revenue Receipts 1977-78 and Report of the Comptroller and Auditor General of India for the year 1977-78 (Civil) and.

(iii) the Tenth Report (Part.I) on Appropriation Accouns 1978-79, Finance Accounts 1978–79 Revenue Receipts 1978-79, and Report of the Comptroller and Auditor General of India for the year 1978-79 (Civil) .

CHAIR MAN: Reports presented.

PRESENTATION OF THE SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1981-82.

SRI KONA PRABHAKARA RAO: Sir, I beg to present the final batch of the Supplementary Estimates of Expenditure for 1981-82.

GOVERNMENT RESOLUTIONS;

re: nomination of the representatives of the State Legislature to Zonal Railway Users' Consultative Committees.

SRI M. MANIK RAO: Sir, I beg to move :

"That as the Southern Railway, Administration, Madras requested the State Government to communicate the name of the representative of the State Ligislature to serve on the reconstituted Zonal Railway Users' Consultative Committee of Southern Railway, Madras for the term ending 31-3-1984, the Assembly do recommend to the Government to Communicate to the General Manager, Southern Railway the name of one member elected by this Assembly to serve on the aforesaid Committee for the term ending 31-3-1984.

"That as the South Eastern Railway Administration requested the Government to Communicate the names of the representatives

of the State Legislature to serve on the reconstituted Zonal Railway Users' Consultative Committee of South Eastern Railway, Calcutta and Divisional Railway Users' Consultative Committee, Waltair of South Eastern Railway, for the period from 1-6-1982 to 31-3-1984 and 1-4-1982 to 31-12-1983, respectively, fhe Assembly do recommend to the Government to communicate to the General Manager, South Eastern Railway, Calcutta the name of the members elected by this Assmbly to serve on the aforesaid Committees due consideration being given to Scheduled Castes, Seheduled Tribes and Minority Community Members."

CHAIRMAN: Resolutions moved.

I to announce to the House that for the conduct of election of a representative each to serve on:-

1. Zonal Railway Users' Consultative Committee of South Eastern Railway, Calcutta for tha period from 1-6-1982 to 31-3-1984.

2. Divisional Railway Users' Consultative Committee of South Eastern Railway, Waltair for the period from 1-4-1982 to 31-12-1983.

3. Zonal Railway Users' Consultative Committee of Southern Railway, Madras for the term ending 31-3-1984.

As mentioned in the resolutions moved by the Minister for Roads and Building, I fix the following programme of dates:-

1. Last date of making nominations.	1-30 p.m.	25-3-1982 (Thursday)
2. Date of Scrutiny	1-30 p.m.	27-3-1982 (Saturday)
3, Last date of withdrawal of candidaters.	1-30 p.m.	29-3-1982 (Monday)
4. Date on which a poll shall, if necessary be taken.	10-00 a.m. to 2-00 p.m.	31-3-1982 (Wenesday)

5, Place of poll: Committee Room of the Assembly Buildings, Hyderabad,

BUSINESS OF THE HOUSE

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ధోమకాటు విషయం చర్చకు వచ్చినప్పుడు చీఫ్ మినిస్టరుగారు, లీడర్ ఆఫ్ ది హౌసు ఇచ్చటలేరు. అది రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన విషయం. ఆ రైతులు నానానమ్మవుతున్నారు. కనీసం ఇప్పుడు లీడర్ ఆఫ్ ది హౌసు ఒక స్టేట్‌మెంటు చేస్తే బాగుంటుంది.

CHAIRMAN: Whether the Leader of the House is prepared to make a statement to what the Agriculture Minister has given.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : అధ్యక్షా, కొన్ని రోజులక్రితం నేను పరంగల్ జిల్లా, మెదక్ జిల్లా పర్యటించాను. అచ్చటి రైతులు గార్మిమాలకు తీసుకొని వెళ్ళి చూపించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన పరిస్థితి అక్కడ వుంది. దానిని గురించి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొనడానికి వెనుకాడదని మనవిచేస్తున్నాను. సభ్యుల ఆందోళన ముఖ్యమంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది. వారికి సహాయము చేయాలనే ఆతృతతో ప్రభుత్వం ఉంది. కలెక్టర్సునుంచి సబ్ కలెక్టర్సు నుంచి, ఆర్‌డిఓలనుంచి త్వరగా ఇన్ఫర్మేషను తెప్పించాలని గౌరవనీయులైన మంత్రి గారికి చెబుతాను.

చైర్మన్ : దీనిపైన అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఏమైనా రిపోర్టు చేసిందా అని గంగారెడ్డిగారు అడిగారు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఆ విషయం తెలియదు. నష్టంమాత్రం రైతులకు జరిగింది. ఏఏ ప్రాంతాలలో ఎంతెంత నష్టం జరిగిందనే విషయం టేబిల్‌గార్మిమ్ము ద్వారా తెప్పించాలని మంత్రిగారికి విన్నవిస్తాను అది రాగానే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివచ్చి రైతులను ఆదుకుంటాము. అవసరమైతే బ్యాంకులద్వారా ఋణాలు ఇప్పించడం, బకాయిలకు కొంత గడువు ఇవ్వడం, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడం మొదలైన విషయాలలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుంది. అతి త్వరలో దీని ఫలితాలు ఉంటాయని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : నేను ఒక ప్రివిలేజి మోషను ఇచ్చాను, అది ఏమి అయిందో తెలియదు.

చైర్మన్ : అది స్పీకరుగారి కన్సిడరేషనులో ఉంది.

శ్రీ పి. జనార్దనరెడ్డి : నేను బ్యాక్‌వర్డ్ క్లాసెస్ మంత్రిగారిపైన ప్రివిలేజి మోషను ఇచ్చాను.

చైర్మన్ : అది కూడా పరిశీలనలో ఉంది.

BUDGET FOR 1982-83 (VOTE ON ACCOUNT)

12-20 p. m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : అధ్యక్షా, 1978-80 లోనే మన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ నాయకురాలు అయినటువంటి శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రీ ప్రజలకు ఒక వాగ్దానం ఇచ్చారు. ఆ వాగ్దానంలో సుస్థిరమని, స్థిరమైన ప్రభుత్వాన్ని నేను రాష్ట్రీ ప్రజలకు ఇస్తాను. I will give the Government that works. Vote for the Government that

governs. అనే నినాదముతో ఇందిరా కాంగ్రెస్ మన ముందుకు ఓట్లకోసం వచ్చింది. సరే ప్రజలు వారి నినాదాలను వారి మాటలను నమ్మారు, వాళ్ళకి ఓటు వేశారు. నేను ఈవేళ మీద్వారా అధికార పార్టిని వారి సభానాయకుణ్ణి ఒకే ప్రశ్న నూటిగా అడగ దలచుకున్నాను. ఏమిటంటే అసలు ఆంధ్రప్రదేశ్‌లోగాని కేంద్రంలోగాని ప్రభుత్వానికి వేయదలచుకున్న మొదటి ప్రశ్న ఏమిటంటే, అసలు ప్రభుత్వం అనేది ఒకటి పనిచేస్తున్నదా, వారు ప్రభుత్వ యంత్రాంగంలో మంత్రులుగా ఉండి రాష్ట్రంలో ఉండే ప్రజల అవసరాల గురించి ప్రజలయొక్క కష్టనష్టాలను గురించి రాష్ట్రి పరిస్థితి గురించి వారికి ఆలోచించే అవకాశంగాని సమయంగాని అలాంటి స్థిరత్వంగాని మానసిక స్థయిర్యముగాని అధికార పార్టీకి ఉంటేమో ఒకసారి గుండెలమీద చేయి వేసుకొని చెప్పమని కోరుతున్నాను. ఈరోజు ఈ వోట్ ఆన్ ఎకౌంటు ప్రవేశపెట్టడానికి వచ్చిన పరిస్థితులు ఏమిటి? ఈ సంవత్సరంలో మొత్తం ఫుల్ ఫ్లెడ్జిడ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టవలసిఉంటే, దానిమీద మొత్తం చర్చ జరిగి ఈ నెలాఖరుకి మొత్తం బడ్జెట్ ఆమోదించవలసిఉంది. మరి పరిస్థితి ఆ విధంగా ఉన్నప్పుడు ఈ సమయంలో వోట్ ఆన్ ఎకౌంటుని ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చింది అంటే నేను కొత్తగా మంత్రిగా వచ్చాను, నాకు ఏదో సెట్ ఆఫ్ అయిడియాస్ ఉన్నాయి ఈ అయిడియాస్‌ని సరిగా ఇంప్లిమెంటు చేయాలి అంటే నాకు కొంత సమయం కావాలి కాబట్టి నేను ఇప్పుడు వోట్ ఆన్ ఎకౌంటు ప్రవేశపెడుతున్నాను అని చెప్పి ఆర్థికమంత్రి గారు చెప్పారు. It is not a convincing argument. ఎందుచేతనంటే ఈ గవర్నమెంటు కండిన్యూయింగు పోర్షెసెస్, వారికి ఇబ్బంది కలిగినప్పుడు అది చెబుతారు. ఈ కేబినెట్, ఈ గవర్నమెంటు కంటిన్యూయింగు పోర్షెసెస్ అని. మేము కూడా ఆ విషయం జోలికి పోదలచుకోలేదు. 1978లో అధికార పార్టీకి మెజారిటీ వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు ఎవరు ముఖ్యమంత్రిగా అయ్యారు, ఈరోజు మరల కొత్త ఆయన ముఖ్యమంత్రిగా వచ్చాడు, అవి అన్నీ అనవసరం. ఈ నాలుగు సంవత్సరాలలో కాంగ్రెస్ (ఐ) పరిపాలనలో జరిగినటువంటి అవకతవకలు ఏవైతే ఉన్నాయో, జరిగినటువంటి పొరబాట్లు ఏవైతే ఉన్నాయో, రాష్ట్రి పురోభివృద్ధికి ఫాటుపడకుండా వారు చేసినటువంటి చేష్టలు ఏవైతే ఉన్నాయో, అధికార పార్టీ మొత్తంగా, ఎవరైతే ఈరోజు అధికారంలో కూర్చున్నారో, ఎవరైతే ముఖ్యమంత్రిగా ఉన్నారో వారు బాధ్యత వహించవలసి ఉంటుంది, అనే విషయాన్ని మా తం నేను మీకు చూపిస్తున్నాను. Out of 294 the people have given them a majority of 175 seats at that time and unfortunately ఈ ప్రక్క నుంచికూడా కొంతమంది సభ్యులు ఆ ప్రక్కకు వెళ్ళిన కారణంగా అది మెజారిటీ పెరిగింది. అధ్యక్షా, నాకు గుర్తు. ఈ ప్రక్కనుంచి సభ్యులు ఆ ప్రక్కకు వెళ్ళి

చేరుతూండంటే వారు ఆ ప్రక్క చేరి బెంచీలు కొడుతూ వున్నారు. నేను ఆరోజు చెప్పాను మీ పడవ మునిగిపోతుంది అని; మీ గోయి మీరు త్రవ్వుకుంటున్నారు అని ఆరోజు మా మాటలను వారు నిర్లక్ష్యం చేశారు. అవహేళన చేశారు. ఈరోజు మళ్ళీ అదే పరిస్థితి వస్తూవుంది. వారి పడవ మునిగిపోయే పడవ దిగిపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఆ బస్సు ఓవర్ క్రౌడ్ అయిన తరువాతకూడా వెళ్ళేదానికి సిద్ధముగా ఉన్న ప్పటికికూడా వారి బస్సుకి రక్షణ లేదు. ఎక్కడో మధ్యలోనే ప్రమాదం జరిగి మరణించే ప్రమాదం ఉందని ఎక్కడవారంతా పరుగులు దిగిపోతున్నారు. There is no better explanation than this. మరి అదే కారణం కానప్పుడు అప్పటికీ ఇప్పటికీ ఏమిటి తేడా? అంజయ్యగారికన్న వెంకటరామరెడ్డిగారు ముఖ్యమంత్రిగారు మంచివారు కాదు అని చెప్పి ఏమైనా అనుకొంటున్నారా ఇప్పుడు అంటే మరి అలాంటిది కూడా కాదు. ఇ పోతే అధ్యక్షా, ఏది ఏమైనా మన ముఖ్యమంత్రిగారు పచ్చిన తరువాత ఒకమాటచెప్పారు. ఏమిటంటే, అది బాగా అలవాటు వారికి. క్రొత్తవారు వచ్చినప్పుడల్లా కొన్ని కొత్త సూత్రాలు కొత్త నినాదాలు ఇవ్వడం. మన ముఖ్యమంత్రిగారు అధికారం స్వీకరించిన వెంటనే నేను ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఒక నీతి బద్ధమైన ఒక చిన్న సైజుతో కూడుకున్న ఒక ఫిలాయింపుదారులతో సంబంధంలేని ఒక క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ నేను ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇస్తాను అని చెప్పారు ఆయన. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు పరచడంకోసం ఈ బడ్జెట్‌లోగాని లేదా ప్రభుత్వ చర్యలలోగాని తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పవలసిందిగా ఒక సారి నేను ఆర్థిక శాఖామాత్యులను వారి సభానాయకుడిని అడుగుతూ ఉన్నాను. Can he say that he has given a clean Government to this State? ఈరోజు ఉన్న మంత్రివర్గ సభ్యులతో గుండెలమీద చెయ్యివేసుకుని ఎవరైనాసరే ఈ మంత్రివర్గం క్లీనుగా ఉంది అనే విషయం చెప్పగలరా: There may be one or two honest people in this Cabinet. నేను ఆ విషయం కాదనడంలేదు. But can he say that he has given a clean Government to the State of Andhra Pradesh.

అధ్యక్షా, నేను ఒక ముఖ్యమైన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ముఖ్యమంత్రిగా ఉన్న భవనం వెంకట్రామ్‌గారు ఆ రోజులలో చెన్నారెడ్డిగారి ప్రభుత్వం అవినీతిపరమైనది అని చెప్పి చెన్నారెడ్డిగారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగేటటువంటి కాంగ్రెస్ ఐ అంతర్గత పోరాటంలో ఒక ప్రముఖపాత్ర వహించి చెన్నారెడ్డిగారిని దించడానికి ఆయనకూడా సాధనంఅయ్యారు. మరి అలాంటప్పుడు ఆ అవినీతి మంత్రివర్గంలో ఎవరిపైన అయితే అవినీతి ఆరోపణలు చేయబడ్డాయో ఎవరైతే ఆరోజు అవినీతిపరులు అయినటువంటి ముఖ్యమంత్రిని బలపరిచారో ఆ అవినీతిపరులను మరల ఈ కాబినెట్‌లోనికి తీసుకున్నతరువాత వారికి చిత్త శుద్ధి

yesterday. I am not repeating. If Mr. Hayagrivachari expresses his explanation, my friends are here and they will take care of these things and discuss.

ఇకపోతే యీవిధంగా అన్ని ఉదాహరణలు చెబుతూ ఉంటే చాలా సైము పడుతుంది. మిగిలిన విషయాలు చాలా ఉన్నాయి. రెండవ విషయం యేమిటంటే ముఖ్యమంత్రిగారు యీ అవినీతిని తొలిగించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. అవినీతిపరులైన వ్యక్తులమీద అవినీతి ఆరోపణలు చేసినాము. అటువంటి వ్యక్తులను మంత్రిపర్గంలో పెట్టుకున్నారు. ఈ అవినీతిపైన వారు సాగించిన యుద్ధం యేమిటి? వారు లోకాయుక్త బిల్లును తీసుకురావడానికి యెందుకు ప్రయత్నం చేయలేదు? అటువంటి పోర్విజన్ ఉందా?

I am just asking you .. Where is the Lokayukta Bill now?

వారి మినిస్ట్రీ కంటెన్యుయస్ ఎనిస్ట్రీ. దానిని గురించి యేమైనా చెప్పినారా అంటే ఆర్థికమంత్రిగారు చెప్పిన దానిలో యెక్కడా లేదు. వారికి చిత్తశుద్ధి లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోంది. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డిగారిని ఆరోజున తీగాలన్నప్పుడు వారి పైన ఆరోపణచేసి అవినీతి పరులన్నప్పుడు యీ ముఖ్యమంత్రి గారే ముఖ్యమంత్రి అయి ఆరోపణలు వచ్చినప్పుడు బాధ్యత తీసుకొని ఆ ఆరోపణల పైన న్యాయ విచారణ జరిపించి నేను ముఖ్యమంత్రిగా వచ్చినాను. నాకు యింతకు ముందు అవకాశం లేదు యిప్పుడు వచ్చింది కాబట్టి విచారణ జరిపిస్తున్నాను. యిది వాస్తవమని తెలయ చెప్పనలసిన నైతిక బాధ్యత యీ ముఖ్యమంత్రిమీద లేదా? చెన్నారెడ్డిగారు దిగిపోయి అంజయ్యగారు వస్తే, అంజయ్యగారు దిగిపోయి వెంకట్రాం గారు వస్తే, వెంకట్రాం గారు దిగిపోయి రేపు మా మిత్రుడు జనార్దనరెడ్డిగారో, పెద్దలు ప్రభాకరరావుగారు ముఖ్యమంత్రిగా అయితే సమస్య పరిష్కారం అవుతుందా? అందు వల్ల వారిని అవినీతిని గురించి మాట్లాడడం మానివేయమనండి. అది వారి చేతులలో లేదు. వారు విచారణ జరుపలేరు ఇకపోతే అడ్మినిస్ట్రేటివ్ కమీషన్ రిఫారమ్స్ కమీషన్ లెక్కల ప్రకారం శాసన సభలో ఉన్న మొత్తం సంఖ్యా బలంలో 11 పర్సంటు వరకు మంత్రులను నియమించుకోవచ్చునని మనకు అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ చెప్పి ఉంది. 10 పర్సంటు వరకు మంత్రులను తీసుకో వచ్చునని వై.బి. చవాన్ కమిటి చెప్పి ఉంది. 11 పర్సంటు వరకు తీసుకోవచ్చునని కొంతమంది అభిప్రాయం వుంది. దాని ప్రకారం చేసినప్పుడు శాసనసభ సంఖ్యాబలం అంటే శాసన మండలి, శాసన సభ కలుపుకుని తీసుకున్నారా? ఇదేమి విపరీతమైన అర్థమో నాకు అర్థం కావడం లేదు. చిన్న మంత్రివర్గం యేర్పాటు చేయమని మేము అడగలేదు. వారు పెద్ద మంత్రివర్గం యేర్పాటు

చేస్తే, వారు పొరబాటు చేస్తే వారి పొరబాట్లతో వారే కూలిపోతారని విషయం మాకు తెలుసు. అంజయ్యగారు అదే పొరబాటు గుర్తించి సర్దుకున్నారు. ఈనాడు కూడా మరల కొరవ మంత్రివర్గాన్ని కూడా పూర్తి చేస్తామని, నిన్న యెప్పుడయితే యిద్దరు హరిజన సోదర సభ్యులు రాజీనామా చేశారో వెంటనే the Chief Minister comes out with a statement, saying, that adequats representation would be given to the harijans. What is this ruling.

ఆవిధంగా యెందుకుచెబుతున్నారు? శాసనసభ జరుగుతున్నప్పుడు యావిధంగా హామీయివ్వవలసిన పరిస్థితి యెందుకువచ్చింది? What is the basis? That shows, all is not well within your party. Things are not moving soomthly. అందువల్ల సైజు విషయంలో వారు వాగ్దాన భంగంచేశారు. పాపం ముఖ్యమంత్రిగారు చిన్న సైజు మంత్రివర్గం యేర్పాటు చేస్తారని ఆనుకొని కొన్ని పత్రికలు వారు సంపాదకీయాలు కూడా వ్రాశారు. ముఖ్యమంత్రిగారు చిన్న సైజు మంత్రివర్గం పెట్టితారని, చాలా ఆదర్శప్రాయంగా ఉంటుందని చాలామంది యెదురు చూశారు. కాని పాత పద్ధతి ప్రకారం అదే సైజు మంత్రివర్గం తయారవుతుంది. ఇంకా మంత్రివర్గం సైజు ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఇకపోతే డిఫ్‌క్టర్స్‌ను తీసుకోవని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈవిషయం ఆలోచిస్తామన్నారు. ఈ మంత్రివర్గంలో నలుగురు డిఫ్‌క్టర్స్ ఉన్నారు అది కూడా గుడ్ డిఫ్‌క్టర్స్ అయితే I will think about them. అన్నారు. యీ గుడ్ డిఫ్‌క్షన్‌కు బేడ్ డిఫ్‌క్షన్‌కు తేడా యేమిటి? గుడ్ డిఫ్‌క్షన్ దీనికి ముఖ్య మంత్రిగారు డిఫినిషన్ యిస్తే దీనిని బట్టి మిగిలిన వారు కూడా యిటువంటి పనులు చేయడానికి అవకాశం ఉంటుంది. వారికి మోరల్ బేసిస్ మీద నైతిక విలువలలో కూడిన నీతివంతమైన రాజ్యాన్ని యివ్వదలుచుకునే చిత్తశుద్ధి ఉంటే ఆ అవకాశం వారికి రాలేదు కాబట్టి గమ్మున ఉన్నానని చెబితే Why have you taken those people. I have no quarreh with those people. అంతవరకు వారు సిద్ధాంతాల గురించి మాట్లాడలేదు.

The C.M. said that some of the defectors are good defectors. They never spoke on Principles even when they are on their side and our side also. So,

యీ డిఫినిషన్ యేమిటో తెలిస్తే ఆ యింపార్టెంట్ డిఫ్‌క్టర్స్ will be advantageous for them.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఇప్పుడు డిఫ్‌క్టర్ అని యేదో ఒక పదవినిఆశించి యిక్కడ నుంచి అక్కడికి పోయిన వారిని అంటారా? డిఫినిషన్ ఆఫ్ డిఫ్‌క్టర్ తెలియకుండా సభ్యులు డిఫ్‌క్టర్ డిఫ్‌క్టర్ అంటే అది it will not taste good. I want to known the actuall definition of defector. ఎందుచేతనంటే డిఫ్‌క్టర్ అంటే యేదో ఆశ పెట్టుకొని ఒక పైవు నుంచి

యింకొక వైపుకు పోయిన వారిని డిఫ్‌క్టరు అంటారు. కొందరు ఒక్కొక్క వైపు ఉండే చరిత్రను మార్చేవారు ఉంటారు. వారిని కూడా డిఫ్‌క్టర్స్ అనే ధైర్యం యెవరి కయినా ఉందా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : లక్ష్మీకాంతమ్మగారు ఏమి చెప్పదలచుకొన్నారో 12-40 p. m
నాకు అర్థమైంది.

శ్రీ కోన ప్రభాకరరావు : చాలా ఎక్స్‌పీరియన్స్ పార్లమెంటేరియన్స్‌వున్నారు. నాకు ఒక సందేహము కలిగింది. అది మీ ద్వారా తీర్చుకొందామని నా అభిప్రాయం. వారు చేసే ఆరోపణలు, నిన్న ఓంకారుగారు చేసిన ఆరోపణలుగాని, ఇక్కడ ఘోరం అనేది అంటే ఇక్కడ చెప్పకూడదని కాదు. బడ్జెటు స్పీచ్‌కి సంబంధించిన స్పీచ్ యిస్తున్నప్పుడు, ఈ ఆర్థికవ్యవస్థమీద, దానిమీదవచ్చే ప్రభావంమీద దానిమీద వచ్చే అనర్థాలమీద పరిమితమై మాట్లాడితే ఉపయోగకరంగా వుంటుంది. మోషన్ ఆఫ్ సెన్సార్‌గాని, మోషన్ ఆఫ్ నో కాన్ఫిడెన్స్‌గాని, లేదా గవర్నరు స్పీచ్ మీద గాని మనము స్పీచెస్ ఇస్తూ వుంటాము. అదే స్పీచ్‌ని మరల బడ్జెటు ప్రసంగముమీద డిస్కస్ చేస్తూ వుంటే, అది రిలివెంట్ కాదో ఏమో అన్న అభిప్రాయాన్ని పెద్దలు సుందరయ్యగారు చాలా ఓల్డెస్ట్ పార్లమెంటేరియన్, వారినుండి తెలుసుకోవాలని అనుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : స్పీకరు అనుమతి యిస్తే మాట్లాడుతాను.

చైర్మన్ : చెప్పండి.

శ్రీ పి. సుందరయ్య : దురదృష్టవశాత్తుగా ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెటును అరుదుగా తీసుకొని రావలసినటువంటిది. అది ప్రభుత్వ సాంప్రదాయకంగా తీసుకొని చేస్తున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : "షేమ్, షేమ్"

పి. సుందరయ్య : రెండవది, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని ఆడిగారు కాబట్టి, ఓట్ ఆన్ అకౌంట్ అర్జెంటు కోసం రూల్సు ప్రకారం మార్చి 31కి కావాలి కాబట్టి, మొత్తము 2600 వేల కోట్లకు-12 కోట్లు—1800 కోట్లు ఆరు నెలలకు తీసుకొంటున్నారు. ఇది సాధారణ ప్రొసీజరు. ఓట్ ఆన్ అకౌంటు కాకుండా, పూర్తి బడ్జెటును తీసుకొంటే ఒక్కొక్కడిమాండుమీద, దానిమీద తగిన వ్యవధి వుంటే అనేక రకాలుగా చర్చించుకోవచ్చు. సౌకర్యంగా ఏరకంగా మార్పు తేవాలో చెప్పాలు. ప్రభాకర్‌రావుగారు అనేక సందర్భాలతో మాతో చెప్పింది ఏమిటంటే ఫీల్డ్ బడ్జెటు నెషన్ కంపల్సరిగా బడ్జెటు పెట్టుకుంటే, సభ్యులు ప్రతిపక్ష నాయకులు, ప్రభుత్వ నాయకులు చర్చించి బడ్జెటును ఏ రూపముగా పెట్టుకుంటే

బాగుంటుందో, ఏ స్కీముకు ఏ డిపార్టుమెంటు అనేది చర్చించుకుంటే బాగుంటుందని అన్నారు. నేను ఈ సందర్భంలో ఒక చిన్న ప్రశ్న కూడాయిచ్చాను రేపు 81లోగా సమాధానము చెప్పిస్తే ధన్యవాదాలు. అది జరగడంలేదు. రిలిమెంట్ అనేది ఎక్కడనస్తున్నది? ఎక్కడ ఇస్తున్నదంటే మనము ఖర్చుపెట్టేది 2,550 కోట్లు చూపగా, అందులో నగము లేకపోతే మూడు పాళ్ళు ఎంచాల క్రింద అంటే ఉద్యోగస్తులనండి, మంత్రులనండి, ఎం. ఎల్. ఎ ల నండి, రాజకీయ నాయకులనండి ఆచరణలో మాత్రము ప్రజలకు అందేది మొత్తము ఎస్టిమేటులో నగము. అది ఋజువు చేయాలంటే ప్రతి డిపార్టుమెంటును తీసుకోగలము. ఇరిగేషన్ డిపార్టుమెంట్ తీసుకొందాము.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

ఇపుడే మన శాసనసభా వేదికమీదనే గత సంవత్సరములో నెల్లూరు కుంభకోణం, ఎల్లేశ్వరం కుంభకోణం, కరీంనగర్ కుంభకోణం, సోమశిల, శ్రీశైలము కుంభకోణము ఇన్ని వున్నట్లు అందరికి తెలుసు. మిగతా నీటిపారుదల కోసము కేటాయించిన డబ్బు పూర్తిగా వినియోగించుకోలేకపోయాము. ఒక వైపు కరువు, త్రాగేదానికి నీరు లేక మలమల మాడుతున్నారు. 5000 కోట్లు కావాలని మనమే అంచనా వేసుకొంటాము. ఇంజినీర్లు కాజేస్తున్నారు, మంత్రులు కాజేస్తున్నారు. అదేవిధంగా ఇండ్లు ప్రాపర్టీ వుంది. ఇండ్లు ఇస్తామని అన్నారు. డబ్బు ఎక్కడుంది, పెద్దవాండ్లకే ఇండ్లను కేటాయిస్తున్నాము. లక్షలు ఖర్చుచేస్తున్నాము. మరి ఈ విషయాలను బడ్జెటులో చెప్పకపోతే మరెక్కడ చెప్పాలి? అందుచేత బడ్జెటు సామాన్యంగా మీరు చెప్పినట్లు చేస్తే యింకోరకంగా అవుతుంది. కాని ఇచ్చిన డబ్బును దుర్వినియోగము చేసుకోకుండా సద్వినియోగము చేస్తే ఏమీ వుండదు. కాని ప్రభుత్వ యంత్రాంగము అనేది వున్నడబ్బును ఎవరికి అందిస కొద్దివారు జోబిలో వేసుకొనే పరిస్థితి వచ్చినపుడు, మరి ఆ విషయాలను బడ్జెటు సందర్భంలో చెప్పక, యిక ఎక్కడచెప్పుకోవాలి? కాని దురదృష్టవశాత్తు కలిగింది ఏమిటంటే ఆవివరాలన్ని పూర్తిగా చెప్పుకొనేదానికి తగినన్ని రోజులు ఈశాసనసభ జరగడంలేదు.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు : నేను వారితో అంగీకరిస్తున్నాను. సాధారణ అవకాశాలుంటే వాటిమీద ఈ అవకాశాలు వుపయోగించుకొని, బడ్జెటు పద్దులు వచ్చినపుడు, ఆ పద్దులను కూలంకషంగా చర్చించుకోవచ్చు. అలాంటి అవకాశాలు రావడంలేదు. చిన్న సైజు మంత్రివర్గాన్ని పెట్టినట్లయితే, మీ ఆర్థికశాఖ మీద అదనపు భారం పడదు. అది పడకుండా వుండాలనేదే మా బాధ. కాని మంత్రివర్గాన్ని పెంచితే, ఖర్చు పెరుగుతుంది. మరి ఫోము కావాలి, సిబ్బంది కావాలి,

ఉంది. వారు అవినీతిని తొలగిస్తారు అని చెబుతూ ఉంటే మేము ఏవిధంగా నమ్మాలి అని మాత్రమే ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తూ ఉన్నాను. నేను ఇటీవల ఒకటి చూశాను. ఒకమిత్రుడు నన్ను సవాలుకూడా చేశాడు. నా నియోజకవర్గంలో పర్యటనలో ఉండగా నేను పత్రికలో చూశాను. ఈ మంత్రివర్గంలో ఉన్నటువంటి మంత్రులపైన పరుసగా చెప్పాలి అంటే మేము చెప్పేదికాదు. మేముఎవరిపైన ఫిర్యాదులు ఆరోపణలు చేయడంలేదు. మేము ఫిర్యాదులు ఆరోపణలు చేసే సమయంకూడా దాటిపోయింది. వారి మంత్రివర్గంలో వారిపక్షములో ఉన్నటువంటి సభ్యులు వాళ్ళవాళ్ళపైనే ఆయన లంచగొండి, అయనపైన ఆరోపణలు న్యాయము. ఆయన అవినీతి పరుడు అని కాంగ్రెస్(ఐ) నాయకురాలు అయిన శ్రీమతి ఇందిరాగాంధికి దరఖాస్తు సబ్‌మిట్ చేస్తే అలాంటి వ్యక్తులను క్యాబినెట్‌లోనికి తీసుకుని క్లీను ఎడ్మినిస్ట్రేషను ఇస్తాను నాపేరు మిష్టర్ క్లీను అని అంటే మరి ఏవిధంగా నమ్మాలో, రెవిన్యూ శాఖామాత్యులు అయిన శ్రీ జనార్దనరెడ్డిగారిపైన వారి పక్షములో శాసనసభ్యులు అయినటు వంటి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డిగారు, మాజీమంత్రి, ఇంకా కొంతమంది శాసనసభ్యులు శ్రీమతి ఇందిరాగాంధికి ఫిర్యాదుచేశారా లేదా. హోమ్‌డిపార్టుమెంటుకి ఫిర్యాదుచేశారా లేదా అవినీతి ఆరోపణలు చేశారా లేదా చెప్పమని చెప్పి నేను అడుగుతూ ఉన్నాను. అవినీతి ఆరోపణలు వారి పక్షం సభ్యులే చేసుకుంటే ఆరోపణలు అన్నీకూడా విచారించి అవి తప్పు అని అయినా తేల్చాలి లేదు తప్పుగా ఆరోపణలు చేసినందుకు శ్రీనివాసుల్ రెడ్డిగారిపైన మిగతా సభ్యులపైన ఏక్షను అయినా తీసుకోవాలి. లేదు అవినీతిపరుడు అయిన మంత్రి ఉంటే ఆ అవినీతిపరుడని దూరముగా ఉంచవలసిన బాధ్యత వారికి లేదా అని అడుగుతూ ఉన్నాను. ఇకపోతే బాగారెడ్డిగారి విషయం మనం చూస్తూనే ఉన్నాము. వాద ప్రతివాదాలు జరుగుతూ ఉన్నాయి. ఆయనకు ఎంతవరకు సంబంధమువుంది. ఎంతవరకులేదు. అసే విషయాలలో తీవ్రమైన ఆరోపణలు శాసనసభలోను శాసనసభ బయట పత్రికలలో స్పష్టంగా బాగారెడ్డిగారికి దీంట్లో సంబంధంఉండని ఒనే ఆరోపణలువచ్చాయి. ఆ ఆరోపణలపైన ఇంతవరకు ప్రభుత్వం సంతృప్తికరమైన సంజాయిషీ ఇచ్చుకోలేదు. ఇకపోతే ఈమంత్రివర్గంలో ఉండే మంత్రులపైన గత శాసనసభలో సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు గురించి చర్చ వచ్చినప్పుడు తీవ్రమైన ఆరోపణలు సివిల్ సప్లయిస్ శాఖామాత్యులపైన చేయబడినాయి. వారిపైన ఎంక్వయిరీ జరపకుండానే మేమంతా హానెస్టు అయ్యా అని అంటే మీ సివిల్‌సప్లయిస్‌మంత్రి హానెస్టు అని మమ్మలిని నమ్మమంటారా అని అడుగుతున్నాను. ఇకపోతే మన కోపరేటివ్ శాఖామంత్రిగారు రాష్ట్ర వ్యాపితంగా కోపరేటివ్ సొసైటీస్‌కి ఏలక్షన్సు జరిపాను నేను, నేను కాబట్టి బాగా జరపగలిగాను అని అన్నారు, దీనిలో ఒక క్లాజు ఉంది. ఎవరన్నా డిఫాల్టు అయితే, లేదు ఆ సొసైటీ డిఫాల్టు అయితే వాళ్ళకి మరల ఎన్నికలలో పాల్గొనే ఎలిజిబిలిటీ లేదు అనే

విషయం మీకు నాకు అందరికి తెలుసు. మొన్న నేను మాట్లాడినది కోపరేటివ్ శాఖామాత్యులు డిఫాల్టరు అన్నాను అనేవిషయం పత్రికలలో వచ్చింది. అది కాదు. నేను చెప్పింది ఏమిటంటే ఈ కోపరేటివ్ శాఖామాత్యులు అయినటువంటి అమరనాథ రెడ్డిగారు కనిగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అధ్యక్షులుగా ఉన్న తరుణంలో ఆరోజులలో వారి సొసైటీ డిఫాల్టరు అయి ఆయన అధ్యక్షస్థానంలో ఉన్నప్పటికీకూడా సర్‌చార్జి విధించబడి ప్రభుత్వానికి అది తిరిగి వసూలు చేయలేక పోయినందువల్ల కమిటీ డిఫన్క్టు అయిపోయింది. పనికి రాదు అని డిప్యూటిరిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీ, మదనపల్లివారు ఫిర్యాదుచేస్తే మంత్రిగారు వారికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఆ డిప్యూటీ రిజిస్ట్రార్ కోపరేటివ్ సొసైటీస్‌ని అక్కడ నుంచి ట్రాన్సఫరు చేశారు. అది రికార్డులోఉంది. అది కాదు అని చెప్పమనండి సహకార శాఖామంత్రిని సభానాయకుడినిగాని ముఖ్యమంత్రిని గాని. వారి సోదరుడు అయిన తిమ్మారెడ్డి అనే వ్యక్తి హెమాంబరా ఫైనాన్సు కార్పొరేషనులో డైరెక్టరుగా ఉండి, (ఆ డీడ్‌కూడా నాదగ్గర ఉంది). డైరెక్టరుగా ఉన్నప్పుడు నేమ్ బిజినెస్ చేస్తున్నవారు ఇలాంటి రూరల్ బ్యాంకుకి గాని సెంట్రల్‌బ్యాంకుకి గాని అధ్యక్షులుగా పోటీచేయడానికి అనర్హులు అనే విషయం ఆ చట్టం మనకు అందరికికూడా తెలిసినదే. ఈ రూల్సు అన్నీ కూడా బైపాస్‌చేసి ఆ రోజులలో ఉన్న కోపరేటివ్ శాఖామాత్యులు వారిని కనిగిరి రూరల్ బ్యాంకుకి చైర్మన్‌గా వేయడం జరిగింది. ఆ తరువాత ఆయన ఫైనాన్సు కమిటీలో డైరెక్టరు. అందువల్ల ఇది చెల్లదు అని పెడితే వారి నియామకాన్ని రిజిస్ట్రార్‌వారు రద్దుచేశారు. రిజిస్ట్రారు రద్దు చేసిన తరువాత మంత్రి గారు దానికి స్టే ఇచ్చారు. ఈరోజు వరకు మీ ప్రభుత్వంలో ఉండే కోపరేటివ్ శాఖామాత్యుల హయాములో ఆ స్టే కొనసాగుతుందో లేదో దయచేసి చెప్పమని నేను అడుగుతూ ఉన్నాను.

My information is that stay is continuing. Even to-day that Chairman of the Central Co-operative Bank Thimmareddy is one of the Directors of Hemambara Finance Corporation of Chittoor district. If it is wrong I am ready to withdraw.

అందువల్ల నేమ్ మనవిచేస్తున్నాను. ఆ డీడ్‌కూడా నాదగ్గర ఉంది. కావాలి అంటే నేను అధ్యక్షులవారికి కూడా అందజేయడంకోసం సిద్ధముగా ఉన్నాను. ఇక పోతే లాండు గ్రాబింగు విషయంలో ఆరోపణలు వచ్చాయి. ఈ శాసన సభలోనే ఈ క్యాబినెట్ మంత్రులకు లాండు గ్రాబింగుతో సంబంధం ఉంది అని అనేకసార్లు ఆరోపణలు చేస్తే ఒకరు మాట్లాడలేదు. అందువల్ల మాట్లాడాలి. క్యాబినెట్ యూత్ సర్వీస్ శాఖామాత్యులుగా ఉన్న పి. జనార్దనరెడ్డిగారిపైన ఈ విధంగా భూములు ఆక్రమించారు అనే ఆరోపణలు ఉన్నాయి. I did not make any charges

అని నేను అంటే ఆయన ఒక స్టేటుమెంటు ఇచ్చారు. The only Minister who has replied me ఏమి అని అంటే నాపైన ఆరోపణలు బుజువు చేస్తే నేను రాజీనామా ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను అని చెప్పి అన్నారు. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. సర్వే నంబరు 129/11, షేక్‌పేట విలేజి అంటే బంజారా హిల్సులో ఆనంద ప్రభాత కోపరేటివ్‌హవుసింగు సొసైటీ లిమిటెడ్ అనేవారికి అర్బన్ లాండు సీలింగు ఎగ్జంప్షన్ ఇచ్చి లే అవుట్ శాంక్షను చేసిన తరువాత పవిత్రన్‌గారు దానికి అధ్యక్షులుగా ఉన్న ఆ సొసైటీ భూములు ఆక్రమించుకొని ఉన్న దాంట్లో ఈ జనార్దనరెడ్డిగారికి మలేస్‌గారికి సంబంధంఉంది అనే ఆరోపణపచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ కేసు ఏమి అయింది అని నేను అడుగుతూ ఉన్నాను. అదే విధంగా డి.ఎస్.పి. విజెలెన్సు గోవిందరెడ్డిగారు అని ఒకరు ఉన్నారు. ఆయన ప్లాటుకూడా అమ్మివేశారు.

డి.సి.పి. కోదేశ్వరరావుగారిపైన ఒక కేసు బుక్ చేయడం జరిగింది. ఈ కేసు ప్రస్తుతం రికార్డులో ఉందా? లేదా? ఆరోపణ అర్థం యేమిటి? If somebody files a complaint which can be construed as an allegation-unless it is proved. 12-30 p. m.

అటువంటి ఎలిగేషన్స్ స్పష్టంగా చేసింది రికార్డ్‌లో ఉన్నాయని అంటే వారు సవాలుచేస్తున్నారు. నేను సభలో చెప్పదలచుకున్నదేమిటంటే—If this Minister can prove that he is nothing to do with the land-racketing, I am ready to resign and get out from here.

శ్రీ ఎన్. సంతోషరెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్, వెంకయ్యనాయుడు గారి విమర్శ దీనికి మంత్రిగారి జవాబు జనార్దనరెడ్డిగారిది వచ్చిన తర్వాత మరల శాసన సభలో మాట్లాడవలసిన అవసరంలేదు. వారు విమర్శించారు. వారు విమర్శించిన తర్వాత ఆయన కూడా చాలంజ్ చేశారు. "ఒకవేళ మీరు ప్రూవ్‌చేయగల్గితే నేను రాజకీయాల నుంచి విరమించుకుంటానని దీనికి తయారుగా ఉంటానని"కూడా సవాలు చేశారు. దాని తర్వాత యీ విషయంలో వారు చెప్పడం భావ్యం కాదు. అది వారిని ప్రూవ్ చేసుకోమనండి.

SRI M. VENKAIAH NAIDU: The power is in the hands of the Government. He is unfortunately the Minister in the Cabinet. Let the Cabinet order for an enquiry.

ఈ జుడీషియల్ ఎంక్వయిరీలో మంత్రిగారి అనుచరులయొక్క ప్రోత్సాహాలు కాని మంత్రిగారి ప్రోత్సాహాలు కాని యీ విషయంలో లేవని తేలితే నేను నా పదవికి రాజీనామా యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

I am ready to face the consequence. This is the House. Will all the responsibility at my command I am saying and I still repeat the same charge and the same allegation.

విచారణ జరపాలంటున్నారు. సంతోష్‌రెడ్డిగారు చెప్పినారు. బాగానే ఉంది. విచారణ జరపడం నా చేతిలో ఉందా ? ఆరోపణ చేసినప్పుడు ఆ తరోపణ తప్పు అని ఋజువుచేసే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంమీద ఉంది. అందుకు నేను సవాలు చేస్తున్నాను. మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

You order a judicial enquiry into this entire episode of land grabbing in the city. The heads will roll, I am telling you ... ఈ మొత్తం పట్టణంలో జరిగిన భూముల ఆక్రమణవిషయంలో పైనుంచి క్రిందివరకు న్యాయం హైకోర్టుచేత జరిపించాలి. సక్రమంగా విచారణ జరిగితే some of the Heads of the Ruling party will roll, Sir, అని స్పష్టంగా చెబుతున్నాను. సవాల్ చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దానిని అంగీకరించాలని చెబుతున్నాను. మిగిలిన విషయాలు యీ విధంగా అనేకమంది మంత్రులపైన అవినీతి ఆరోపణలు వస్తే ....

SHRI SHIV LAL : When the Minister is prepared to face all sorts of enquiry, there is nothing to discuss here ...

CHAIRMAN : There is no point of order in this. Mr. Naidu you can continue.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇకపోతే గౌరవ సభ్యులు మా మిత్రులు ఓంకార్‌గారు నిన్న శాసనసభలో ఉపన్యాసం చేస్తూ శ్రీ హయగ్రీవాచారిగారి మీద తీవ్రమైన ఆరోపణలు చేశారు.

Time and again he is repeating the same charges.

ఈ ప్రభుత్వాన్ని క్లీన్‌గా నడపాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే యీ అధికారం వారి ఆర్థికమంత్రిగారి చేతిలో ఉన్నా, ముఖ్యమంత్రిగారి చేతిలో ఉన్నా విచారణ జరిపించి ఓంకార్‌గారు, వెంకయ్యనాయుడుగారు చేసే ఆరోపణలు తప్పో శ్రీనివాసుల్‌రెడ్డిగారు మా పార్టీవారు మా పైన చేసిన ఆరోపణలు తప్పు అని కనీసం తేల్చివేయండి

CHAIRMAN : Mr. Venkaiah Naidu, I have just now received a letter. Mr. Hayagrivachary, has expressed his willingness to give his personal explanation. So, that aspect you need not repeat.

SRI M. VENKAIAH NAIDU:- Sir, I am not making any charge against Mr. Hayagrivachari. I just mentioned what has happened

కారు కావాలి. ఆది కావాలి, ఇది కావాలి. ఎన్నో సౌకర్యాలు కావలసి వుంటుంది. అంజయ్యగారు లాస్ట్‌డేస్‌లో వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరిదగ్గరకు వెళ్ళి నమస్కారము పెట్టి "సర్ నా నెత్తిన లైటు పెట్టమని" అన్నాడట. నెత్తిన లైటు ఏమిటంటే కారుకు నెత్తిన అన్నమాట. లైటు వుంటే ప్రభుత్వము కారు. ఆ లైటు మామూలు వాళ్ళు పెట్టుకోరు. నెత్తిన పెట్టుకొని అంటే కారుకు నెత్తినపెట్టుకొని కారు ఎక్కడం అన్న మాట. అంటుకల్ల our burden on the Exchequer will grow.

ముఖ్యమంత్రిగారు యింకో వాగ్దానము చేశారు. కార్పొరేషన్లను తగ్గిస్తామని అన్నారు. తగ్గించడం మాట అటుంచండి. నేను అర్థము చేసుకొనేదానిలో ఏమి అగపడుతున్నదంటే రేపోమాపో కొంత మందిని కొత్తపదవులలో నియమించే ప్రమాదం వుంది కొత్త నియామకాలు చేయము అని ముఖ్యమంత్రిగారు ఆర్థిక శాఖా మంత్రిగారు హామీ యివ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు యింకో మాట కూడా అన్నారు. నేను అధికార యంత్రాంగాన్ని ప్రక్షాళన చేస్తానని అన్నారు.

I will not tolerate any corrupt officer అని స్పష్టంగా చెప్పారు. వారు ఇంతవరకు తీసుకొన్న చర్య ఏమిటి? ముందు మేజర్ షేకప్-అంతా మంత్రి వర్గ నిర్మాణాన్నిబట్టి గాని, ఎలాట్‌చేసే పోర్టుపోలియోలనుబట్టి గాని, పోస్టింగ్‌ను బట్టి గాని, దానికి వారికి ఆశక్తి వుందో లేదో తేలుతుంది.

సింగరేణి కాలరీస్‌మీద 61 చార్జెస్ పెడితే, అక్కడనుండి అయన్ను తీసుకొని వచ్చి, పరిశ్రమలశాఖలో శెక్రటరీగా వేశారు. అక్కడనుండి తన్నితే గారెల బుట్టలో పడ్డట్లు అయింది. మరల ఇక్కడ కూడా సిమెంటు కుంభకోణం జరిగింది.

పోలీసు వ్యవస్థ చూస్తే ఎంత దారుణంగా వుందో మనకు తెలుసు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చాయో అందరికి తెలుసు. ఈ క్యాబినెట్‌లో మంత్రిగా వున్న వారే చాలామంది పోలీసు వ్యవస్థ గురించి ఈ శాసనసభలో నానా గందరగోళము చేస్తే చివరకు వాళ్ళకు కూడా మేము సహకారం చేయవలసివచ్చింది.

But ill to-day no action is taken on the city Police. ఆ మధ్య ఒకసారి మిత్రులు గోవర్ధనరెడ్డి అయన వున్నారు. ఇపుడు రాలేదు. అసలు పోలీసు నల్గొండజిల్లాలో ఇంత ఇంపార్షియల్‌గా బిహెవ్ చేస్తూ వుంటే, he aid "I can not tolerate"

ఆయనకు కష్టము వస్తే టాలరేట్ చేయను. మా మిత్రులకు కష్టం వస్తే మేము టాలరేట్ చేయలేము. అందువల్ల ముఖ్యమంత్రిగారు అధికార యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి, నీతి నిజాయితీపరులను ముఖ్య స్థానాల్లో పెట్టి, నిజాయితీ లేనివారిని

తీసివేసి, ఆయన తన చిత్తశుద్ధిని రుజువుచేసుకోవలసి వుంది. అది ప్రధానంగా ముఖ్యమంత్రిగారు చెస్తున్నట్లుగా నాకు కనబడడం లేదు.

బడెటు విషయంలో చూస్తే ప్రైంపాసింగా టాక్టిక్స్‌ను అంతా బాగుగా నేర్చుకొన్నారు. నాకు అభ్యంతరంలేదు. ప్రభాకరరావు గారి ఇష్టము ప్రకారమో, లేదా జనార్దనరెడ్డిగారి ఇష్టప్రకారమో, విషయాలు జరిగి, కొంత అవకాశముంటే మాట్లాడితే నాకు అభ్యంతరంలేదు కాని వీళ్ళ చేతిల్లో లేదు అది.

రేపు 30వ తేదీ తరువాత శాసనసభ వుంటుందో లేదో, మరల కూర్చొనే అవకాశం వస్తుందో లేదో, మరల వీరికే సరిదిద్దే అవకాశం వస్తుందో లేదో ఆర్థిక శాఖామాత్యులగార్కి తిరిగి బడ్జెటును పెట్టే అవకాశం వస్తుందో లేదో నాకు మాత్రం అనుమానంగా వుంది.

డా. చెన్నారెడ్డిగారు 8 రోజులలో దిగిపోతారంటే ఆ రోజు మమ్ములను అపార్థం చేసుకొన్నారు-నవ్వారు. డా. చెన్నారెడ్డిగారిపైన అవిశ్వాస తీర్మానంపెడితే ఆరోజు వారంతా కలిసి ఆ తీర్మానాన్ని తొలగించారు. తరువాత ఏమి జరిగింది? అదేవిధంగా అంజయ్యగారి మీద ఆరోపణలు చేస్తే, ప్రభుత్వం వారు ఒప్పుకోలేదు. ఏమైంది? ఎందుకు ఇబ్బందికరమైన ఇరకాటంలో పడతారు? అని అధికార సభ్యులను అడుగుతున్నాను? డా. చెన్నారెడ్డిగారు 2 సంవత్సరాల కాలములో It is an era of corruption.

తరువాత అంజయ్యగారు వచ్చారు.

It is an era of election, collection and selection.

ఈ మూడు జరుగుచున్నాయి. ఓట్లు చేసుకోవడం, ఎలెక్షన్ జరుపుకోవడం. ఎక్కడ ఎలెక్షన్ పెట్టకుండా పోతే ఇక్కడ హైదరాబాదులో ప్రాణం తీస్తారని మీరు జిల్లాలకు వెళ్ళి, తాలూకాలకు వెళ్ళి, అక్కడ కొట్టుకోండి, నాకు స్వేచ్ఛవుంటుంది' అని 6 నెలలలో ఎలెక్షన్ పూర్తిచేశారు. ఒక విషయానికి అంజయ్యగారిని అభినందిస్తున్నాను. But he has conducted the elections to all these places.

అయితే ఒకటి మాత్రం మిగిలిపోయింది భవనం ఎక్ట్రాంగారి పరిపాలన ఏవిధంగా వుంటుందో చూడాలి. ఎలెక్షన్స్, కలెక్షన్స్, కరప్షన్స్ కొనసాగిస్తారా? లేకపోతే తీసివేస్తారా? అని వారు రుజువుచేయాలి. దీనికి యింకాకొంత కాలం వుంది. అంజయ్యగారి హయాములో సిటీలో కార్పొరేషన్ ఎన్నికలు మిగిలాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, ధైర్యముంటే హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎలెక్షన్

జరపండి. ప్రజాస్వామ్యములో ఎలెక్షన్స్ పెట్టినవాటిల్లో మిగిలినది అది ఒక టే. ఎలెక్షన్ జరపడానికి వారు హామీ యిస్తారా ?

ఈ పోలవరం ప్రోజెక్టు విషయంలో డిజైన్సు, ఏస్టిమేటులు ఏమిరాకుండానే 12-50 p. m.
పాత ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన రాయి వేశారు. ఈ పోలవరం ప్రోజెక్టుకు టాప్ ప్రయారటి యిస్తామన్నారు కాని దానికోసం యీ బడ్జటులో ఏమి కేటాయింపు చేసారు? ఈ విషయంలో అధికారపక్ష శాసన సభ్యులకు బాధాకరంగా లేదా? వారికి యీ ప్రోజెక్టు విషయంలో అన్యాయం జరిగిందని చెప్పడానికి లేదు. అలా చెబితే వారికి మైనస్ మార్కులు పడతాయి. తరువాత రాయలసీమకు కావలసిన నిధులు బడ్జటులో కేటాయించారా? అట్లా జరగలేదని బడ్జటు స్పీచ్ చదివితే అర్థం అవుతుంది. పోలవరం డామకు పునాదిరాయి వేస్తే అది సమాధి రాయిగా తయారవుతుంది. ఇప్పుడు కొత్త ముఖ్యమంత్రి కొత్త ప్రోజెక్టుకు పునాది రాయి వేయడం కోసం వెళుతున్నారు. ఇక వ్యవసాయం రంగంలో ధాన్యంఉత్పత్తి 1980-81లో 108 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అంచనాగా వేసుకున్నారు. దేవుడి దయవల్ల యీ ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగింది. ఇట్లా ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినప్పటికి యీ బియ్యం ధర తగ్గికపోవడానికి కారణం ఏమిటి? రైతులకు, రైతు కూలీలకు ప్రభుత్వం చేస్తున్న సహాయం ఏమిటి? వేరుశనగ నూనె ధర విషయంలో కూడా ఉత్పత్తిదారులకు కనీస ధర కిట్టకపోయినా నూనెధర పెరిగిపోయింది. జనతా ప్రభుత్వంలో ఉల్లిపాయ ధర పెరిగితే ఆ ఉల్లిపాయలు పెట్టుకొని కాంగ్రెసు (ఐ) పార్టీవారు ఏడిచారు. కాని యిప్పుడు ఆ కాంగ్రెసు (ఐ) ప్రభుత్వమే ధరలను తగ్గించగలుగుతున్నా? గ్రామీణ ప్రాంతాలలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టము ఏమయినా ఎఫెక్టివ్‌గా జరుగుతుందా అంటే అది లేదు. ఆర్థిక శాఖామంత్రిగారు కాని. ముఖ్యమంత్రిగారు కాని యీ విషయంలో గట్టిగా చెప్పలేకపోతున్నారు. ఏసన్షియల్ సప్లయిస్, సివిల్ సప్లయిస్ విషయంలో యీకార్పొరేషన్స్ వారు ఏమి చేస్తున్నారు? జనతాపార్టీ హయాములో నూనె ధర కిలో 8 రూపాయలు ఉంటే యిప్పుడు అది 14 రూపాయలకు పెరిగింది. వేరుశనగ గింజల ఉత్పత్తి పెరిగింది. కాని నూనె ధర తగ్గడంలేదు. వేరు శనగ పండించే రైతులకు కిట్టుబాటుధరలేదు. అట్లాగే ప్రత్తి పండించే రైతులకు కూడా కిట్టుబాటుధరలేదు. ఈ విధంగా యీ మిడిల్ క్లాస్ పీపుల్ ప్రజలను దోచుకుంటూ ఉంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? తరువాత యీ అన్నపూర్ణా కాంటీన్స్ పెట్టారు. అవి సరిగా అన్నీ పని చేస్తున్నాయా? అన్ని ప్రాంతాల ప్రజలకు యీ హోటల్ సదుపాయాలు అందుతున్నాయా? సుప్రీమ్ కోర్టువారు యిచ్చిన డెసిషన్ ప్రకారం యీ హోటల్ రేట్లు అమలుజరుగుతున్నాయా? ఈ హోటల్సుమీద ప్రభుత్వం యిచ్చిన రిపోర్టు విషయం ఏమి అయినది? తరువాత యీ సిమెంటు పంపిణీవిషయంలో ఏ విధంగా

జరుగుతుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఈ సిమెంటు పర్మిట్లకోసము సివిల్ సప్లయిస్ ఆఫీసుచుట్టూ తిరుగుతున్నారు. 10వేల గృహాలు మొత్తం నిర్మాణం చేస్తామని ప్రభుత్వమువారు లెక్కలు యిచ్చారు. దానికొరకు 22కోట్ల రూపాయలు కేటాయించినట్లు బడ్జెటు స్పీచ్‌లో చదివారు. కాని యీ మార్చినెలాంతానికి 10వేల యిళ్ళలో కనీసం 1000 యిళ్ళు అయినా తయారుఅయినవా? మా నెల్లూరు జిల్లాలో అయితే వెయ్యి యిళ్ళుకూడా పూర్తికాలేదు, అన్ని జిల్లాలలోని పరిస్థితి కూడా ఇట్లాగే ఉంది. కాని యీ 5,6 నెలలో యీ ఇళ్ళను ఏమయినా ప్రభుత్వంవారు సృష్టిస్తారేమో నేను చెప్పలేను. ముఖ్యమంత్రి ఎవరు ఉంటే మీకు ఎందుకు? గవర్నమెంటు అనేది ఉందికదా అంటారు? కాని వారి గొడవల్లోపడి యీ ప్రజలకు అవసరమైన ముఖ్యవిషయాల గురించి అనలు ఏమీ పట్టించుకోవడంలేదు. ఇకపోతే యీ మంచినీటి సమస్య మేజర్ ఇస్యూగా తయారుఅయినది. గ్రామాలన్నింటికి కూడా శుభ్రమైన మంచినీటిని అందించడానికంటూ 1981-82లో 18కోట్లు 80 లక్షల రూపాయలు కేటాయించగా, 1982-1983లో యీ కేటాయింపు 18కోట్ల 70లక్షల రూపాయలుగా పెంచడం జరిగింది. కాని యీ డబ్బును ప్రోబ్లమ్ విలేజెస్ కొరకు ఖర్చుచేయాలని ఉద్దేశించినట్లు పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు చెప్పారు. ఇపుడు యీ విలేజెస్ కూడా 1975 సంవత్సరంలో అయిదెంటిపై చేసిన గ్రామాలకే మంచినీటి ప్రోబ్లమ్ గల విలేజెస్‌గా చెబుతున్నారు. ఒక గ్రామంలో 6,7 బోర్‌వెల్స్ ఉంటే ఆ గ్రామం మొత్తం మంచినీటిసరఫరా సరిగా ఉన్నట్లు వ్రాసుకుంటున్నారు. కాని మన ముఖ్యమంత్రిగారి జిల్లా గుంటూరుతోనే ఎన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా సరిగా లేదో లెక్కవేస్తే యీ విషయంలో ఎంత ప్రోబ్లమ్ ఉందో అర్థం అవుతుంది. తరువాత డ్రింకింగ్‌వాటర్ స్కీములకొరకు రు 18కోట్లు యిచ్చామన్నారు. కాని యీ డబ్బు ఏమూలకు సరిపోదని నా అభిప్రాయం. తరువాత మరొకముఖ్యవిషయం ఆర్థిక శాఖామాత్యులు, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రిగారి పర్యటనలో గవర్నమెంటులో పొదుపుచేస్తామన్నారు. అనలు ఈ పొదుపు నిజంగా జరుగుతున్నదా? మా జిల్లా మంత్రిగారు ఏమో హెలీకాప్టర్‌లో ఆయన పర్యటనకు వెళితే సెంట్రల్ గవర్నమెంటు మినిష్టరు కారులో వెళ్ళారు. ఇపుడు మన ముఖ్యమంత్రిగారు పొదుపు అని చెప్పి భోజనానికి ఇంటికి వెళ్ళకుండా డిన్నర్సుకు వెడుతున్నారు.

I have got a list of the people who have hosted dinners for him. There is nothing wrong in giving a dinner. But the Chief Minister time and again is saying about this.

ఇది పొదుపు అని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కాపిటేషన్ ఫీజు విషయంలో ముఖ్యమంత్రిగారు యీ వసూళ్ళు పనికిరావని చెప్పినారు. విద్యా శాఖా

మంత్రి కేశవరావుగారేమో ఇంజనీరింగ్ కళాశాలలో కాపిటేషన్ ఫీజు విషయంలో రాజీనామా చేస్తామని చెప్పారు. కాని యీ కళాశాలలో యీ కాపిటేషన్ ఫీజును వసూలుచేయడంలేదా? ఈ గవర్నమెంటుకు యీ కేపిటేషన్ ఫీజు వసూలు విషయంలో ఒక విధానము అనేది ఉందా? కళాశాలలు పెట్టుకోవడం ఒక పెద్ద 1 00 p. m. వ్యాపారంగా అయిపోయిందో లేదో ఆలోచించమని మనవిచేస్తున్నాను. పేదప్రజలకు అవకాశం యిస్తాము అన్నారు. కాంగ్రెస్ (ఐ) స్వరితవ్యవహారం అయిన రాజ్యసభ టికెట్స్ దగ్గరనుంచి క్రిందివరకు చూడండి. రోడ్డుమీద పొగాకు అమ్ముకునే వారిని తీసుకువచ్చి టికెట్‌లు యిస్తున్నారు. పొగాకు వ్యాపారస్థులు, పెట్టుబడిదారులు ఒకరి పేరు ఎందుకు చెప్పారు. వారికి తెలుసు. వారి సోషలిజం పొగిగ్రెస్ ఎంత బాగా ఉన్నదో? షెడ్యూల్డ్ కాస్ట్ విషయంలో ఆర్థిక శాఖామాత్యుల దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. 1981-82 సంవత్సరంలో మంత్రిగారు యిచ్చిన లెక్కలప్రకారం 15,984 బి. సి. స్టూడెంట్స్‌కు అర్హత ఉన్నప్పటికి హాస్టల్‌లో ఎడ్మిషన్స్ దొరకలేదని యింతనుముందు శాసనసభలో ఒప్పుకున్నారు. 7,599మంది హరిజనులకు హాస్టల్‌లో సీట్ దొరకకపోతే వారు ప్రభుత్వంలో ఎందుకు ఉండేదని అడుగుతున్నాను. పేద విద్యార్థులకే చదువుకోడానికి కావలసినటు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం చేతకాకపోతే ఇంకా ఎందుకు ప్రభుత్వంలో కొనసాగుతున్నారు? మిగతా విషయాలు ప్రక్కకు పెట్టండి. డ్రింకింగ్ వాటర్, ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ ఫర్ వీకర్‌సెక్షన్స్ అనేది చాల ముఖ్యమైనది. ఆవాగ్దానం అట్లా ఉన్నది. ఇంకా చూడండి. మన వాపు క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ గురించి చెపుతున్నారు. స్మగ్లింగ్ విషయంలో చర్యలు తీసుకుంటాము అని ప్రభుత్వం చెప్పినది.

Memo No. 45/SE/82-1 dated 10-2-1982—Cement-Weights and Measures Department—underweighment—cement supplied to dealers in Visakhapatnam.

అని ప్రభుత్వం ఒక ఉత్తరువు యిచ్చినది.

"The Controller of Weights and Measures is requested to take immediate action for the release ot cement bags from the dealers of Visakhapatnam. . . . He should withdraw the prosecution launched against the dealers in a court of law. . . . ."

అని ప్రభుత్వం యిచ్చారు. ఒక ప్రక్క నీతిని గురించి మాట్లాడుతూ కేసులు ఈ విధంగా విత్‌డ్రా చేసుకుంటారు. బియ్యం దొంగరవాణా మెదక్ జిల్లాలో ఉండే రామాయణపేట పొగింతంలో జిల్లా కాంగ్రెస్ ఐ మెథక్ డి.సి.సి.ఐ సెక్రటరీ, కె. నారాయణగారినుంచి జైకిసాన్ రైస్‌మిల్లునుంచి స్మగ్లింగ్ చేయబడిందని ఆరోపణ వచ్చినది. దానిపైన అతిగతి పట్టించుకొన్న వారులేరు. ఫోన్‌బుక్స్ సంగతి మంత్రి

గారు చెప్పారు. ఎస్టిమేట్స్ కమిటి టూర్ వెళ్ళాము. గుంటూరుజిల్లాలో అనేక గ్రామాలకో ఏస్టిమేట్స్ కమిటి వారికి వచ్చి మాకు ఫాస్‌బుక్స్ చేరలేదని ఫిర్యాదు చేశారు. ఫాస్‌బుక్స్ త్వరితగతిని ఇప్పించడంకోసం గ్రామాధికారుల చేతులలోనుంచి రక్షించడంకోసం ఏమి చేస్తున్నారో అర్థంకావడంలేదు.

లా అండ్ ఆర్డర్ విషయంలో ఒకమాట చెపుతాను. హైదరాబాద్‌లో ఇటీవల దక్కన్ క్రానికల్‌లో ఒక విషయం వచ్చినది.

"Hyderabad-March 12: Two young men including the Youth Congress- I leader who were set ablaze last night due to sex jealousy died in hospital to-day."

పేపరులో వచ్చినదాని ప్రకారం ముస్లా అనే ఆయన అహమ్మద్ అనే ఆయన ఇంటికి వెళ్ళి సురేందర్ అనే ఆయనను కలిసి నీ భార్యను నాకు షయ్యవయ్యా అని అడిగారు. అడిగితే ఆయన రిఫ్యూజ్ చేశారు. నీవు ఎందుకు కొత్తగా రెఫ్యూజ్ చేస్తున్నావు. ఇది మాకు అలవాటే. వదలిపెట్టమని అన్నారు. ఆ తర్వాత వాళ్ళు తొడిలు తీసుకువెడితే పైనుంచి కిరసనాయిలు పోసి తగలపెట్టారు. సురేందర్ అనే ఆయన దానిలో చనిపోయారు. తగలపెట్టడం మంచి పద్ధతి అని నేను జనకం లేదు. గోషిసెట్టి సురేందర్‌రావు ప్రముఖ యువజనశాఖ నాయకుడు 12-3-82 రాత్రి చనిపోయారు.

I have been following - daily at least there is one rape case – I am not talking about the dead men–the Youth Congress–I functionary is there.

ఈ మంత్రివర్గంలో ఉన్న మంత్రులు డి.సి.పి.ని కాలరు పట్టుకొన్నారని ఆరోపణ ఐస్తే విచారణ జరిపిస్తామన్నారు. విచారణ జరిపించి సభకు తెలియజేశారా? ఇలాంటి మంత్రులు ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతంలో సంఘ వ్యతిరేక శక్తులకు ఏవిధమైన భయం గలుగుతుందో ఈ సంఘటనబట్టి ఆలోచించాలి. వ్యభిచారం చేశారనే నేరారోపణపైన విజయ అనే అమ్మాయిని గుంటూరులో తీసుకువెళ్ళి నానా ఒలవ తంచేసి ఆమెను పట్టుకొని పోలీసువారు అత్యాచారాలు జరిపారు అనే వార్త షేపరులో వచ్చినది. నా దగ్గర ఆ వివరాలు ఉన్నాయి. మరొక ప్రక్క ఇక్కడ కంట్రోల్‌రూమ్ ముందరకూడ హైదరాబాద్‌లో వ్యభిచారం జరుగుతున్నదని అని. దానిని ఎవరూ పట్టుకొన్నవారు లేరని ఆరోపణలు శాసనమండలిలో వచ్చినట్లుగా చదివాము. All these things are going on. జి. వెంకటస్వామి, తండ్రిపేరు వెంకన్న, వయస్సు 50 సంవత్సరాలు. చాకనవాడి, హైదరాబాద్‌లో ఉంటాడు. తీసెంజన్ 20వ తారీఖున వారి కుటుంబాన్ని పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళి దొంగతనాన్ని ఎట్టి

బ్యూట్ చేసి పోలీస్ స్టేషన్‌లో పోలీసువారు జరిపిన అరాచకత్వాన్ని చూసినటువంటి మనం కొత్త రాతి యుగంలో ఉన్నామో, ప్రాత రాతియుగంలో ఉన్నామో 20వ శతాబ్దంలో ఉన్నామో అర్థంకావడంలేదు. రిలవెంట్ పేరా చదివి వినిపిస్తాను. మమ్మల్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళి అనేక అత్యాచారాలుచేసి విడుదల అయ్యేంత వరకు హింసించారు. ఈ సంఘటన వినాయక్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. తండ్రి వ్రాతను చూడండి. నా బిడ్డలను నగ్నంచేసి, కారంపొడి కొట్టినదికూడ వినాయక్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లోనే. అదికూడ సబ్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో జరిగింది అందుకే మగ పోలీసుల సమక్షంలోనే మగ పోలీసులే బట్టలు విప్పినారు నా ఇద్దరు బిడ్డల బట్టలు విప్పి నగ్నంచేసి కారం నీళ్ళలో కలిపి శరీరంపైన, మర్మాంగములపై వేసినారు, మతియు చిదకబాదినారు.

Can any parent complain like this to the Government.

శ్రీ సి. జంగారెడ్డి : షేమ్.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇది హోమ్ శాఖామాత్యులగారికి వారు చెప్పుకొన్నారు. విజయలక్ష్మి అనే అమ్మాయి, జగదాంబ అనే అమ్మాయి. వారు ఛద్దపు కూడ ఎవిడెన్స్ ఇచ్చారు. 9 రోజులు కంటిన్యుయస్‌గా హరాస్‌చేయడం జరిగింది. వారిని యిల్లీగల్‌గా ఎరెస్ట్‌చేయడం, హరాస్ చేయడం వారిమీద అనేకమైన హింసాత్మక చర్యలు చేయడం జరిగింది. ఈ విధమైనవి చూస్తూఉంటే ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వున్నదా? లా అండ్ ఆర్డర్ మీదే ఈ ప్రభుత్వానికి కంట్రోల్ వున్నదా అని అడుగుతున్నాను. మంత్రివర్గాలు మారినంత మాత్రాన, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన కొత్త మంత్రులు కొత్త వేషాలతో వచ్చినంతమాత్రాన రాష్ట్ర ప్రజలకు రక్షణ ఉంటుందనేది బూటకమని స్పష్టంగా తేలిపోయింది. మన రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు భంగంచేశారు. కాబట్టి ప్రజలకు క్షమాపణ చెప్పుకొని చెంపలు వేసుకొని రాష్ట్ర శాసనసభకు తక్షణమే ఎన్నికలు జరిపించడం మినహాయిస్తే మరొక మార్గం ఈ రాష్ట్రంలో లేదు. ఇలాంటి పని ప్రభుత్వము చేయకపోతే మేము ఆందోళనకు పూనుకొని అధికారపక్షంచేత ఆ పని చేయించవలసి వస్తుందని మాత్రం ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ ఈ బడ్జెట్ వద్దులను నేను బలపరచలేకపోతున్నాను.

శ్రీ నిజాం మలి (కడపి): అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌ను మొత్తంగా చూచినప్పుడు రాష్ట్ర అభివృద్ధి అనుకొన్నరీతిలో ముందుకుపోలేదు అనడానికి ఇందులోని విషయాలు తెలియజేస్తున్నాయి. ఎన్నో మంచి పనులు ఉన్నప్పటికి ఇందులో కొన్ని ప్రజలపై భారాన్ని పెంచలేని విషయాలు ఉన్నా

యనేదానికి మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మన అందరికి తెలిసిన విషయమే. ఆంధ్రదేశంలో రాయలసీమ చాల వెనుకబడినది. మన దేశంలో ప్రతిద్ర దేవత ఎక్కడ ఉన్నది అంటే రాయలసీమలోనే వున్నది. వర్షాలు లేవు. ఒకవేళ వర్షాలువస్తే ఆ వర్షపు నీటిని నింపుకోదగిన ప్రాజెక్టులు లేవు. చెరువులు లేవు. కుంటలు లేవు. బావులు లేవు. ఏమిలేవు. రాయలసీమలో చుమ్ము మినహాయిస్తే ఏమి లేదు. ఆ రాయలసీమ అభివృద్ధిగాను ఈ బడ్జెటులో ఏ మాత్రం ప్రపోజ్ చేయకపోవడం చాల విచారకరమైన విషయం అని నేను భావిస్తున్నాను.

1-10 p. m. మనదేశంలో అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందితే తప్ప దేశ సమైక్యతను జాతీయ సమైక్యతను కాపాడినట్లు కాదు. ఒక ప్రాంతాన్ని ముద్దు పెట్టుకుంటున్నాం; ఒక ప్రాంతాన్ని నెత్తిన పెట్టుకుంటున్నాం, ఒక ప్రాంతాన్ని పూర్తిగా నెగ్లెక్ట్ చేస్తున్నాం. ఇది యీరకంగానే కొనసాగితే జాతీయ సమైక్యత అనే విషయంలో ఎలా ముందుకుపోవడం జరుగుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. రాయలసీమలో భారీపరిశ్రమలు ఎన్ని వున్నాయి? అని నేను అడుగుతున్నాను. మొత్తం ఆంధ్రదేశంలో భారీ పరిశ్రమలు ఎన్ని వున్నాయి; అందులో రాయలసీమ ప్రాంతంలో ఎన్నివున్నాయి? మొత్తంపరిశ్రమలు-చిన్నవి, పెద్దవి-అన్నికలిపి ఆంధ్ర దేశంలో ఎన్నివున్నాయి; రాయలసీమ ప్రాంతంలో ఎన్నివున్నాయి? చెప్పవలసింది గా కోరుతున్నాను. అలాగే, బావులు, చెరువులు, కుంటలు రిపేరు కొరకు, కాలేజీలు, స్కూల్సుకొరకు మొత్తం ఆంధ్రదేశంలో ఎంత ఖర్చు పెడుతున్నారు? రాయలసీమలో ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పవలసిందిగా అడుగుతున్నాను. ఆ విషయాన్ని తేల్చి చెప్పవలసింగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నేను సమైక్యత వాదిని. ఈ రాష్ట్రం ఒకటిగా వుండాలని కోరే వాడిని. ఐక్యతకు భవిష్యత్తులో కూడా విఘాతం జరుగకుండా వుండాలని నా ఉద్దేశం. ప్రభుత్వం, మంత్రిగారు, యీ విషయాన్ని దృష్టిలో వుంచుకుని, రాబోయే బడ్జెట్‌లోనయినా రాయలసీమ యెడల ప్రత్యేక శ్రద్ధచూపించాలని నేను కోరుతున్నాను. అవసరమైతే రాయలసీమకు ప్రత్యేక బడ్జెట్ వుండడం మంచిదేమోనని నా అభిప్రాయం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ప్రత్యేక రాష్ట్రం వుండడం యింకా ఆవశ్యకమేమో.

శ్రీ నిజాం అలీ—లేదు, లేదు, అవసరంలేదు. అలాంటి సాంప్రదాయం పుంది ప్రపంచంలో ఒక కుటుంబంలో ఒక సభ్యుడు క్షయరోగి అయితే, ఆ క్షయ రోగికి కావలసిన ప్రత్యేక ఆహారం, ప్రత్యేకమైన మందులు - ఆవిధంగా వానికి ప్రత్యేక ఖర్చు పెట్టడం జరుగుతుంది. అదే విధంగా ఆంధ్రదేశంలో రాయలసీమ చాలా వెనుకబడి వుంది కాబట్టి, దానికి ప్రత్యేకమైన నదుపాయాలు, ప్రత్యేకమైన ఆదరణ వుండితీరాలని నా అభిప్రాయం.

రెండవది-ఆంధ్రదేశంలోనేకాదు, మొత్తందేశంలో అందరినీకలవరపరుస్తున్న సమస్య-ధరల పెరుగుదల. కొత్తమీరకునుంచి ఎంబాసిడర్ కారువరకు ఉదయం వున్న ధర సాయంత్రానికి వుండడంలేదు. సాయంత్రం వున్నది మరునాటి ఉదయానికి వుండడంలేదు. ప్రొడక్షన్ తగ్గినప్పుడు ధరలు పెరుగుతాయి; ప్రొడక్షన్ పెరిగినప్పుడు ధరలు తగ్గాలి. ఆమెరికాలో కోడిగుడ్ల ధర తగ్గకపోతే కోళ్ళను నాశనంచేశారు. అలాగే, గోధుమ ధర తగ్గిపోతే గోధుమలు సముద్రంలో పార బోశారు, ఇవి మామూలుగా ప్రపంచంలో అందరికి తెలిసిన శాస్త్రం. కానీ ఇక్కడ మంత్రిగారు చూపించిన దానిలో ఇండస్ట్రియల్ ప్రొడక్షన్‌గాని, అగ్రికల్చరల్ ప్రొడక్షన్‌గాని బాగా పెరిగింది, భవిష్యత్తులో యింకా పెరిగే అవకాశం వున్నదని చూపిస్తున్నది, కాని ధరలు మాత్రం పెరిగిపోతున్నవి. నా అభిప్రాయంలో — సామాన్యునికి ఉపయోగకరంగావుండే ముతకబట్ట ధర, సామాన్యునికి ఉపయోగించే రాగులు, సజ్జలు, కొర్రలు వీటిధరలు తగ్గాలి. దానిపై కాన్‌సెన్‌ట్రేషన్ వుండాలి. వెంకటస్వామి గారు ఇడ్లీలు, వడలు, దోశెలు. పకోడీలపైన పడ్డారు. అవి కూడా వెంకటస్వామిగారికి కొంగడంలేదు. వాటిధర తగ్గడంలేదు. వాటికి కొరడాదెబ్బలు కావాలి. కొరడా దెబ్బలు యివ్వడానికి వెంకటస్వామిగారు సిద్ధంగా వున్నారా ? అని నేను అడుగుతున్నాను. ప్రతినమూనేశంలోనూ అవసరమైతే హోటల్ యజమానులకు లై సెన్సులు రద్దుచేస్తాం; వారికి ఇవ్వవలసిన సప్లయ్స్ మానివేస్తాం, అని చెబుతున్నారు, ఐతే, యీ విధంగా సప్లయ్స్ వారికి ఆపుచేసిన సంఘటన ఒక్కటి కూడా లేదు. ఇచ్చిన వివరాలలో యిన్ని కేసులు పట్టాము; ఇంతమందిని అరెస్టు చేశాము అన్నారు, అరెస్టులు రెండురకాలుగా వున్నాయి. ఇంట్లో వుండగా అరెస్టు చేసినట్లు కాగితాలపై రాయడం, వదిలెయ్యడం. కాగితంపై అరెస్టుచెయ్యడం, కాగితం పైనే వదిలివెయ్యడం, ఈ విధమైన అరెస్టులవలన ధరలు తొంగవు, సామాన్యప్రజల బాధలు తీరవు. హైదరాబాదు పట్టణంలో ఒక తండూరి రొట్టె, ఒక అరటిపండుతో జీవించే వారిసంఖ్య ఎంత వుంటుందో పరిశీలించండి. పేదలలో నిరాశ నిస్పృహలు పెరిగిపోతే ఏమవుతుందో వూహించలేము. ఎంత నీరు నిండినా కింద బొక్కవున్నది, కారిపోతున్నది. దీనిని ఆరికట్టడానికి ప్రయత్నించడంలేదు. అసలు, ధరలు ఎందుకు పెరుగుతున్నవి? పెరుగుతున్నధరలను అదుపు చెయ్యడానికి వుద్దేశించిన కార్యక్రమమేమిటి? అవగాహనలోనే పొరబాటువున్నదని నా అభిప్రాయం. ధరలు పెరగడానికి ఒక కారణం-మనదేశంలో ఒక క్రమమైన, ఒక శాస్త్రీయమైనఉత్పత్తి విధానం లేకపోవడం, ఈ దేశానికి ఎంత ధాన్యం కావాలి? ఎంత గోధుమకావాలి? రాగులు, సజ్జలు ఎంత కావాలి? ఎంత బట్టకావాలి? ఒక క్రమబద్ధమైన ప్లాన్ ప్రకారం ఉత్పత్తికాని, ఆర్థిక విధానం గాని కొనసాగించడంలేదు, అందువలన, చేరుకు ధర పెరుగుతున్నది: కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరుగుతున్నది; చక్కెర ధరకూడా పెరుగు

తున్నది. పెరగికపోతే రైతు నాశనం అవుతాడు. ఈ రకంగా ఒకవిషయంలో సంఘర్షణ పెరుగుతున్నది. దీనిని నివారించడానికి ఒక కార్యక్రమం కావాలి, వెంకటస్వామిగారి ఉద్దేశాన్ని నేను శంకించడంలేదు. వారి కార్యదీక్షను, చిత్తశుద్ధిని నేను శంకిచడంలేదు. ఐతే, జరుగుతున్నదేమంటే — ఆయన ఢిల్లీకి పోవలసి కున్నారు; కాని, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లో కూర్చున్నారు, దానివల్ల లాభంలేదు. కార్యదీక్షకు అనుగుణంగా అనుసరించవలసిన పద్ధతులలో మార్పురావాలని నామనవి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి — మీరీ విషయం మీ పార్టీ మీటింగులో చెబితే బాగుంటుంది.

శ్రీ నిజాంవలి — మంత్రిగారు యీ ధరలను, వాటి పెరుగుదలను అరికట్టడానికి మరింత శక్తివంతంగా కృషిచెయ్యాలని, తద్వారా యీనాడు ప్రజలలో నెలకొనివున్న నిరాశా నిస్పృహలను పారదోలడానికి ప్రయత్నించాలని నేను కోరుతున్నాను.

ఇకపోతే, మన ఆర్థిక మంత్రిగారు తమబడ్జెట్ ఉపన్యాసములో 20సూత్రాల కార్యక్రమానికి అనుగుణంగా యిది రూపొందించబడిందని వివరించారు. నేను జాగ్రత్తగా 20 సూత్రాల కార్యక్రమాన్ని, యీ బడ్జెట్‌ను పరిశీలించాను. అందుకు అనుగుణంగా యిది రూపొందింపబడలేదని చెప్పడానికి విచారిస్తున్నాను.

(ప్రతిపక్షం నుండి-షేమ్ షేమ్)

ప్రతిపక్షపార్టీలు 20-సూత్రాల కార్యక్రమాన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో నాకు అర్థంకావడంలేదు. 20-సూత్రాల కార్యక్రమం చాలా గొప్పది, చాలామంచిది, దానిద్వారా యీ దేశంలో ముందుకుపోదలచుకున్నాము. కాని, కేటాయింపులలో దానికి అనుగుణంగా చెయ్యడంలో ఎక్కువ శ్రద్ధ చూపలేదని అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను.

ఇంక, లా అండ్ ఆర్డర్ గురించి కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను. దేశం యావత్తు లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినంత వరకు చాలా బాగుంది. ఒక విషయం చెప్పాలి, నా కారులో వున్న ట్యూన్‌సిస్టర్‌ను దొంగిలించడానికి ఇద్దరు దొంగలు వచ్చారు; తెల్లవారుఝాము 2గం.లకు, అదృష్టవశాత్తూ డ్రైవర్ వెనకాల కూర్చుని వున్నాడు. ట్యూన్సిస్టర్ లాగితే అది క్రిందపడింది, శబ్దం అయింది, వారు పారిపోయారు; ఉదయం - దానిని ముట్టుకోకుండా నేను పోలీసు-కు ఫోన్ చేశాను, ఫింగర్ ప్రింట్స్ తీసుకుంటారని, "అభి ఆ రహే హైం" అన్నారు, ఇప్పటికి ఆరునెలలైంది. కర్నూలు జిల్లాలో యీనాడు మనుషులు స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారా అని నేను అడుగుతున్నాను.

బస్సులలో హత్యలు, పోలీసు స్టేషను ముందు హత్యలు, రైళ్ళలో హత్యలు, 1-20 p. m.
బజార్లలో హత్యలు, బస్సుస్టాండులలో హత్యలు – మనుష్యులు ఈదిలు, బాకులు, తుపాకులు తీసుకుని బజారులో తిరుగుతుంటే ఎవరికి రక్షణలేని పరిస్థితి కర్నూలు జిల్లాలో ఏర్పడింది. దీనిని అరికట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పగలరా? సబ్ ఇన్‌స్పెక్టరును మార్చారా, డిఐజిలు ఎంతమంది అని నేను అడగడంలేదు ఈ పరిస్థితికి కారణం ఏమిటి? ఇది రాజకీయపరమైనదా? ఆర్థికపరమైనదా, సాంఘిక పరమైనదా పరిశీలించడానికి—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీకు టైం అయిపోతున్నది.

శ్రీ నిజాంవలీ :– మట్కా జూదం విచ్చలవిడిగా జరుగుతున్నది. తిరుపతిలో ఏమి జరుగుతున్నది మీకు తెలుసు రిక్షావాడు తాను సంపాదించిన నాలుగు రూపాయిల్లో మూడు రూపాయలు దీనికే ఇస్తున్నట్లు మనకు తెలిసిందా? ఎక్కడ ఎప్పుడు ఏమి జరిగేది చెప్పగలిగిన మనయంత్రాంగం ఏమి జరుగుతున్నదో ఎందుకు చెప్పడంలేదని అడుగుతున్నాను. కడపట చిన్నవిషయం. ఈదేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తులు విజృంభిస్తున్నాయి. మతవాద శక్తులు ఈ దేశాన్ని ఆక్రమించుకోడానికి ప్రయత్నంచేస్తున్నాయి. ఈ దేశంలోని ప్రజలను పేదవాడు, ధనవంతుడు అని కాకుండా హిందువు, ముస్లిం, కాపు కమ్మ అనే విధంగా కుల తత్వాలను సృష్టించి దేశాన్ని పరిపాలించడానికి కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. నేను మొన్న మా ఊరికి వెళ్ళినప్పుడు విశ్వ హిందూ పరిషత్తు వారి కరపత్రం ఒకటి చూచాను. అందులో ఉన్నది—**Provocation, Provocation and provocation against Muslims.**

ఈనాడు ప్రతి సందర్భంలో ఎప్పుడో ఘోరీ, ఔరంగజేబు చేసిన అన్యాయాలను ఆక్రమాలను ఎత్తిచూపడంలో ఉద్దేశం ఏమిటి? దీనిని అరికట్టడానికి చర్య తీసుకోకపోతే ఈ దేశంలో జరిగేది ఏమిటి భవిష్యత్తులో? ఒక మతం పైన మరొక మతాన్ని రెచ్చకొట్టడానికి ప్రయత్నం చేసే రాజకీయ పార్టీలు, స్వార్థపర శక్తులు విజృంభిస్తున్నప్పుడు వీటిని అరికట్టడానికి మనం ప్రయత్నం చేయకపోతే ఈ దేశం ఒక దేశంగా ఉండలేదు, ముక్కలుచెక్కలు అయిపోతుంది. అప్పుడు ఈదేశాన్ని రక్షించగలిగిన వాడు పరమాత్ముడు మరొక అవతారం ఎత్తినా సాధ్యం కావని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. పరశురామయ్యుడు (హిందూపురం) :– అధ్యక్షా, మిత్రులు వెంకయ్య నాయుడు గారు చాలా చాలా చక్కగా ఉద్రేకంతో ఏవో విషయాలు చెప్పారు.